JEE MAIN 2026
దేశం మొత్తం మీద వచ్చిన
100 పర్సంటైల్స్
26, అందులో
7 నారాయణవే

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital

JEE MAIN 2026
8 రాష్ట్రాల్లో టాపర్స్
నారాయణ విద్యార్థులే
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 80 పేజీలు: 12+4 వెల: 6.50


ఓపెన్ కేటగిరీలో నారాయణ సాధించిన
ఆలిండియా 100 లోపు మరియు 1000 లోపు ర్యాంకులు
AIR
10 14 17 19 21 24 27 29
32 37 40 40 44 56 61 64
66 74 76 97 113 117 117 121
123 142 146 147 149 149 153 162
168 176 185 188 200 200 205 213
224 230 233 248 259 261 281 285
297 300 301 302 304 305 314 323
326 329 337 339 340 346 353 359
361 376 378 383 384 394 410 416
419 420 425 427 436 438 443 444
446 447 462 471 473 476 477 482
485 498 526 539 541 549 559 561
568 572 574 575 580 588 591 595
598 611 620 630 635 636 639 643
644 646 647 652 654 655 662 665
673 688 694 710 726 735 738 746
760 762 775 776 790 812 813 831
840 853 864 868 875 876 889 897
900 915 916 921 937 938 954 956
960 962 986
And Many More....
IIT-JEE & NEET LONG TERM 2026
ADMISSIONS OPEN FOR NEET : 1800 102 3344
JEE MAIN 2026 అన్ని కేటగిరీలలో ఆలిండియా 10లోపు ర్యాంకులు 6
JEE MAIN 2026 అన్ని కేటగిరీలలో ఆలిండియా 100లోపు ర్యాంకులు 90
JEE MAIN 2026 అన్ని కేటగిరీలలో ఆలిండియా 1000లోపు ర్యాంకులు 715
SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS
#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

JEE MAIN 2026లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు
27 ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital

JEE MAIN 2026లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు
166 ర్యాంకులు

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 80 పేజీలు: 12+4 వెల: 6.50

వార్త

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

- తిరుక్కురళ్

ఆపన్నహస్తం అందించాలి

వానలో తలకడుక్కుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్టుగా ఉంది రైతుల పరిస్థితి. భానుడు భగభగ మండాల్సిన సమయంలో వర్షాలు ఏమిటి? అందులో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షాలు ఏమిటి? అన్నదాతలపై ప్రకృతి పగబట్టిందా? లేక ప్రకృతికి పిచ్చిబట్టిందా? అన్నట్లుగా ఉంది పరిస్థితి. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగంలో ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో ఈ విపత్కర పరిస్థితులు మరింతగా అలుముకుంటున్నాయి. ఇటీవల రెండు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు వేలాది ఎకరాల్లోని పండ్ల తోటలతోసహా అనేక పంటలు ధ్వంసమవుతున్నాయి. ముఖ్యంగా ఆదివారం వరుణ దేవుడి ప్రతాపానికి తెలంగాణలో అనేక ప్రాంతాలు విలవిల్లాడాయి. వేలాది ఎకరాల్లోని పండ్లతోటలతోసహా అనేక పంటలు నీటిపాలయ్యాయి. ప్రత్యేకించి తెలంగాణ జిల్లాల్లో ఈదురుగాలులతో కురిసిన అకాల వడగండ్ల వానలు రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిగణించాయి. ఒకపక్క కొన్ని ప్రాంతాల్లో గుక్కెడు నీళ్ల లేక ప్రజలు అల్లాడుతుంటే మరికొన్ని చోట్ల అకాల వర్షాలతో రైతాంగానికి కోలుకోలేని పరిస్థితులు తెచ్చిపెట్టాయి. అక్కరకు రాని సమయంలో కురిసే ఈ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు కోట్లాది రూపాయల విలువైన ధాన్యపు రాసులు నీటిపాలయ్యాయి. నష్టాల గూర్చి ఇప్పటికిప్పుడు కచ్చితమైన అంచనాలు రానప్పటికీ లక్షలాది ఎకరాల్లో పంటలకు నష్టం జరిగిందనేది అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. కోతకు వచ్చిన వరిపై కొన్ని ప్రాంతాల్లో నేలకు ఒరిగితే మరికొన్ని ప్రాంతాల్లో కోతలు కోసి కుప్పలు నూర్చి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న ధాన్యపు రాసులు నీటిపాలయ్యాయి. ఈసారి తెలంగాణలో యాభైమూడు లక్షల ఎకరాలకుపైగా ఈ రబీ సీజన్‌లో సాగు చేశారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో స్థలాలు లేక ఏకంగా జాతీయ రహదారుల పక్క ఉన్న సర్వీసు రోడ్లపై కిలోమీటర్ల కొద్దీ రైతులు వరి, ధాన్యపు కుప్పలు పోశారు. రోజుల తరబడి కొనుగోలుదారుల కోసం ఎదురు చూస్తున్నారు. మొక్కజొన్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.2,400 మద్దతు ధరకు కేవలం ఎనిమిదివేల క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని పరిమితులు విధించడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. ఒకపక్క వరుణుడు ఉరుము, మెరుపుల బెదరింపులు, మరోపక్క కొనేవారు లేకపోవడం మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇక మామిడి రైతుల పరిస్థితి కోలుకోలేకుండా పోతున్నది. గత రెండేళ్లుగా మిర్చిపంట ద్వారా మామిడికి సోకిన తేనెబంక తెగులు ఎన్ని మందులు కొట్టినా వదలడం లేదు. అంతో ఇంతో మిగిలిన కాయలు ఈ వడగండ్ల వర్షాలతో నేల రాలిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులు మామిడి చెట్లను కూకటివేళ్లతో పెకిలించివేశాయి. ముందస్తుగా కోతలుకోసి కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యంవర్షాలకు తడిసిపోయింది. చివరకు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం నీటిపాలైందంటే ఎవరిని నిందించాలి. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వేదికలు ఎక్కి చెప్పుకునే పాలకులు మార్కెట్‌కు తెచ్చిన ధాన్యానికి కూడా రక్షణ కల్పించలేకపోవడం అత్యంత దురదృష్టకరం. ఎంతో వ్యయప్రయాసలకుఓర్చి పండించిన ధాన్యం మార్కెట్ యార్డుకు తెచ్చిన తర్వాత నీటిపాలైందంటే ఏమనుకోవాలి. మార్కెట్‌కు వచ్చిన తర్వాత ధాన్యాన్ని వర్షం నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై లేదా? రైతులు మార్కెట్లో తమ ధాన్యాన్ని అమ్ముకున్నందుకు వివిధ పన్నుల రూపేణా చెల్లించిన డబ్బులో కొంతైనా వారికి కనీస వసతులు కల్పించడానికి వెచ్చిస్తే ఈ పరిస్థితులు దాపురించేవి కావు. మార్కెట్ యార్డులనిర్వహణ ఒక మాయాజాలంగా మారింది. వ్యవసాయరంగంలో లోటుపాట్లు తెలిసిన రైతు ప్రతినిధులను పాలక మండళ్లలో నియమిస్తే కొంతలో కొంతైనా రైతులకు మేలు జరిగేది. కానీ ఏనాడో ఎన్నికలకు స్వస్తి పలికారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. ఎన్నికల్లో పోటీ చేయలేనివారు, పోటీ చేసి ప్రజలతో తిరస్కరించబడినవారు తమ తోకలుగా బాకాలుగా కాలం గడుపుతున్నవారిని ఈపాలక మండళ్లలో నియమిస్తున్నారు. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా వందలాది కోట్ల రూపాయల నిల్వలున్నా రైతు సమస్యలు పరిష్కరించేవైపు వెచ్చించలేకపోతున్నారు. ఫలితంగా రైతులు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కూడా అరవైఐదు శాతానికిపైగా ప్రజలు చిన్న,సన్నకారు రైతుల కమతాలే. వీరంతా వ్యవసాయ ఆధారంగా బతుకు వెళ్లదీస్తున్నారు. కుటుంబాలు తాతల కాలం నాటి నుంచి చేస్తున్న వ్యవసాయంపైనే నష్టం వచ్చినా, కష్టం వచ్చినా ఆ భూములపైనే ఆధారపడి కాలంవెళ్లదీస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటున్న రాష్ట్రాలకు కేంద్రం అందిస్తున్న సహాయం కంటితుడుపుగానే ఉంటుంది. పంటనష్టం మదింపునకు మీనమేషాలు లెక్కపెట్టకుండా తక్షణం బృందాలను పంపి అంచనాలు సిద్ధం చేయాలి. రైతు లేనిదే రాజ్యమేలేదు. రైతుసంక్షేమం, రైతుశ్రేయస్సే తమ చెప్పుకుంటున్న పాలకులు అపార నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి. రైతుల పరిస్థితి ఆవేదన భరితంగా ఉంది. ఇలాంటి సమయాల్లో ప్రజాపాలకులమని చెప్పుకునేవారు ఆపన్నహస్తం అందించాలి. ఇప్పటికైనా పాలకులు ఆపదలో ఉన్న అన్నదాతలకు చేయూతనివ్వడంలో జాప్యం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. కాలయాపనకు ఇది తరుణం కాదు. రైతుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం దేశానికి క్షేమం కాదు.

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.

సెనెకా

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.

స్వామి వివేకానంద

పశ్చిమ బెంగాల్ రాజకీయ వైవిధ్యం

మొత్తంగా చూస్తే, పశ్చిమ బెంగాల్ రాజకీయం ప్రస్తుతం ఒక సంక్లిష్ట దశలోఉంది. ఇది కేవలం అభివృద్ధి సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయం కాదు, ఇక్కడ 'బెంగాలీ అస్తిత్వం' వర్సెస్ 'జాతీయవాదం', 'సెక్యులరిజం వర్సెస్ 'ధ్రువీకరణ' మధ్య నిరంతర యుద్ధంసాగుతోంది. అక్రమవలసలు, సరిహద్దు భద్రత, పారిశ్రామికీకరణ నిరుద్యోగం వంటి అంశా లు ప్రధాన ఎజెండాగా ఉన్నప్పటికీ, అంతిమంగా ప్రజలు నాయకత్వ స్థిరత్వానికి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో తృణమూల్ కాంగ్రెస్ తన అవినీతి మరకలను ఎలా కడుక్కుంటుందో, బిజెపి తన 'బెంగాలీ ముఖచిత్రాన్ని' ఎలా నిర్మించుకుంటుందో చూడాలి. సిద్ధాంతాల నుండి వ్యక్తిగత విమర్శల వరకు, గ్రామసభల నుండి సుప్రీంకోర్టు వరకు బెంగాల్ రాజకీయం ఎప్పుడూ ఒక రణరంగమే. ఈ పోరులో అంతిమ విజేత ఎవరన్నది ప్రజలచైతన్యం మారుతున్న రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. బెంగాల్ ఇచ్చే తీర్పు ఎప్పుడూ దేశరాజకీయాలకు ఒక దిక్సూచిగానే నిలుస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత రాజకీయ పటంలో పశ్చిమ బెంగాల్ ఒక విలక్షణమైన రాష్ట్రం. ఇక్కడి రాజకీయం కేవలం అధికార మార్పిడికి సంబంధించింది కాదు, అది సంస్కృతి, సిద్ధాంతం పోరాట పటిమల కలయిక. దేశంలోని ఇతర రాష్ట్రాలలో కుల రాజకీయాలు రాజ్యమేలుతుంటే, బెంగాల్‌లోమాత్రం దశాబ్దాల పాటు భావజాల ఆధారిత ఓటింగ్ ధోరణి కొనసాగడం విశేషం. 1977 నుండి 2011 వరకు దాదాపు 34ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్ట్) నేతృత్వంలోని ఎడమపక్ష ఫ్రంట్ నిరంతరాయంగా పాలన సాగించడం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్య వంటి ఉద్ధండుల నేతృత్వంలో సాగిన ఈసుదీర్ఘ పాలనలో భూసంస్కరణలు, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి విప్లవాత్మక మార్పులు సంభవించినప్పటికీ, అదే పాలన కాలక్రమేణా పారిశ్రామిక స్తబ్దతకు, యువతలో నిరుద్యోగానికి దారితీసింది. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ అనే ఒక ధీర వనిత నాయకత్వంలో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఆవిర్భవించి, బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసింది. బెంగాల్ రాజకీయాల్లో 2011 ఒక చారిత్రాత్మక సంవత్సరం. సింగూర్‌లో టాటా మోటార్స్ నానో ప్రాజెక్టుకు వ్యతిరేకంగా జరిగిన భూసేకరణఉద్యమం, నందిగ్రామ్‌లో పోలీసు కాల్పుల ఘటనలు ఎడమపక్ష కోటను కూల్చివేసేందుకు పునాదులు వేశాయి. మా,మాటి, మనుష్ (తల్లి, భూమి, ప్రజలు) అనే భావోద్వేగ భరిత నినాదంతో మమతా బెనర్జీ ప్రజల్లోకి వెళ్లారు. సామాన్యుడి గొంతుకగా మారిన ఆమె, పారిశ్రామికీకరణ పేరుతో జరుగుతున్న బలవంతపు భూసేకరణను తీవ్రంగా వ్యతిరేకించి రైతు పక్షపాతిగా ముద్ర వేసుకున్నారు. దీని ఫలితంగా 2011 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించి, మూడు దశాబ్దాల ఎడమపక్ష పాలనకు చరమగీతం పాడింది. ఆ విజయం కేవలం ఒకపార్టీ ఓటమికాదు, బెంగాల్‌లో ఒక యుగపు ముగింపు. కొత్త రాజకీయ శకానికి ప్రారంభం. అప్పటి వరకు నామమాత్రంగా ఉన్న తృణమూల్, ఒక్కసారిగా ప్రధాన శక్తిగా ఎదిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత మమతా బెనర్జీ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే దిశగా అడుగులు వేశారు. 2016 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆమెపై అనేక విమర్శలు, శారదా చిట్ ఫండ్ వంటి కుంభకోణాల ఆరోపణలు వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆమెను కాపాడాయి. ఆ ఎన్నికల్లో తృణమూల్ 294స్థానాలకు గాను 211 స్థానాలను గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఆ సమయంలో భారతీయ జనతా పార్టీ కేవలం 3స్థానాలకే పరిమితమైనప్పటికీ, లోలోపల హిందూ ఓట్లను సమీకరించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. బెంగాల్ రాజకీయాల్లో అంతవరకు అంతర్లీనంగా ఉన్న మతపరమైన ధ్రువీకరణ క్రమంగా బహిర్గతం కావడం మొదలైంది. ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసలు, బుజ్జగింపు రాజకీయాలనే అంశాలను బిజెపి తన అస్త్రాలుగా మలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికలు బెంగాల్ రాజకీయాల్లో మరో మలుపు తిరిగాయి. జాతీయ స్థాయిలో మోదీ హవా, బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పెంచుకున్న కేడర్ బలం కలిసి ఆ పార్టీని 18 లోక్‌సభ స్థానాల్లో విజయకేతనం ఎగురవేసేలా చేశాయి. ఓటు శాతం పరంగా తృణమూల్ (43శాతం)

కు దాదాపు దరిదాపుల్లోకి బిజెపి (40శాతం) చేరుకోవడం రాజకీయ విశ్లేషకులను విస్మయానికి గురిచేసింది. ఈ ఫలితం 2021 అసెంబ్లీ ఎన్నికలకు రణక్షేత్రాన్ని సిద్ధంచేసింది. 2021 ఎన్నికలు కేవలం బెంగాల్ ఎన్నికలుగా కాకుండా, జాతీయ స్థాయిలో మోడీ అమిత్ షా ద్వయానికి, మమతా బెనర్జీకి మధ్య జరిగిన అస్తిత్వ పోరాటంగా మారాయి. 'ఖేలా హోబే' (ఆట మొదలైంది) అనే నినాదంతో మమత తన కేడర్‌లో ఉత్సాహం నింపగా, బిజెపి తన సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేసింది. ఫలితంగా తృణమూల్ 213 స్థానాలతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే, బిజెపి తన స్థానాలను 3 నుండి 77కి పెంచుకుని ప్రధాన ప్రతిపక్షంగా అవతరించడం ఆ పార్టీ ఎదుగుదలకు నిదర్శనం. మరోవైపు, ఒకప్పుడు రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్న ఎడమ పక్షాలు, కాంగ్రెస్ సున్నా స్థానాలకు పడిపోవడం బెంగాల్ రాజకీయాలు పూర్తిగా ద్విముఖ పోటీగా మారిపోయాయని స్పష్టం చేశాయి. ప్రస్తుత రాజకీయ స్థితిగతులను విశ్లేషిస్తే, తృణమూల్ కాంగ్రెస్ విజయావకాశాలు ప్రధానంగా మహిళా ఓటర్లపై ఆధారపడి ఉన్నాయి. 'లక్ష్మీ భండార్' (మహిళలకు ఆర్థిక సాయం), 'కన్యాశ్రీ' (బాలికల విద్య), 'సబూజ్ సాథీ' (సైకిళ్ల పంపిణీ)వంటి పథకాలు మమతకు గట్టి ఓటు బ్యాంకును నిర్మించాయి. బెంగాల్ జనాభాలో సుమారు 27 శాతం ఉన్న ముస్లిం ఓటర్లు కూడా అత్యధికంగా తృణమూల్ వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే, పార్టీని అవినీతి ఆరోపణలు వెంటాడుతున్నాయి. పార్థాఛటర్జీ, జ్యోతిప్రియా మల్లిక్ వంటి కీలక నేతలు జైలు పాలు కావడం పార్టీ ప్రతిష్ఠను కొంత దెబ్బతీసింది. అయినప్పటికీ, స్థానిక స్థాయిలో తృణమూల్ కేడర్ బలం, మమతా బెనర్జీ చరిష్మా ఆ పార్టీని పటిష్టంగా ఉంచుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా తృణమూల్ తన పట్టును నిలబెట్టుకోవడం దీనికి నిదర్శనం. భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ ప్రధానంగా హిందూ ఓట్ల ఏకీకరణపై దృష్టి పెట్టింది. ఉత్తర బెంగాల్ మతువావర్గం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో బిజెపికి బలమైన మద్దతు ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయవాదం, తృణమూల్ సర్కారుపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మలుచుకోవాలని ఆ పార్టీ చూస్తోంది. సందేశ్‌ఖాలీ వంటి ఘటనలనుబిజెపి రాజకీయంగా బాగా వాడుకుంది. అయితే, రాష్ట్ర స్థాయిలో మమతకు దీటైన నాయకత్వం లేకపోవడం, స్థానిక కేడర్ మధ్య సమన్వయ లోపం ఆ పార్టీకి పెద్దమైనస్‌గా మారాయి. బెంగాలీ అస్తిత్వం 'బయటి వ్యక్తులు' అనే భావనను తృణమూల్ బలంగా ప్రచారం చేయడంతో బిజెపి ఒక హిందీ భాషా పార్టీ అనే ముద్రను చెరిపి వేసుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. ఎడమపక్షాలు కాంగ్రెస్ పునరుద్ధరణ ప్రయత్నాలు ప్రస్తుతం ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు 'మినూ సే' (కొత్త తరం) నాయకత్వాన్ని తెరపైకి తెచ్చాయి. మహ్మద్ సలీం వంటి సీనియర్ నేతలు పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ముస్లిం ఓట్లు తృణమూల్ వైపు, హిందూ ఓట్లు బిజెపి వైపు చీలిపోవడంతో ఈ కూటమికి పట్టు దొరకడం కష్టమవుతోంది. ఒకవేళ వీరు కనీసం 15 నుండి 20 శాతం ఓట్లు సాధించగలిగితే, అది తృణమూల్ కంటే బిజెపికే ఎక్కువ నష్టంకలిగించే అవకాశంఉంది. ఎందుకంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటుగతంలో బిజెపికి వెళ్లగా, ఇప్పుడు అది ఎడమపక్షాల వైపు మళ్లే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, పశ్చిమ బెంగాల్ రాజకీయం ప్రస్తుతం ఒక సంక్లిష్ట దశలోఉంది. ఇది కేవలం అభివృద్ధి సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయం కాదు, ఇక్కడ 'బెంగాలీ అస్తిత్వం' వర్సెస్ 'జాతీయవాదం', 'సెక్యులరిజంవర్సెస్ 'ధ్రువీకరణ' మధ్య నిరంతర యుద్ధంసాగుతోంది. అక్రమవలసలు, సరిహద్దు భద్రత, పారిశ్రామికీకరణ నిరుద్యోగం వంటి అంశాలు ప్రధాన ఎజెండాగా ఉన్నప్పటికీ, అంతిమంగా ప్రజలు నాయకత్వ స్థిరత్వానికి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో తృణమూల్ కాంగ్రెస్ తన అవినీతి మరకలను ఎలా కడుక్కుంటుందో, బిజెపి తన 'బెంగాలీ ముఖచిత్రాన్ని' ఎలా నిర్మించుకుంటుందో చూడాలి. సిద్ధాంతాల నుండి వ్యక్తిగత విమర్శల వరకు, గ్రామసభల నుండి సుప్రీంకోర్టు వరకు బెంగాల్ రాజకీయం ఎప్పుడూ ఒక రణరంగమే. ఈ పోరులో అంతిమ విజేత ఎవరన్నది ప్రజలచైతన్యం మారుతున్న రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. బెంగాల్ ఇచ్చే తీర్పుఎప్పుడూ దేశరాజకీయాలకు ఒక దిక్సూచిగానే నిలుస్తుంది. ●

భానుడి భగభగతో జనం విలవిలా..

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది వేసవి భానుడు భగభగలాడుతున్నాడు. ఏప్రిల్ మొదలవగానే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పగటి వేళల్లో రహదారులపై నడవడం సాహసంగా మారింది. ఉదయం 10 గంటల నుంచే ఎండలు తీవ్రంగా మండిపోతుండగా, మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల మధ్య బయటకు రావడం ప్రమాదకరంగా మారింది. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలందరూ వేడి అలలతో పోరాడుతున్నారు. ఈ తీవ్ర ఎండల ప్రభావం కేవలం అసౌకర్యానికి పరిమితం కాలేదు. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది. హీట్ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనిచేసే కూలీలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. నీరసం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు సాధారణమైపోయాయి. ఆసుపత్రుల్లో హీట్ సంబంధిత సమస్యలతో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వాతావరణ మార్పులే ఈ పరిస్థితికి ప్రధానకారణమని నిపుణులు చెబుతున్నారు. గత దశాబ్దంతో పోలిస్తే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. చెట్ల కొరత, కాంక్రీట్ నిర్మాణాల పెరుగుదల, నగరీకరణ కలిసి 'హీట్ ఐలాండ్ ఎఫెక్ట్'ను పెంచుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి నమోదవుతున్నాయి. ఈ పరిణామం మన అభివృద్ధి నమూనాపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇంకా ఒక ముఖ్య అంశం నీటి కొరత. వేసవికాలం మొదలైతేనే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తుతోంది. చెరువులు ఎండిపోతున్నాయి. బోర్లు ఎండిపోవడంతో ప్రజలు నీటి కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. నగరాల్లో కూడా నీటి సరఫరా కుదేలవుతోంది. ఈ పరిస్థితి భవిష్యత్తులో మరింత తీవ్రమవుతుందనే ఆందోళన వ్యక్త

మవుతోంది. వేసవి తీవ్రత విద్యావ్యవస్థపై కూడాప్రభావం చూపుతోంది. పాఠశాలల టైమింగ్స్ మార్చాల్సి వస్తోంది. కొన్ని చోట్ల ముందుగానే సెలవులు ప్రకటిస్తున్నారు. విద్యార్థులు ఎండలో ప్రయాణించడం కష్టంగా మారుతోంది. అదే సమయంలో కూలీలు, కార్మికులు పని గంటలు తగ్గించుకోవాల్సి వస్తోంది. ఇది వారి ఆదాయంపై ప్రభావం చూపుతోంది. వ్యవసాయ రంగం కూడా ఈ వేడి ప్రభావానికి అతీతం కాదు. భూమి తేమ తగ్గిపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. నీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలంలో పశువుల కోసం గడ్డి, నీటి సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాల బాధ్యత మరింతపెరుగుతుంది. తాగునీటి సరఫరా, కూలీలకు మధ్యాహ్నం పని విరామం, హీట్ అలర్ట్స్ జారీ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. అవసరమైతే 'హీట్ యాక్షన్ ప్లాన్' అమలు చేయాలి. కొన్నినగరాల్లో ఇప్పటికే ఈవిధానం అమలులో ఉన్నప్పటికీ, అది గ్రామాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉంది. అయితే, సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం ప్రజల చేతుల్లోనే ఉంది. చెట్ల పెంపకం అత్యవసరం. ప్రతి ఇంటి వద్ద, ప్రతి కాలనీలో చెట్లు నాటాలి. నీటి వనరులను కాపాడాలి. వర్షపు నీటిని సేకరించే విధానాలను అమలు చేయాలి. పర్యావరణాన్ని రక్షించడంద్వారా మాత్రమే ఈవేడి తీవ్రతనుతగ్గించవచ్చు. ఇక వ్యక్తిగతంగా కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్నం బయటకు వెళ్లడం నివారించాలి. ఎక్కువగా నీరు తాగాలి. లైట్ ఫుడ్ తీసుకోవాలి. తలపై కవర్ చేసుకోవాలి. పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. చిన్న చిన్నజాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలవు. మొత్తానికి, 'సమ్మర్ సలసల.. భానుడు భగభగ" అనేది కేవలం కవితాత్మక వాక్యం కాదు ఇది మన వాస్తవ పరిస్థితి. ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన ఫలితాన్ని ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. ఈవేడి తరంగాలు మనకు ఒక హెచ్చరిక. ఇప్పటికైనా మన జీవనశైలిని, అభివృద్ధి విధానాన్నిమార్చుకోకపోతే భవిష్యత్తుమరింత భయానకంగా మారేప్రమాదం ఉంది. ●

ప్రజావాక్కు

అడ్మిషన్ల వేటలో ప్రైవేట్ విద్యా సంస్థలు

ఈ ఏడాది మా విద్యాసంస్థలో మీ సర్వీసులు కొనసాగించాలంటే ఒక్కొక్కరూ ఖచ్చితంగా 20 అడ్మిషన్లు చేయాలి. లేదంటే మీసేవలు మాకుఅవసరంలేదు అని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి లక్ష్యాలు నిర్దేశిస్తున్నాయి. దీంతో వేసవి సెలవులు ప్రారంభానికి ముందే గ్రామాల్లో అడ్మిషన్ల వేట మొదలైంది. మాస్కూల్‌లో కాలేజీలోచేర్పించండి. మీ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ఫీజు రాయితీలు కూడా కల్పించి నాణ్యమైన విద్యనందిస్తామంటూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు. మరోవైపు పదో తరగతి పరీక్షలు పూర్తికావడంతో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు కూడా ఇంటర్ విద్యార్థుల అడ్మిషన్లకోసం అన్వేషణ సాగిస్తున్నాయి. కళాశాలలు, పీఆర్వోల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్‌లు, కాల్స్ వస్తున్నాయి. ముందుగానే అడ్మిషన్ కన్ఫర్మ్ చేసుకుంటే ఫీజులోరాయితీ వర్తిస్తుందని చెబుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టాలి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలోవికలాంగులఉద్యోగులకు ఇండ్ల స్థలము ఇవ్వాలి. వారి నెలనెల జీతంనుండి కొంత డబ్బులు కట్ చేసుకొని ఈసౌకర్యం కలిపించాలి. 10 సంవత్సరాల కాలం పరిమితంతో ఈ పథకం పెట్టాలి. తక్కువ సర్వీస్ ఉంది. కనీసం ఉద్యోగం నుండి దిగి పోయిన తరువాతఇంటిలో ఉండవచ్చు. దయచేసి ఈపథకం తప్పకుండా పెట్టండి. 50వేల జీతం పొందే వికలాంగుల ఉద్యోగాలు చేస్తూ ఉన్నవారికీ ఈ అవకాశం కలిపించాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

ప్రాణాలు తీస్తున్న శబ్ద కాలుష్యం

ఆధునిక నాగరికత వేగంగా ముందుకు సాగుతున్న కొద్దీ మన జీవితాల్లో శబ్ద కాలుష్యం ప్రమాదకరమైన సమస్యగా నిశ్శబ్దంగా పెరుగుతోంది. నగరాల విస్తరణ, పెరుగుతున్న ట్రాఫిక్, నిరంతరం వినిపించేహారన్లు, లౌడ్‌స్పీకర్లు, పరిశ్రమల శబ్దాలుకలిసి మన జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. ఈపరిస్థితి మనఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, ఈసమస్య తీవ్రతను అర్థం చేసుకోవడానికిసరైనపరిశోధనలుఅవసరమనికేంద్రం సూచిస్తోంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

వీగిపోయిన బిల్లు

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో వీగిపోయింది. డీ లిమిటేషన్ అనే ఒక పదాన్ని దక్షిణాది రాష్ట్రాల మీద రుద్దుతూ చెబుతున్నారు. కారణాలు ఏమైనప్పటికీ మహిళలకు రిజర్వేషన్ ఎంత శాతం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలి? ఆడ పని మగపనిఅని బేధం ఉన్నదా మగవాళ్ళు చేయగల పనులన్నీ ఆడవాళ్లు చేయగలరా అనే కొన్నిప్రశ్నలు చూస్తే ఆధునిక యుగంలో ఆడ పని, మగ పని అని తేడా లేదు. ఒక జన్మనివ్వడం తప్పించి మగవాళ్ళు ఆడవాళ్ళు చేయగలిగిన పనులన్నీ చేస్తున్నారు. అదేవిధంగా ఆడవాళ్లు కూడా మగవాళ్ళతో సమానంగా పోటీపడి కొన్నిసార్లు మగవాళ్ళకంటే గొప్పగాకూడా మగవాళ్ళు చేయగలిగిన పనులు చేస్తూ ఉన్నారు. వైఫ్‌అండ్ హస్బెండ్ ఉద్యోగం చేస్తున్న ఈ రోజుల్లో మగవాళ్ల ఆడవాళ్ల వంటలు చేస్తున్నప్పుడు సహాయపడుతూ ఉంటారు. ప్రతిహోటల్లో కూడా అన్నా క్యాంటీన్లో కూడా పూర్తిగా ఆడవాళ్ళని నియమించేలా ఆడవాళ్ళకే ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వాలు చూస్తే మహిళలకు రిజర్వేషన్‌తోపాటుమంచిపనిఉపాధిదొరుకుతుందని అనుకోవచ్చేమో!

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

రైతన్న బాధలు

నేటి సమాజంలో రైతన్న పంట విక్రయించే సమయంలో ఎదురయ్యే బాధలు అంత ఇంత కావు. పండించిన పంటను ఊర్లో అమ్ముదామంటే కాంట పేరుతో, పంట పత్రాలు పేరుతో దళారులమోసం, ప్రభుత్వ మార్కెట్లో అమ్ముదమంటే బస్తాల కిలోల పేరుతో, దళారుల కుమ్మకై రేటు తగ్గించి మోసం చేస్తున్న వైనం, ఇలాంటి విధానాలను అరికట్టి మార్కెట్ యార్డులో మొత్తం సీసీకెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర అధికారి పర్యవేక్షణ ఉంటేనే రైతన్న భవిష్యత్తులో నిలవగలడు, బ్రతకగలడు. లేదంటే అంధకారమే.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

కేసుల విచారణలో జాప్యం

ఎవరు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది సమాచారహక్కు చట్టంకమిషనర్ల పనితీరు. పాత కమిషనర్లు పోయి కొత్తవారు వస్తే ఏదో ఉద్ధరిస్తారు అనుకుంటే, కొత్తవారు వచ్చినా పనితీరు అలాగేఉంది. ఎన్నాళ్ళు ఈ విచారణలు. పిఐఒలు గానీ అప్పిలైట్లు గానీ సరిగా పని చేయకపోవటానికి కారణం ఈ కమీషనర్లే. వీరి మీద చర్యలు ఉండవు. ఈ అలుసు చూసుకొని వాళ్ళు ఇలాగే సమాధానాలు ఇస్తారు. జరిమానాలు గాని , శాఖాపరమైన చర్యలు గాని కమిషనర్లు వెయ్యరు. మరి కొత్త కమిషనర్లు వచ్చి ఏమిటి ప్రయోజనం?

-నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

రూపాయిపై పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావం

డాక్టర్. పి.ఎస్. చారి

అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎమ్ఎఫ్)వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ ఏప్రిల్ 2026 ప్రకారం, నామమాత్ర స్థూల దేశీయ ఉత్పత్తి(జిడిపి)ఆధారంగా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థికవ్యవస్థల ర్యాంకింగ్స్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. నాల్గవ స్థానంలో ఉన్న భారతదేశం 4.15 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక పరిమాణంతో ఆరో స్థానానికి దిగజారింది. ముఖ్యకారణం రూపాయి విలువ తగ్గుదల. రూపాయి విలువ పడిపోవడం వల్ల భారత స్థూల దేశీయ ఉత్పత్తిని అమెరికన్‌డాలర్లలో లెక్కించినప్పుడు దాని విలువతగ్గింది. ఉదాహరణకు, ఒక అమెరికన్ డాలర్‌కు 83 నుండి 86కు రూపాయి బలహీనపడితే, డాలర్లలో స్థూల దేశీయ ఉత్పత్తి విలువ తగ్గుతుంది. రెండవది, యునైటెడ్ కింగ్‌డమ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకోవడం వల్ల తాత్కాలికంగా భారత్‌ను అధిగమించింది. మూడవది, స్థూల దేశీయఉత్పత్తివిలువ లెక్కల్లో మార్పులు, మారకపు విలువల హెచ్చుతగ్గులు కూడా ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపించాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు సుమారు 30-32ట్రిలియన్ డాలర్లు, చైనా19-21 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ 5 ట్రిలియన్ డాలర్లు, జపాన్ 4.3-4.5 ట్రిలియన్‌డాలర్లు, యునైటెడ్ కింగ్‌డమ్ 4.2-4.3 ట్రిలియన్‌డాలర్లతో ఆర్థిక పరిమాణంతోభారత్ కంటే ముందున్నాయి. అయినప్పటికీ, భారతదేశం 2026-27లో 6.5 నిజమైన స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధి అంచనాతో ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. 2028 నాటికి మళ్లీ నాల్గవ స్థానాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది. అలాగే 2031 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అంచనా వేయబడుతోంది. పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావం భారతదేశం వంటి దిగుమతి దేశాలపై ఒత్తిడికి కారణమైంది. ఎందుకంటే భారతదేశం తన ముడి చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది, అందులో ఎక్కువ భాగం దాదాపు 50-55 శాతం పశ్చిమ ఆసియా ప్రాంతంతో సంబంధం కలిగి ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ముడి చమురు ధరలు కొన్ని సందర్భాల్లో బ్యారెల్‌కు 110 డాలర్ల కంటే ఎక్కువకు చేరాయి. దీని వల్ల భారతదేశ దిగుమతి బిల్లు పెరిగింది. చమురు ధరల పెరుగుదల వల్లపెట్రోల్, డీజిల్, రవాణా, ఉత్పత్తి వ్యయాలు పెరిగి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఏర్పడ్డాయి. ఇటీవల కొన్ని నెలలలో భారత రిటైల్ ద్రవ్యోల్బణం సుమారు 5 శాతంవద్ద కొనసాగింది, దీనిపై ఇంధన వ్యయాల ప్రభావం కొంత ఉంది. అధిక దిగుమతి బిల్లు వల్ల ప్రస్తుత ఖాతా లోటు పెరిగి రూపాయిపై ఒత్తిడి పెరిగింది. రూపాయి ఒక అమెరికన్ డాలర్‌కు రూ.84-రూ.86 మధ్య ట్రేడ్ కావడంతో దిగుమతులు మరింత ఖరీదయ్యాయి. ఎర్రసముద్ర మార్గాల్లో రవాణా అంతరాయాల కారణంగా భారత ఎగుమతులు, దిగుమతులపై సరుకు రవాణా, బీమా ఖర్చులు పెరిగాయి. రసాయనాలు, విమానయానం, ఎరువులు, లాజిస్టిక్స్ రంగాలు పెరిగిన ముడి పదార్థాల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ప్రపంచ అనిశ్చితి కారణంగా ఆర్థిక మార్కెట్లలో కూడా అస్థిరత ఏర్పడి, సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు నష్టాలను ఎదుర్కొన్నాయి. భారతదేశ ఎరువుల దిగుమతుల్లో దాదాపు63శాతం గల్ఫ్ దేశాల నుంచే వస్తాయి. దీని వల్ల వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు పెరిగాయి. పశ్చిమ ఆసియాలో సుమారు 9.37 మిలియన్ల భారతీయ కార్మికులు పనిచేస్తున్నారు. కాబట్టి యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే ఉపాధి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. పశ్చిమ ఆసియా యుద్ధ సమయంలో భారత రూపాయి విలువ తగ్గడం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావం చూపుతుంది, ఎందుకంటే భారత్ ముఖ్యంగా ముడి చమురు వంటి దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది. భారత అవసరమైన ముడి చమురులో సుమారు 85 శాతందిగుమతి చేసుకుంటుంది. 2026 ఏప్రిల్‌లో రూపాయి విలువ ఒక్క అమెరికన్ డాలర్‌కు సుమారు రూ. 95.21 వరకు పడిపోయి, తరువాత ఆర్బీఐ జోక్యంతో కొంత మేర కోలుకుంది. యుద్ధ ఉద్రిక్త తల కారణంగా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 97- 103డాలర్ వరకు పెరిగి, భారత దిగుమతి భారం పెరిగింది. రూపాయి బలహీనపడటం వల్ల పెట్రోలియం, ఎరువులు, వంటనూనెలు, ఎలక్ట్రానిక్స్, యంత్రాలు, రసాయనాలు వంటి దిగుమతులు ఖరీదవుతాయి. రూపాయివిలువ తగ్గుదల, పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావాన్ని భారత ఆర్థిక వ్యవస్థపై తగ్గించడానికి, భారత్ పలు చర్యలు తీసుకోవాలి. భారతదేశం తన ముడి చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. అందులో 50శాతం కంటే ఎక్కువ సంప్రదాయంగా పశ్చిమ ఆసియా నుంచే వస్తోంది. కాబట్టి రష్యా, అమెరికా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల నుంచి చమురు కొనుగోళ్లు పెంచడం ద్వారా సరఫరా ప్రమాదాన్ని తగ్గించవచ్చు. పునరుత్పాదక ఇంధన విస్తరణ చాలా అవసరం. 2030నాటికి 500 గిగావాట్ల నాన్‌ఫాసిల్ ఫ్యూయల్ సామర్థ్య లక్ష్యాన్ని సాధించడం ద్వారా చమురుపై ఆధారాన్ని తగ్గించవచ్చు. ప్రస్తుతం ఉన్న సుమారు 5.3 మిలియన్ టన్నుల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను మరింత పెంచితే సరఫరా షాక్‌ల సమయంలో ఉపయోగపడుతుంది. ఎగుమతులను ప్రోత్సహించడం కూడా ముఖ్యం. రూపాయి ఆధారిత వాణిజ్య చెల్లింపులను ప్రోత్సహించడం ద్వారా అమెరికన్ డాలర్‌పై ఆధారాన్ని తగ్గించవచ్చు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 640 బిలియన్ కంటే ఎక్కువ విదేశీ మారక నిల్వలను ఉపయోగించి కరెన్సీ స్థిరత్వాన్ని కాపాడాలి. ●

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 80 పేజీలు: 12+4 వెల: 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ప్రతి జిల్లాలో ఐదు పశువసతి గృహాలు

మహిళా రిజర్వేషన్ల అమలులో కేంద్రం కుట్ర: షర్మిల 8లో

జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల హవా

10 మందికి 100 పర్సంటైల్

ఎపి నుంచి ఐదుగురు, తెలంగాణ నుంచి మరో ఐదుగురు

సెషన్-2 ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఏ

మే 17న అడ్వాన్స్‌డ్ పరీక్ష

హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 20: దేశంలోని ఎన్‌ఐటీ, ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ (జేఈఈ) మెయిన్ సెషన్-2 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధికంగా 10 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. తెలంగాణ నుంచి ఐదుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి మరో ఐదుగురు 100 పర్సంటైల్ సాధించారు. మొత్తం 26 మంది 100 పర్సంటైల్ సాధించారు. జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలు ఈ నెల2 నుంచి 8 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. సెషన్-2కి 11,10,904 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 10,34,330 మంది పరీక్షలకు హాజరయ్యారు. సెషన్-2కి సంబంధించిన ప్రాథమిక కీని >>10

'ఇండి' కూటమి నిర్వాకంతో

నష్టపోయిన దక్షిణాది

డిఎంకె పాలనలో కుంటుపడిన తమిళనాడు అభివృద్ధి

నదుల అనుసంధానంతో తమిళులకూ లబ్ధి

ఎన్టీఆర్ హయాంలోనే చెన్నైకి వచ్చిన తెలుగుగంగ

జయలలిత పాలన కావాలంటే ఎన్‌డియే అభ్యర్థులు గెలవాలి

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో సిఎం చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 20.ప్రభాతవార్తప్రతినిధి: మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీఎంకే వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు తీరని అన్యాయం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసి మహిళలకు, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని దక్షిణాది రాష్ట్రాలకు కాంగ్రెస్, డీఎంకే సహా ఇండి కూటమి పార్టీలు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగించాయని ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం మంచి ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లులను అడ్డుకోవడం ద్వారా ఇండి కూటమి పార్టీలు చేసిన తప్పిదాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ పక్షాల అభ్యర్థుల తరపున రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం తమిళనాడు వెళ్లారు. అమరావతి నుంచి నేరుగా తమిళనాడులో కోయంబత్తూరుకు చేరుకున్నారు. అక్కడ ఓ ప్రైవేట్ హోటల్లో కోయంబత్తూర్ నగరంలోని వివిధ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కోయంబత్తూరులోని వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న ఎన్డీఏ అభ్యర్థులు హాజర్యయారు. కోయంబత్తూరు నార్త్ నుంచి పోటీ చేస్తున్న వానతి శ్రీనివాసన్, కోయంబత్తూరు >>10

సోమవారం తమిళనాడు ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తున్న ఏపి సిఎం చంద్రబాబు నాయుడు

ఆకలిని తరిమేద్దాం

త్వరలో మరికొన్ని అన్న క్యాంటీన్లు

ప్రతిపేదవాని కడుపు నింపేందుకే ఈ ప్రయోగం

భువనేశ్వరి రూ.76 లక్షల విరాళంతో ఒక రోజు అన్నదానం

అన్న క్యాంటీన్‌లో పేదలతో కలిసి పుట్టిన రోజు జరుపుకున్న సిఎం చంద్రబాబు

సోమవారం విజయవాడ పటమట అన్న క్యాంటీన్‌లో తన పుట్టిన రోజు సందర్భంగా సతీసమేతంగా అల్పాహారం వడ్డిస్తున్న సిఎం చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ తిరుమలలో నిత్యాన్నదానం ప్రవేశపెట్టిన స్ఫూర్తితో అన్న క్యాంటీన్‌లు రాష్ట్రమంతటా ప్రపేదవాడికి తిండి పెడుతున్న క్యాంటీన్లు మూసివేయటానికి గత పాలకులకు మనసెలా వచ్చిందో. పేదలకు అన్నం పెడతామంటే భరించలేని వారు రాజకీయాలకు అవసరమా అని ప్రజలు ఆలోచన చేయాలి అన్నారు. పరిశుభ్ర వాతావరణంలో ఆహ్లాదంగా తినేలా పేదలకు గౌరవప్రదంగా ఉండేలా అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో మరికొన్ని అన్న కాంటీన్లను అందుబాటులోకి తెచ్చి కాంటీన్ల సంఖ్యను 275కు పెంచుతామన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు తన జన్మదినోత్సవాన్ని పేదలతో కలిసి అన్నా క్యాంటీన్‌లో సామాన్యంగా జరుపుకున్నారు. పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు విజయవాడ పటమట అన్న క్యాంటీన్‌కు వచ్చారు. అన్న క్యాంటీన్‌లో పేదలకు చంద్రబాబు దంపతులు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అన్న క్యాంటీన్ల ఒకరోజు ఖర్చు రూ.76 లక్షలను నారా భువనేశ్వరి విరాళంగా ఇచ్చారు.విరాళం ద్వారా రాష్ట్రంలోని 269 అన్న క్యాంటీన్లలో సోమవారం ఉచితంగా ఆహారం అందిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని అన్నక్యాంటీన్లలో మూడు పూటలా నేడు అన్నదానం జరుగుతుంది. అన్నా క్యాంటీన్‌కు చంద్రబాబు వచ్చిన సందర్భంలో హ్యాపీ బర్త్ డే సీఎం సార్ అంటూ క్యాంటీన్ వద్ద ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిని సీఎం ఆత్మీయంగా పలకరించి అభివాదం చేశారు. రూ.10 ఇచ్చి సీఎం చంద్రబాబు రెండు టోకెన్లు తీసుకోబోగా ఇవాళ ఉచితమని నిర్వాహకుడు చెప్పారు. చంద్రబాబు దంపతులు పేదలకు అల్పా హారం వడ్డించి, ఆ తర్వాత వారు కూడా సేవించారు. అన్న >>10

రాష్ట్రంలో స్థానిక కేడర్ల

పునర్వ్యవస్థీకరణ

26 జిల్లాల ప్రకారం ఉద్యోగాల కేటాయింపులు, 6జోన్లు, 2 మల్టీ జోన్లుగా వర్గీకరణ

విజయవాడ,ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జీఓ నెం.45 ద్వారా ఇప్పటికే అమలులో ఉన్న నిర్ణయానికి అధికారికంగా ఆమోదం లభించింది. లోకల్ క్యాడర్, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన కొత్త ఉత్తర్వులను విడుదల చేసింది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం ఏర్పడిన 26 జిల్లాల ప్రకారం ఉద్యోగాల కేటాయింపును సవరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, పాత జిల్లాల వ్యవస్థను ఆధారంగా తీసుకుని ఉద్యోగాలను జిల్లా, జోనల్, మల్టీజోనల్ క్యాడర్లుగా విభజించారు. మొత్తం రాష్ట్రాన్ని 6 జోన్లు, 2 మల్టీజోన్లుగా విభజిస్తూ జిల్లాలను వర్గీకరించారు. స్థానిక అభ్యర్థులకు 95 శాతం వరకు రిజర్వేషన్ అమలు చేయనున్నారు. స్థానికత నిర్ణయానికి 4 సంవత్సరాల చదువు లేదా నివాసాన్ని ప్రమాణంగా తీసుకుంటారు. చదువు లేని వారికి 4సంవత్సరాల నివాసాన్ని ఆధారంగా పరిగణిస్తారు. అవసరమైతే 7 సంవత్సరాల నివాసాన్ని కూడా స్థానికతకు ప్రమాణంగా గుర్తించే అవకాశం ఇవ్వనున్నారు. ఉపాధ్యాయ నియామకాల విషయంలో జిల్లాయూనిట్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కేటాయింపులో సీనియారిటీకి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అలాగే ఈ మార్పులపై ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేయాలనుకుంటే, 60 రోజుల గడువు కల్పించారు. అయితే కొన్ని విభాగాలకు స్థానిక రిజర్వేషన్ నుంచి మినహాయింపు ఇచ్చారు. సచివాలయం, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ (హ్చిదీ), రాష్ట్ర స్థాయి సంస్థలు వంటి వాటికి >>10

ప్రొద్దుటూరులో రెండు అదనపు కోర్టులు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు కోర్టు కాంప్లెక్సులో 2 నూతన కోర్టులను హైకోర్టు జడ్జీలు జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బాలాజీ మేడమల్లి ప్రారంభించారు. సోమవారం నూతన కోర్టు సముదాయాల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని

అదనపు కోర్టులను ప్రారంభిస్తున్న కె.శ్రీనివాస్

నిర్వహించారు. ఇప్పుడున్న కోర్టులకు అదనంగా కొత్తగా 8వ అదనపు జిల్లా మరియు సెసెన్స్ కోర్టు, అడిషనల్ సివిల్ జడ్జీ కోర్టులను హైకోర్టు జస్టిస్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం 2 నూతన కోర్టుల్లో హైకోర్టు జస్టిస్‌లు, >>10

సోమవారం సింహాచలం అప్పన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న గోవా గవర్నర్ అశోక గజపతిరాజు

అంగరంగ వైభవంగా అప్పన్న చందనోత్సవం

సింహాచలంలో పోటెత్తిన భక్తజనం

క్యూలైన్లు స్వయంగా పర్యవేక్షించిన హోంమంత్రి అనిత

సింహాచలం ప్రభాతవార్త ఏప్రిల్ 20: ఏడాదికి ఒక్కసారి మాత్రమే లభించే అప్పన్న నిజరూపాన్ని కళ్లారా చూసేందుకు భక్తులు పోటెత్తారు. వైశాఖ శుద్ధ తదియ పర్వదినం సందర్భంగా సింహాచలేశుని నిజరూప దర్శనం సోమవారం తెల్లవారు జామున కన్నుల పం డువగా ప్రారంభమైంది. దేవాలయ సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ >>10

గోదావరికి పుష్కర శోభ

సిఎం చంద్రబాబు విజన్‌తో భారీ ఏర్పాట్లు

మంత్రులు గొట్టిపాటి, కందుల వెల్లడి

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: అఖండ గోదావరి మహా పుష్కరాలు-2027 ఏర్పాట్లలో భాగంగా రాజమహేంద్రవరంలో చారిత్రాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భక్తులకు నిరంతరాయ విద్యుత్, అత్యాధునిక సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో చర్యలు చేపడుతోందనీ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో బాగంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ పరిధిలో భూగర్భ విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్లు మరియు ఇతర విద్యుత్ అభివృద్ధి పనులకు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ మేఘాస్వరూప్ తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో విస్తృత సంస్కరణలు చేపట్టి, పగడ్బంది ప్రణాళికతో వినియోగదారులకు ఎటువంటి కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. ఒక్కరోజులోనే రూ.485 కోట్ల వ్యయంతో 8 పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శన మన్నారు. గత ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తుచేశారు. గతంలో ట్రూఅప్ ఛార్జీలతో ప్రజలపై భారం మోపగా, ప్రస్తుతం ట్రూడౌన్ చేసి ఉపశమనం కల్పించామని చెప్పారు. వీలైతే ఎన్నికల లోపు విద్యుత్ ఛార్జీలను తగ్గించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించారు. ఈసారి బొగ్గు ఆధారంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా, ఇతరులకు భారీ సబ్సిడీతో సోలార్ >>10

సోమవారం రాజమహేంద్రవరంలో పలు అభివృద్ధికి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు, గొట్టిపాటి,కందుల

పల్నాడులో ఘోర ప్రమాదం

బొలెరో ఢీకొని ఇద్దరు మృతి

గుంటూరు ఏప్రిల్ 20 ప్రభాత వార్త ప్రతినిధి : ఆదివారం పల్నాడు జిల్లా కారంపూడి శివారు లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన ఇరువురి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. కారంపూడి శివారులోని పేటసన్నిగండ్ల గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద ఈ రోడ్డు ప్రమాదం సంభవించింది. బొలెరో మాక్స్ వాహనం అతివేగంతో బైక్ పై వెళుతున్న ఇద్దరిని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. మృతులు పిడుగురాళ్ల పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన మేకల శివాజీ, సవలం యేసు దాసుగా తెలిసింది. వీరు అడిగొప్పల శ్రీలక్ష్మి అమ్మవారి గుడికి వెళ్లి తిరుగుప్రయాణంలో ఈ ప్రమా >>10

వెంకన్న దర్శనాల్లో వేసవి మార్పులు!

తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి: సాధారణరోజుల్లోనే రోజుకు లక్షమంది వరకు తిరుమలకు వస్తున్న భక్తులు వెరసి సర్వ దర్శనానికి 18గంటల సమయం పడుతోంది. ఇప్పుడు రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి బోర్డు, అధికారులు కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. వేసవిలో విపరీతమైన భక్తుల రద్దీ కొనసాగే సూచనలు ఉండటంతో మేనెల 1నుండి జులై వరకు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో కేటాయించే టైమ్‌స్లాట్ సర్వదర్శనాల టోకెన్లు(ఎస్ఎస్‌డి),సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసేందుకు నిర్ణయం తీసుకున్నారనేది సమాచారం. ఇప్పటికే ఈ విషయంగా వేసవిసెలవుల్లో భక్తుల రద్దీని నియంత్రించడంతోబాటు నిరీక్షణ సమయాన్ని బాగా తగ్గించాలనే ఆలోచన చేశారు. ఆలయ అధికారులతో, మీడియాతో,భక్తుల నుండి అభిప్రాయాలు సేకరించిన టిటిడి ఆ దిశగా ఇప్పుడు సామాన్యభక్తులకే గోవిందుని దర్శనాల ప్రాధాన్యత ఇవ్వాలని కార్యాచరణ రూపొందించారు. మేనెల1నుండి పూర్తిగా ఎస్ఎస్‌డి టోకెన్లు, విఐపి బ్రేక్

మే1 నుంచి బ్రేక్ దర్శనం రద్దుకే టిటిడి నిర్ణయం

ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే అనుమతి

దర్శనాలు రద్దుకే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెం కయ్య చౌదరి సిద్ధమయ్యారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో వేసవిసెలవులు ఆరంభమయ్యాయి. తెలుగురాష్ట్రాల్లో ఇంటర్,పది పరీక్షలు ముగియడం, ఇంటర్ పరీక్షాఫలితాలు వెలువడటంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఈనెలలో భక్తుల దర్శనాలను పరిశీలిస్తే ఏప్రిల్ 1న 69,649మంది భక్తులు మహాలఘులో శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. 2న 62,642మంది, 3వతేదీ 68,445మంది, 4వతేదీ 80,841మంది భక్తులకు దర్శనం చేయించారు. 5వతేదీ 83,271 మందికి, 11వతేదీ 81,288మంది భక్తులు, 18న 78,586మంది భక్తులు, 14న 79,426మంది భక్తులు, ఆదివారం రోజు 77వేల మంది భక్తులు, సోమవారం సాయంత్రం వరకు 42వేలమంది భక్తులకు శ్రీవారి దర్శనం చేయించారు. ఇంకా మరో 20వేలమంది వరకు భక్తులు కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తున్నారు. ఉదయం వేళ ఏకంగా విఐపి బ్రేక్‌దర్శనాలకు 2.30 గంటల నుండి >>10

లోయలో పడిన బస్సు

21 మంది మృతి

ఉదంపూర్‌లో దుర్ఘటన

శ్రీనగర్, ఏప్రిల్ 20: జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ రూట్‌లో వెళుతున్న ఓ బస్సు లోయలో పడింది. ఈ విషాదకర ఘటనలో దాదాపు 21 మంది మృతి చెందగా చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. రామ్‌నగర్ నుంచి ఉధం పూర్ వెళుతుండగా మధ్యలో >>10

ఒటిటి విడుదలలో నిర్మాతలు, థియేటర్ల మధ్య రగడ

దక్షిణాది చిత్ర పరిశ్రమలో రచ్చకెక్కిన విభేదాలు

సౌత్ ఇండియన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: ఓటీటీ విడుదల సమయాల విషయంలో దక్షి ణ భారత చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, థియేటర్ యజమానుల మధ్య పెద్ద వివాదం చెలరేగుతోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ పరిశ్రమలకు చెందిన ప్రముఖ నిర్మాతలను ఒకచోట చేర్చే సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అనే పేరుతో కొత్తగా ఏర్పడిన సంస్థ ఈ సమస్యకు కేంద్ర బిందువుగా ఉంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో సినిమా విడుదల షెడ్యూల్ పూర్తిగా నిర్మాతల చేతిలోనే ఉంటుందని ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఎనిమిది వారాల విరామం కోసం ఒత్తిడి చేస్తున్న థియేటర్ యజమానులకు ఇది పూర్తిగా విరుద్ధంగా ఉంది. సినిమా హాళ్లను కాపాడటానికి, డిజిటల్ విడుదలల కోసం వేచి ఉండకుండా ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చూడటానికి ఈ అవకాశం చాలా అవసరమని థియేటర్ యజమానులు వాదిస్తున్నారు. ముఖ్యంగా బాక్సాఫీస్ వద్ద వెనుకబడిన చిత్రాలకు ఓటీటీ ఒప్పందాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించడానికి నిర్మాతలు తాజాగా హైదరాబాద్‌లో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ వేదికపై సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌ను అధికారికంగా ప్రారంభించారు.

ఒటిటి విడుదల సమయాల విషయంలో థియేటర్ యజమానులు తీసుకునే ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలను తాము అంగీకరించబోమని నిర్మాతలు స్పష్టం చేశారు. సరైన అంతర్గత చర్చలు, సామూహిక ఒప్పందం లేకుండా ఒటిటి విడుదల తేదీలకు కట్టుబడి ఉండవద్దని నొక్కి చెప్పారు. వారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు, దక్షిణ భారత చలనచిత్ర నిర్మాతల సంఘం ఆధ్వర్యంలో ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేశారు. మొత్తంమీద, ఎగ్జిబిటర్లు ఆకస్మికంగా, ఏకపక్షంగా నిబంధనలను విధిస్తే పరిశ్రమ సమర్థవంతంగా పనిచేయలేదని నిర్మాతలు స్పష్టం చేస్తున్నారు. ఆర్థిక నష్టం తామే భరిస్తున్నాం కాబట్టి, తుది నిర్ణయం తమదే అయి ఉండాలని నిర్మాతలు వాదిస్తున్నారు.

మరోవైపు, మారుతున్న ప్రేక్షకుల ప్రవర్తన నేపథ్యంలో తమ వ్యాపార నమూనాని నిలబెట్టుకోవడంపై థియేటర్ యజమానులు దృష్టి సారిస్తున్నారు. నిర్మాతలకు పూర్తి స్వేచ్ఛ లభిస్తే, కొన్ని సినిమాలు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇది థియేటర్ల రాబడిపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

మరోవైపు, కోలుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై ఎక్కువగా ఆధారపడే చిన్న సినిమాలకు కఠినమైన నిబంధనలు నష్టం కలిగించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ప్రతిష్టంభన మరింత తీవ్రమై, దక్షిణ భారతదేశం అంతటా సినిమా విడుదలలు, రాబడులు, థియేటర్ కార్యకలాపాలపై ప్రభావం చూపవచ్చనే ఆందోళన సినీ పరిశ్రమ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నార్వే రాయబారి బృందం భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20: భారత్‌లో నార్వే రాయబారి మేఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ నార్వే మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి, హైదరాబాద్ రీజియనల్ పాస్‌పోర్ట్ అధికారిణి స్నేహజ జొన్నలగడ్డ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన న్యాయవాది సుబ్బారావు

గాయని మంగ్లీ నుంచి రక్షణ కల్పించాలని వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: గాయని మంగ్లీ మైక్రో ఫైనాన్స్ పేరిట కోట్లాది రూపాయలు వసూలుచేసి బోర్డు తిప్పేసినట్లు ఆరోపణలు చేసిన న్యాయవాది సుబ్బారావు సోమవారం డిజిపి శివధర్‌రెడ్డిని కలిశారు. లక్డీకాపూల్‌లోని డిజిపి కార్యాలయంలో డిజిపితో భేటీ అయిన న్యాయవాది సుబ్బారావు గాయని మంగ్లీ నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆయన డిజిపికి వినతిపత్రాన్ని సమర్పించారు. మంగ్లీపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన తరువాత ఆమెకు సంబం ధించిన వ్యక్తులు తనను ఫోన్‌లో బెదరిస్తుండడంతోపాటు అసభ్యంగా మెసేజ్‌లు పంపుతూ మానసికంగా హింసిస్తున్నారని సుబ్బారావు ఆరోపించారు. ఇందులో రమావత్ మధునాయక్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. మధునాయక్‌తో తనకు సంబంధం లేదని మంగ్లీ చెబు తుండడం అంతా అబద్ధమని, తన వద్ద సాక్ష్యాలున్నాయని ఆయన అన్నారు. తనకు రక్షణ కల్పించాలని డిజిపిని కోరినట్లు అనంతరం మీడి యాతో మాట్లాడుతూ సుబ్బారావు తెలిపారు. తనకు భద్రత కల్పిస్తానని డిజిపి హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. తనను అవమానించిన పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌కు నోటీసులు అందాయని, మైక్రో ఫైనాన్స్ బాధితు లకు న్యాయం జరిగే వరకు తాను పోరాటం చేస్తూనే ఉంటానని సుబ్బారావు తెలిపారు.

ఇన్‌స్పెక్టర్‌పై హైకోర్టు ఆగ్రహం

ఇదిలా ఉండగా పోలీసు స్టేషన్‌లో న్యాయవాదికి డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌కు హైకోర్టు అక్షింతలు వేయడంతో పాటు దీనిపై నోటీసులు జారీ చేసింది.

జెఇఇ మెయిన్ ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్

పూర్వవిద్యార్థుల అపూర్వ విజయం

ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా ర్యాంకులు సొంతం

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: జెఇఇ మెయిన్ -2026 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు సంచలన విజయం సాధించారు. ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా ర్యాంకులు సాధించారు.

డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు పి. మోహిత్, బి. చంద్రశేఖర్‌రెడ్డి ఆలిండియా ఓపెన్ కెటగిరిలో మొదటి ర్యాంకు సాధించి సంచలనం సృష్టించారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఎం. రామ సంతోష్ 62వ ర్యాంకు, పి. చెన్నకేశవ్ 83 ర్యాంకు సాధించారు. ఆలిండియా మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 1, 1, 7, 8, 23, 24, 26, 34, 50, 62, 68, 71, 82, 83, 94 ర్యాంకులతో సత్తా చాటారు. మొత్తం 15 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులను , అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బందిని డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యం అభినందించింది.

ఢిల్లీకి హరీశ్‌రావు బృందం, న్యాయవాదులతో చర్చలు

పార్టీ ఫిరాయింపులు, కాళేశ్వరం కమిషన్ అజెండా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20: పార్టీ ఫిరాయింపులు, కాళేశ్వరం కేసుల నేపథ్యంలో న్యాయపరమైన చర్చల కోసం బీఆర్ఎస్ త్రిసభ్య బృందం ఢిల్లీకి చేరుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం సీనియర్ న్యాయవాదులతో హరీశ్‌రావు, వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర సమావేశం అయ్యారు. కాళేశ్వరంపై 22న తెలంగాణ హైకోర్టులో తీర్పు రానుంది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల కేసు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ త్రిసభ్య బృందం చర్చిస్తుంది. ఒకవేళ హైకోర్టులో తీర్పు వ్యతిరేకంగా వస్తే సుప్రీం కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. దీనిపై కూడా న్యాయవాదులతో చర్చించినట్లు సమాచారం.



జపాన్‌లో భూకంపం.. రిక్టర్ స్కేలుపై 7.4గా నమోదు

టోక్యో, ఏప్రిల్ 20: జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సనికు ప్రాంతంలో భూకంపం సంభవించింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి. ఈశాన్య తీరంలో సోమవారం సంభవించిన భూప్రకంపనల కారణంగా పసిఫిక్ మహాసముద్ర తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. సముద్ర తీర ప్రాంతాల్లో 3 మీటర్ల(సుమారు 10 అడుగులు) ఎత్తు వరకు అలలు ఎగిసిపడే అవకాశం ఉందని జపాన్ మెటీరియోలాజికల్ ఏజెన్సీ తెలిపింది. ప్రధానంగా ఇవాటే, ఆమోరీ, హక్కైడో ప్రిఫెక్చర్‌లకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతంలోని వారు వీలైనంత త్వరగా అక్కడినుంచి సురక్షిత ప్రదేశాలకు వెళ్లిపోవాలని హెచ్చరించింది. సునామీ హెచ్చరికలు ఎత్తి వేసే వరకు సురక్షిత ప్రాంతాలను వీడరాదని స్పష్టం చేసింది.

పాతబస్తీలో తమ్ముడు, మరదలను హత్య చేసిన అన్న

హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 20, ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో పాటు అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వనందుకు అన్న సొంత సోదరుడు,మరదలను కత్తితో పొడిచి అతి దారుణంగా హత్య చేసిన సంఘటన సోమవారంసాయంత్రం మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పాతబస్తీ సుల్తాన్‌పురలో జంట హత్యలు కలకలం రేపింది.మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు,స్థానికుల కథనం ప్రకారం..ఆదిల్ ఖాన్ (35) కారు డ్రైవర్‌గా పని చేస్తు సుల్తాన్‌పురలో నివాసం ఉంటున్నాడు.అతని సోదరుడైన అఖిల్ ఖాన్ (32) కారు డ్రైవర్,ఎలక్ట్రిషియన్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.అఖిల్ ఖాన్‌కు భార్య అజ్మీర్ బేగం,(30) నలుగురు పిల్లలు కలరు.ప్రస్తుతం అజ్మీర్ బేగం నాలుగు నెలల గర్భిణీ.ఇద్దరు అన్న దమ్ములు సుల్తాన్‌పురలో నివాసం ఉంటున్నారు.కాగా ఆదిల్ ఖాన్,అతని సోదరుడైన అఖిల్ ఖాన్‌ల మధ్య కుటుంబ కలహాలు వల్ల గొడవలు జరుగుతున్నాయి.అన్న ఆదిల్ ఖాన్ వద్ద తమ్ముడు అఖిల్ ఖాన్ అప్పుగా తీసుకున్న అప్పును తిరిగి చెల్లించటం లేదు.ఈ విషయంలోసోదరులు ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి.సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆదిల్ ఖాన్ సుల్తాన్‌పురలో ఉన్న తమ్ముడ్ అఖిల్ ఖాన్ ఇంటికి వచ్చాడు. ఇద్దరి మధ్య తీసుకున్న అప్పు విషయమై గొడవ జరిగింది.కోపంలో ఆదిల్ ఖాన్ కత్తితో తమ్ముడు అఖిల్ ఖాన్,అతని భార్య అజ్మీర్ బేగంపై దాడి చేశాడు.తీవ్ర గాయాల పాలైన భార్యభర్తలిద్దరూ సంఘటన స్థలంలోనే మృతి చెందారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అఖిల్ ఖాన్,అజ్మీర్ బేగంల మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరికి తరలించారు.ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వేకు ప్రతిష్టాత్మక పిఆర్ అవార్డులు

తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొ.నాగేశ్వర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న సిపిఆర్వో శ్రీధర్, పిఆర్వోలు ప్రదీప్‌కుమార్, రాజేష్ తదితరులు

హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 20, ప్రభాతవార్త : పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ నిర్వహించిన పబ్లిక్ రిలేషన్స్ అవార్డ్స్-2026 కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల విభాగం మూడు విభాగాల్లో ప్రతిష్టాత్మక పురస్కారాలను కైవసం చేసుకుంది. మీడియా రిలేషన్స్ క్రైసిస్ కమ్యూనికేషన్" విభాగంలో ప్రథమ బహుమతి, సోషల్ మీడియా కమ్యూనికేషన్" విభాగంలో ద్వితీయ బహుమతిని సాధించింది. తెలంగాణ రైజింగ్ 2047: కమ్యూనికేషన్, ఇన్నో వేషన్ ఎంపవం "మెంట్" అనే థీమ్‌తో ఏప్రిల్ 19న హైదరాబాద్ బేగం పేట్‌లోని హోటల్ ది ప్లాజాలో నిర్వహించిన 4వ తెలంగాణ పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ సంద ర్భంగా ఈ అవార్డు లను ప్రదానం చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీని వాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, ఉస్మానియా యూని వర్సిటీ జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభా గం రిటైర్డ్ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, తెలంగాణ ప్రభుత్వ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఈ అవార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్, సీనియర్ పీఆర్ఓ ఎం. ప్రదీప్ కుమార్, పీఆర్ఓ కె. రాజేష్ అవార్డులను స్వీకరించారు. మీడియా సంబంధాల నిర్వహణ, సంక్షోభ పరిస్థితుల్లో సమర్థవంతమైన సమాచార ప్రసారం, అలాగే సోషల్ మీడియాలో చూపిన ప్రతిభ ఆధారంగా ఈ అవార్డులు లభించాయి. మీడియా సంబంధాల విభాగం పత్రికా సమావే శాలు, పర్యటనలు, సత్కారాలు నిర్వహిస్తూ ముద్రణ మరియు ఎలక్ట్రానిక్ మీడియాతో సత్సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ చర్యలు సమాచారాన్ని ఖచ్చితంగా ప్రజలకు చేరవే యడంలో, పారదర్శకత మరియు విశ్వసనీయతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అదేవిధంగా ట్రాక్ బ్రీచ్లు, వరదలు, తుఫానులు, పండుగ రద్దీ వంటి సంక్షోభ పరిస్థితుల్లో రైలు సేవలపై సకాలంలో సమాచా రాన్ని అందిస్తూ ప్రయాణికులకు సహాయ పడుతోంది. రైళ్ల మార్పులు, రద్దులు, పునరు ద్ధరణ పనులపై పత్రికా ప్రకటనలు, బులెటిన్లు వెంటనే జారీ చేస్తోంది.సోషల్ మీడియా వేదికలైన శ్రీ, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా రైల్వే కార్య కలాపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సరుకు రవాణా సేవలు, ఆవిష్కరణలపై తాజా సమాచారాన్ని పంచుకుంటూ ప్రజలకు చేరువవుతోంది.

మంచిర్యాలలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం కాంగ్రెస్ కుట్ర

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

నారి శక్తి వందన్ బిల్లును అడ్డుకోవడంపై ధ్వజం

నస్పూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : నారి శక్తి వందన్ బిల్లును లోక్ సభలో అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించడం మహిళా ద్రోహం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ విమర్శించారు. సోమవారం బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ వ్యతిరేకించడం వల్ల రాష్ట్రంలో 60 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా ఎదిగే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను నెర వేర్చకుండా ఇప్పుడు కేంద్రం ఇస్తున్న హక్కులను కూడా కాలరాస్తోందని మండిపడ్డారు. 60 యేళ్లుగా కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డు కుంటూనే ఉందని రఘునాథ్ ఆరోపించారు. ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెరుగుతాయని వివరించారు. రేవంత్ రెడ్డి ప్రతి పాదించిన హైబ్రిడ్ మోడల్ వల్ల కేవలం హైదరాబాద్‌లోనే నియోజక వర్గాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. దీనివల్ల తెలంగాణలోని మిగతా జిల్లాలకు తీవ్రనష్టం జరుగు తుందని హెచ్చరించారు. మహిళా వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొ రేషన్ బిజెపి ఫ్లోర్‌లీడర్ ముకేష్‌గౌడ్, కార్పొరేటర్ అనిత, బిజెపి నాయ కులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకటకృష్ణ, ఆంజనేయులు, స్వాతి, సుజాత, స్వప్న, రజిత, సరుతారెడ్డి, జయరాంరావు, రాజుకుమార్, స్వామిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

23 వరకు అవకాశం.. ఇంటర్ బోర్డు సెక్రటరీ

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువుపెంపు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలకి ఫీజు చెల్లించడానికి సోమవారం(ఏప్రిల్ 20) వరకు ఉన్న గడువును ఈ నెల 23 వరకు పొడిగించారు. గడువును పొడిగిస్తున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షల ఫలితాలను ఈ నెల 12న విడుదల చేయగా.. ఈ నెల 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఇంటర్ మొదటి సంవత్స రంలో 4,89,123 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. వారిలో 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవ త్సరంలో 5,07,948 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే వారిలో 3,58,490 మంది ఉత్తీర్ణత సాధించారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో ఫెయిలైన వారితోపాటు అదనంగా మార్కులు కావాలని భావించే వారు ఇంప్రూవ్‌మెంట్ పేరుతో పరీక్షలకు హాజరవుతారు. ఇక ద్వితీయ సంవత్సరంలో ఫెయిలైన వారు కూడా పరీక్ష ఫీజును చెల్లిస్తారు. ఇప్పటి వరకు సుమారు 2.20 లక్షల మంది ఫీజు చెల్లించినట్టు తెలిసింది. ఈ నెల 13 నుంచే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు కూడా ఇంటర్ బోర్డు దరఖాస్తులను స్వీకరిస్తోంది. సోమవారం సాయంత్రం వరకు రీకౌంటింగ్ కోసం 7వేల దరఖాస్తులు రాగా.. రీవెరిఫికేషన్ కోసం 38వేలు దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

ఐదంతస్థుల భవనంలో వ్యాపించిన మంటలు

గచ్చిబౌలిలో అగ్ని ప్రమాదం: సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి తీవ్రగాయాలు, పరిస్థితి విషమం

పొగతో ఉక్కిరిబిక్కిరైన మరో 11 మంది ఉద్యోగులు

ప్రమాదం చోటుచేసుకున్న టిఎన్‌జిఒ కాలనీలోని జెవి ప్లాజా భవనం, ఇన్‌సెట్- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాజశేఖర్ బాబు

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 20, ప్రభాతవార్త: గచ్చిబౌలిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ప్రాణాల మీదకు తెచ్చింది. ఓ భవనం సెల్లార్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో చోటుచేసుకున్న ప్రమాదం పక్కనే ఉన్న సోఫాలు, ద్విచక్రవాహనాలకు మంటలు అంటుకోవడంతో భారీఅగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఐదంతస్థుల భవనం మొత్తం మం టలు వ్యాపించి, దట్టంగా పొగ అలుముకుంది. ఈ ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తీవ్రంగా కాలినగాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగా, మరో 11మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పొగ పీల్చి తీవ్రఅస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రమా దంలో 12 ద్విచక్ర వాహనాలు కాలిపోగా, మరికొన్ని వాహనాలు పాక్షికంగా ధ్వంస మయ్యాయి. ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి టిఎన్‌జిఒ కాలనీ అలయ్‌బలయ్ చౌరస్తా సమీ పంలోని జెవి ప్లాజా అనే ఐదంతస్థుల భవనాన్ని రాజేందర్‌రెడ్డి లీజుకు తీసుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అద్దెకు ఇచ్చాడు. ఇందులో మొత్తం 24 పోర్షన్లు ఉండగా, ఒక్కో పోర్షన్‌లో ముగ్గురు నుంచి నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యో గులు, ఇతరులకు అద్దెకు ఇచ్చారు. కాగా సోమవారం ఉదయం 6.30 గంటలకు భవనం సెల్లార్‌లో ఉన్న ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డులో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా నిప్పు రవ్వలు ఎగిరిపడ్డాయి. ప్యానల్ బోర్డు పక్కనే పాత సోఫాసెట్ ఉండగా, నిప్పు రవ్వలు సోఫా మీద పడి మంటలు అంటుకున్నాయి. సోఫా పక్కనే ద్విచక్రవాహనాలు ఉండడంతో మంటలు వాహనాలకు అంటుకొని భవనం మొత్తం మంటలు, పొగ వ్యాపించాయి. మెట్ల మార్గమంతా మంటలు, పొగ వ్యాపించడంతో పైఅంతస్థుల్లోని వారు భవనంలోనే చిక్కుకు పోయారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వట్టినాగులపల్లి, మాదాపూర్ అగ్నిమాపకకేంద్రం సిబ్బంది ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకున్నారు. సెల్లార్‌లో మంటలను అదుపుచేసి మొదటి అంతస్థులో ఉన్న అద్దాలను పగులగొట్టి భవనం లోపలికి ప్రవేశించారు. భవనం పై అంతస్థుల్లో చిక్కుకుపోయిన 16మందిని రక్షించి కిందకు తీసుకువచ్చారు.

ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పరిస్థితి విషయం, పలువురికి అస్వస్థత

ఆంధ్రప్రదేశ్ గుడివాడ పరిధిలోని గుడ్లవల్లేరుకు చెందిన గాజుల రాజశేఖర్ బాబు(25) ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంచేస్తూ జెవి ప్లాజా రెండో అంతస్థులోని ప్లాట్ నెంబరు 202లో మరో నలుగురితో కలిసి నివాసం ఉంటున్నాడు. అగ్నిప్రమాద సమయంలో మంటలు మెట్ల మార్గాన్ని మొత్తం వ్యాపించడంతో అందులో నుంచి తప్పించుకునే యత్నంలో రాజశేఖర్‌బాబుకు తీవ్రగాయాలయ్యాయి. 90శాతం కాలిన గాయాలు కావడంతో రాజ శేఖర్‌ను స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. ఇతనితోపాటు ఈ భవనంలో ఉన్న డాక్టర్ అమూల్య(34), సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రణీత్(22), హర్షిలా(22), పంకజ్ జిందాల్(37), సోనమ్‌జడోన్(35), శిల్పాపాండే(24), ఆది పవన్ కుమార్(25), రాజశేఖర్(40), రాజేశ్(24), వెంకట్(25)తోపాటు 7నెలల ఆరివ్‌కేతన్‌లు పొగపీల్చి అస్వస్థతకు గురికావడంతో వీరిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అగ్నిప్రమాదంలో సెల్లార్‌లోని 12 ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోగా, మరికొన్ని వాహనాలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. సరైన నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరించిన భవన యజమానితోపాటు లీజుకు తీసుకున్న రాజేందర్‌రెడ్డి మీద పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

సామాజిక విప్లవకారుడు, గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: సామాజిక విప్లవకారుడు, గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు అని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. సోమవారం బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా లింగాయత్ సమాజానికి బిజెపి రాష్ట్ర శాఖ తరఫున బసవేశ్వర మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బసవేశ్వర మహారాజ్ నేడు కేవలం ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం కాదని, ఆయన ఒక మహోన్నత సిద్ధాంతంగా, దైవంగా కోట్లాది మంది గుండెల్లో కొలువై ఉన్నారు. ఆయన జీవిత చరిత్ర తరతరాలకు ప్రేరణాదాయకం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బసవేశ్వరుని ఆలోచనా విధానం నుండి గొప్ప స్ఫూర్తి, ప్రేరణ పొందారు. అందుకే దేశంలో అధికారికంగా బసవ జయంతిని నిర్వహించడంతో పాటు, లండన్ నగరంలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించి మన సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేశారు. నాడే స్త్రీ సాధికారత కోసం కృషి చేసిన బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగానే, ప్రధాని మోడీ చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చారు. బసవేశ్వరుడు ఆశించిన కులరహిత, సమానత్వ సమాజ నిర్మాణం బిజెపి లక్ష్యం అన్నారు. బసవేశ్వరుడు బోధించిన "కాయకవే కైలాసం" (శ్రమే దైవం) అనే సూత్రం నేటికీ మన సమాజాన్ని భక్తి, సేవ మరియు సామాజిక సమరసత వైపు నడిపిస్తుందన్నారు. సంస్కృతిని కాపాడుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆ మహనీయుడు చూపిన బాటలో మనమంతా ముందుకు సాగాలని, బసవేశ్వర మహారాజ్ ఆలోచన విధానం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోందని, ఆ మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

బిజెపి వల్లే మణిపూర్ మంటలు

- అక్కడి మైతీ, కుకీతెగల ఘర్షణకు ఆజ్యం పోసింది బిజెపియే..
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ

కన్యాకుమారి, ఏప్రిల్ 20: మణిపూర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైయిటీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. మణిపూర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ తప్పుపట్టారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మణిపూర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పౌరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు. మణిపూర్‌లోని ట్రోంగ్లావోబి అవాంగ్ లీకై ప్రాంతంలో ఈనెల 7న జరిగిన మిలిటెంట్ దాడిలో ఐదేళ్ల బాలుడు, 5 నెలల చిన్నారి మరణించడంతో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. జనం ఆగ్రహంతో ప్రధాన రోడ్లను దిగ్బంధించారు. పలుచోట్ల హింసకు దిగారు. భద్రతా బలగాలు టియర్ గ్యాస్, స్మోక్ బాంబులతో ఆందోళనకారులను చెదరగొట్టారు. మణిపూర్ తరహాలోనే అన్ని రాష్ట్రాల్లో అధికారం గుప్పిట్లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలన్నదే బీజేపీ ఉద్దేశమని రాహుల్ అన్నారు. తమిళనాడులోనూ ఇప్పుడు అన్నాడీఎంకేను కంట్రోల్‌లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలనుకుంటోందని ఆరోపించారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అధికారాన్ని చేజిక్కించుకోవడం, ఢిల్లీ నుంచి పాలించడం బీజేపీ పని. ఇదే విషయాన్ని తమిళ ప్రజలకు చెప్పే ధైర్యం వాళ్లకు లేదు. అందువల్లే ఒకప్పుడు ఎంతో పేరున్న పార్టీని తన కంట్రోల్‌లోకి తీసుకుందని రాహుల్ వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రగతిలో అన్నాడీఎంకే కీలకపాత్ర వహించిందని, అయితే ఇప్పుడు అదంతా గతమని, ఆపార్టీలో ఇప్పుడు ఉన్నదంతా శూన్యమేనని అన్నారు. బీజేపీకి ఒక ఉపకరణంగా మాత్రమే అన్నాడీఎంకే మిగిలిందన్నారు. ఆ పార్టీ నాయకత్వం అవినీతి కారణంగానే బీజేపీకి లొంగిపోయిందని విమర్శించారు. ప్రతి రాష్ట్రానికి సొంత వాణి ఉండాలని, ప్రజలే రాష్ట్రాన్ని పాలించుకోవాలని, ఈ సంప్రదాయాలన్నింటికీ బీజేపీ వ్యతిరేకమని అన్నారు. తమిళనాడులో ప్రజాపాలన సాగాలన్నదే తమ అభిమతమని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పినట్లే ప్రధాని మోడీ వ్యవర్తిస్తున్నారని కాంగ్రెస్ నేత ఆరోపించారు. తూత్తుకుడిలో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ట్రంప్ ఆదేశాల ప్రకారమే మోడీ ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లారన్నారు. ఆయన నెతన్యహూతో భేటీ అయిన అంశాన్ని రాహుల్ గాంధీ తన ఎన్నికల ప్రచార ప్రసంగంలో ప్రస్తావించారు. ఒకవేళ ట్రంప్ దూకమంటే, మోడీ దూకేస్తారని అన్నారు. ఇరాన్‌లో వార్ ప్రారంభంకావడానికి ముందు ట్రంప్ ఆదేశాల ప్రకారం మోడీ ఇజ్రాయెల్ వెళ్లి వచ్చారని, దానికి కారణం చాలా సింపుల్ అని, ఎప్‌స్టీన్ ఫైల్స్ అదానీ అని రాహుల్ ఆరోపించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

15 యేళ్లు తక్కువేం కాదు, ఈసారి బెంగాల్‌లో బిజెపి పాగా: రాజ్‌నాథ్ సింగ్

బీర్‌భూమ్(పశ్చిమబెంగాల్), ఏప్రిల్ 20: పశ్చిమబెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. 15 ఏళ్ళ తక్కువేం కాదు, ఈసారి బెంగాల్‌లో బీజేపీ పాగా వేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టంచేశారు. పశ్చిమబెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. సోమవారం బీర్‌భూమ్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు వరుసగా మూడుసార్లు టీఎంసీకి అధికారం ఇచ్చారని, 15 ఏళ్ళు అంటే అదేమంత తక్కువ సమయం కాదని చెప్పారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేవలం 5 నుండి 8 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని, దేశ ఆర్థిక వృద్ధిలో 10 శాతం ఉన్న పశ్చిమబెంగాల్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 5 శాతానికి పడిపోయిందని తెలిపారు. పశ్చిమబెంగాల్ ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈసారి బీజేపీకి బాసటగా నిలవాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు. భయాందోళనల మధ్య ఇక్కడి ప్రజలు కాలం వెళ్లబుచ్చుతున్నారు. వారందరికీ ఒకటే చెప్తున్నాను. ఈసారి మార్పు తప్పనిసరిగా రావాలి. బీజేపీకి మీరంతా అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రధానమంత్రి మోదీ స్థిరనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. ఇవాళ కాకపోతే, రేపు అది జరిగి తీరుతుందని భరోసా ఇచ్చారు. పశ్చిమబెంగాల్‌లో బీజేపీ విజయావకాశాలపై రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

హెచ్1బి వీసాల మోసం కేసులో నేరం అంగీకరించిన భారతీయులు!

కాలిఫోర్నియా, ఏప్రిల్ 20: అమెరికాలో హెచ్1బీ వీసాల పేరిట భారీ మోసానికి పాల్పడిన కేసులో ఇద్దరు భారత సంతతి వ్యక్తులు తాము నేరంచేసినట్లు అంగీకరించారు. కాలిఫోర్నియాలోని ఓ యూనివర్సిటీలో ఉనికిలో లేని ఉద్యోగాలను సృష్టించి, తద్వారా వీసాలు పొంది మోసం చేసినట్లు వారు అంగీకరించి నట్లు అమెరికా అటార్నీ కార్యాలయం ప్రక టించింది. వివరాల్లోకి వెళితే, కాలిఫోర్నియాలోని డబ్లిన్ నగర నివాసులైన సంపత్ రాజిడి (51), శ్రీధర్ మాద (51) ఈ కుట్రకు పాల్పడ్డారు. శ్రీధర్ మాద, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా అగ్రికల్చర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ విభాగానికి చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీ సర్‌గా తన పదవిని దుర్వినియోగం చేశారు. హెచ్1బీ వర్కర్లను నియమించుకునే అధికారం లేకపోయినా, యూనివర్సిటీలో ఉద్యోగాలు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. మరోవైపు, సంపత్ రాజిడి తన వీసా సర్వీసింగ్ కంపెనీలైన ఎస్‌టీమ్ సాఫ్ట్ వేర్ ఇంక్, అప్‌ట్రెండ్ టెక్నాలజీస్ ఎల్ఎల్‌సీ ద్వారా ఈ మోసపూరిత దరఖాస్తులను దాఖలు చేశారు. జూన్ 2020 నుంచి జనవరి 2023 మధ్య ఈ మోసం కొనసాగింది. అనేక మంది పేరుమీద వీరిద్దరు హెచ్ 1 బీ వీసా పిటిషన్లు దాఖలు చేశారు. కుట్రలో భాగంగానే ఇలా చేసినట్లు దర్యాప్తులో తేలడంతో పాటు నిందితులునేరాన్ని అంగీకరించినట్లు కాలిఫోర్నియా అటార్నీ కార్యాలయం తెలిపింది. ఈ కేసులో దోషులకు గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష 2,50 లక్షల డాలర్ల భారీ జరిమానా విధించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ప్రధాని ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం!

జైపూర్, ఏప్రిల్ 20: ప్రధాని మోదీ ప్రారంభించాల్సిన రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన ఈ రిఫైనరీకి భారీ నష్టం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పచ్‌పద్రలో సుమారు రూ.80వేల కోట్ల వ్యయంతో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించాల్సి ఉన్నది. సోమవారం ఈ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. 20కు పైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపుచేశారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌తో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా భారత ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో 2013 సెప్టెంబర్ 22న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఈ రిఫైనరీకి తొలిసారి శంకుస్థాపన చేశారు. దీని ప్రాథమిక అంచనా వ్యయం రూ. 37,230 కోట్లు. కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత 2018 జనవరి 16న ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టును పునఃప్రారంభించారు. ప్రాజెక్ట్ ప్రాథమిక వ్యయాన్ని రూ. 43,129 కోట్లకు పెంచారు. సుమారు రూ.80 వేల కోట్ల వ్యయంతో పూర్తయిన ఈ ప్లాంట్ ద్వారా పాలీప్రొపిలిన్, పాలిథిలిన్, బెంజీన్, టోలుయీన్, బ్యూటాడైన్ వంటి పెట్రోకెమికల్స్ ఉత్పత్తి చేయనున్నారు. వీటివల్ల పలు అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటవుతాయని హెచ్‌పిసిఎల్ అధికారులు వెల్లడించారు. అయితే ఈప్రమాదం భారీ ఎత్తున కొనసాగడంతో ఒక్కసారిగా భీతిల్లిపోయారు.

ఇరాన్ సంతతి మహిళా వ్యాపారవేత్త అరెస్టు

వాషింగ్టన్, ఏప్రిల్ 20: అమెరికాలో స్థిరపడిన ఇరాన్ సంతతి మహిళా వ్యాపారవేత్త షమీమ్ మాఫి (44) అరెస్టు వ్యవహారం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఇరాన్ కు బాంబులు, డ్రోన్లు, యుద్ధ సామగ్రిని సరఫరా చేసేందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్నారనే ఆరోపణలపై యూఎస్ అధికారులు ఆమెను శనివారం రాత్రి లాస్ ఏంజిలెస్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఈమెపై ఆరోపణలు రుజువైతే దాదాపు 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు మొహాజెర్6 సాయుధ డ్రోన్‌లను సరఫరా చేసేందుకు ఆమె ఏకంగా 70 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఆధారాలు లభించాయి. 2025లోనే ఈమె కంపెనీకి 7 మిలియన్ డాలర్ల వరకు చెల్లింపులు జరిగినట్లు కోర్టు పత్రాలు వెల్లడిస్తున్నాయి. 2022 నుండి 2025 వరకు ఆమె ఇరాన్ నిఘా విభాగంతో నేరుగా సంప్రదింపులు జరిపినట్లు ఫోన్ రికార్డులను పోలీసులు కోర్టు ముందు ఉంచారు.

విజయ్, సంగీత విడాకులకేసు జూన్ 15వ తేదీకి వాయిదా!

చెన్నై, ఏప్రిల్ 20: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్న తరుణంలో నటుడు, రాజకీయ నాయకుడు విజయ్‌కి సంబంధించిన విడాకుల కేసు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. తన భార్య సంగీత నుంచి విడాకులు కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టు సోమవారం విచారణ జరిపింది. అయితే ఇరుపక్షాల అభ్యర్థన మేరకు కేసు విచారణను న్యాయస్థానం జూన్ 15వ తేదీకి వాయిదా వేసింది. తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్ ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్న తరుణంలోనే ఆయన విడాకుల కేసు విచారణకు వచ్చింది. గతంలో ఈ కేసులో వ్యక్తిగతంగా హాజరుకావాలని కోర్టు విజయ్‌కు సమన్లు జారీ చేసింది. అయితే సోమవారం ఇరుపక్షాల న్యాయవాదులు కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసి, విచారణను వాయిదా వేయాలని కోరారు. విజయ్, సంగీత ఇద్దరూ పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగా విడిపోవాలని నిర్ణయించుకున్నారని వారి న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. విడాకులకు సంబంధించిన కీలక అంశాలైన భరణం, ఆస్తుల పంపకం వంటి వాటిపై ఇప్పటికే ఇరువర్గాల మధ్య అవగాహన కుదిరినట్లు తెలిసింది. ముఖ్యంగా వారి పిల్లల భవిష్యత్తు భద్రతకు సంబంధించిన విషయాలపై స్పష్టమైన ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తున్నది. అయితే ఈ ఆర్థికపరమైన వివరాలను కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో వెల్లడించలేదు. ఈ నెల 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విజయ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారని, భద్రతా కారణాలు, ఇతర కార్యక్రమాలవల్ల ఆయన కోర్టుకు హాజరుకాలేకపోతున్నారని న్యాయవాదులు తెలిపారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కేసు విచారణను వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ సమయంలో విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఈ పరిణామం మీడియాలో చర్చకు దారితీసింది. ఇరుపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో ఈ విడాకుల ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మంటల్లో పశ్చిమాసియా

మేం చెప్పిన తర్వాతనే హర్ముజ్ ద్వారా ప్రయాణించండి!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: హర్మ్యూజ్ జలసంధి మీదుగా ప్రయాణించే భారత పతాక నౌకలకు ఇండియన్ నేవీ కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఇటీవల భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్ అడ్వైజరీ జారీ చేసింది. లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మ్యూజ్‌లో ప్రయాణించాలని సూచించింది. హర్మ్యూజ్ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించుకునేందుకే ఈ సూచనలని తెలిపింది. కాగా, హర్మ్యూజ్ జలసంధికి సమీపంలో లారక్ ఐలాండ్ ఉంటుంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి నౌక దేశ్ గరిమ ఏప్రిల్ 18న దీనిని దాటింది. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగ శాఖ ఖండించింది. గతంలో అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని, కానీ ఈ నౌకలపై కాల్పులు జరిపిందని తీవ్ర నిరసన తెలిపింది.

ఇరాన్ క్షిపణుల ధాటికి అమెరికా వ్యవస్థలు విఫలం!

టెహ్రాన్, ఏప్రిల్ 20: గల్ఫ్ దేశాలకు రక్షణగా నిలుస్తాయని భావించిన అమెరికా అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరాన్ దాడుల ముందు ఘోరంగా విఫలమయ్యాయి. సుమారు 12 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సమకూర్చుకున్న ఈ రక్షణ కవచం, ఇరాన్ క్షిపణుల వర్షం ముందు నిలవలేకపోయింది. ఈ వైఫల్యం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ తయారుచేసిన థాడ్, పేట్రియాట్ ప్యాక్3 వంటి శక్తివంతమైన వ్యవస్థలు ఇరాన్ దాడిని నిలువరించలేకపోయాయి. సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈలోని కీలక ఎయిర్‌బేస్‌లలో ఉన్న థాడ్ రాడార్లు ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. రక్షణ వ్యవస్థకు కళ్లుగా భావించే ఈ రాడార్లు దెబ్బతినడంతో మొత్తం వ్యవస్థ కుప్పకూలింది. ఒకేసారి 400కి పైగా బాలిస్టిక్ క్షిపణులు, 1,000కి పైగా డ్రోన్లతో ఇరాన్ భారీ స్థాయిలో దాడికి పాల్పడింది. ఇంత పెద్ద సంఖ్యలో వస్తున్న క్షిపణులను అడ్డుకోవడం అమెరికా వ్యవస్థల వల్ల కాలేదు. ఇరాన్ ప్రయోగించిన ఒక్కో డ్రోన్ ఖరీదు కేవలం 20 వేల డాలర్లు కాగా, దానిని కూల్చేందుకు వాడే అమెరికా క్షిపణి విలువ మిలియన్ల డాలర్లలో ఉంటుంది. ఈ వ్యూహాత్మక వ్యత్యాసం కూడా అమెరికా రక్షణ వ్యవస్థలోని లోపాలను బయటపెట్టింది. దీంతో, అమెరికా ఆయుధాలపై పూర్తి నమ్మకంతో ఉన్న సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. భారీగా ఖర్చు చేసినా కీలక సమయంలో ఆయుధాలు పనిచేయకపోవడంతో, అమెరికా ఆయుధాల విశ్వసనీయతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అసభ్యంగా తాకేవారు.. ప్లేయర్ అంటూ పిలిచేవారు!

తనపై జరిగిన వేధింపులు వివరించిన టిసిఎస్ ఉద్యోగిని

నాసిక్, ఏప్రిల్ 20: పుణేలో భర్త ఉద్యోగం చేస్తుండటంతో నాసిక్‌లో అత్తమామలతో కలిసి ఉంటున్న ఒక టిసిఎస్ ఉద్యోగి ఆమెపై జరిగిన వేధింపులను సోదాహరణంగా వివరించింది. ఆమె గత ఏడాది జూన్ 20న నాసిక్‌లోని టీసీఎస్ బ్రాంచ్‌లో అసోసియేట్‌గా చేరారు. శిక్షణ సమయంలో టీమ్ లీడర్ రజా మెనన్, ట్రైనింగ్ లీడర్ షారుఖ్ ఖురేషి తనను వ్యక్తిగత విషయాలు అడుగుతూ వేధించడం ప్రారంభించారని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్త దూరంగా ఉంటున్నాడు కదా, ఒంటరిగా ఎలా ఉంటున్నావ్ నీకు బాయ్‌ఫ్రెండ్స్ ఉండొచ్చు కదా అంటూ అసభ్యంగా మాట్లాడేవారని ఆరోపించారు. రజా తనను “ప్లేయర్“ అని పిలుస్తూ, ఆఫీసులో అందరి ముందూ అవమానించేవాడని బాధితురాలు వివరించింది. తన పనితీరు గురించి ప్రశ్నిస్తూ, “పని చేతకాకపోతే చెప్పు“ అంటూ చులకన చేసేవాడని తెలిపింది. ఈ ఏడాది మార్చిలో గుడి పడ్వా రోజున తాను చీర కట్టుకుని ఆఫీసుకు వెళ్లగా, రజా తన చీర కొంగు పట్టుకుని లాగాడని, అసభ్యంగా చూస్తూ నవ్వాడని ఆమె వాపోయింది. శిక్షణ పూర్తయ్యాక, మరో టీమ్‌లోని ఆసిఫ్ అన్సారీ అనే ఉద్యోగి వేధింపులు మొదలుపెట్టాడని ఆమె పేర్కొంది. కూర్చునే ఖాళీ లేకపోయినా పక్కనే కూర్చుని ఉద్దేశపూర్వకంగా శరీరాన్ని తాకడం, చేతులు పట్టుకోవడం, తొడపై, భుజంపై చేయి వేయడం వంటివి చేసేవాడని చెప్పింది. నీది జీరో ఫిగర్ అంటూ తన శరీరంపై వ్యాఖ్యలు చేశాడని, ఒకసారి గట్టిగా కౌగిలించుకోగా, తాను అతడిని తోసేసి పారిపోయానని వివరించింది. హిందూ దేవుళ్లపై కూడా ఆసిఫ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడని, అభ్యంతరం తెలిపితే ఉద్యోగంలో ఇబ్బందులు పెడతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తీవ్రంగా స్పందించారు. ఇది కార్పొరేట్ జిహాద్ అనిపిస్తోందని, చాలా తీవ్రమైన విషయమని అన్నారు. మరోవైపు టీసీఎస్ యాజమాన్యం ఈ ఆరోపణలపై స్పందిస్తూ, తమ సంస్థలో ఎలాంటి వేధింపులను సహించేది లేదని స్పష్టం చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను సస్పెండ్ చేశామని, అంతర్గత విచారణ కోసం ఓ పర్యవేక్షణ కమిటీని, బయటి సంస్థలను నియమించినట్లు ప్రకటించింది. నిందితుడు రజా మెనన్ కుటుంబ సభ్యులు ఈ ఆరోపణలను ఖండించారు. వృత్తిపరమైన అసూయ, ఆఫీస్ రాజకీయాల వల్లే తమ కుమారుడిపై తప్పుడు కేసులు పెట్టారని, ఇదొక కుట్ర అని వారు ఆరోపించారు. ప్రస్తుతం ఈ కేసుపై సిట్ బృందం లోతుగా దర్యాప్తు చేస్తోంది.

మరణించి 60 రోజులైనా పూర్తికాని అంత్యక్రియలు

ఖొమేనీ అంత్యక్రియల నిర్వహణకు ఇరాన్ వెనకడుగు

టెహ్రాన్, ఏప్రిల్ 20: అమెరికా ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ మొదటి రోజునే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా అంత్యక్రియలు నిర్వహించలేదు. ఇరాన్ ఆయన అంత్యక్రియల నిర్వహణకు వెనుకాడుతోంది. ఓవైపు అమెరికా, ఇజ్రాయెల్ దాడులు మరోవైపు అంతర్గత నిరసనలు భయంతోనే భారీ ఎత్తున బహిరంగ అంత్యక్రియలకు ఇరాన్ వెనుకడుగు వేస్తోంది. యుద్ధం మొదలైన తొలి రోజే ఖమేనీ మరణించడంతో మార్చి 4న అంత్యక్రియలకు ఇరాన్ ప్రణాళిక వేసింది. పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో వాయిదా వేసింది. ఇప్పటివరకు టెహ్రాన్ ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించలేదు. అంత్యక్రియలకు లక్షలాదిగా జనం తరలివచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుందే కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. 1989లో నాటి సుప్రీంనేత ఆయతుల్లా రుహొల్లా ఖోమైనీ అంత్యక్రియలకు లక్షల మంది హాజరైనా, ఇప్పుడు అలాంటి వాతావరణం కనిపించడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం బలహీనంగా ఉంది.. అందుకే భారీ ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడానికి సాహసించడం లేదని అంతర్జాతీయ సంస్థ ఫౌండేషన్ ఫర్ డిఫెన్స్ ఆఫ్ డెమొక్రసీస్‌కు చెందిన బెహ్నామ్ తాలెబ్లు వ్యాఖ్యానించారు. అంత్యక్రియల సమయంలో అమెరికా ఇజ్రాయెల్ దాడులు జరుగుతాయనే భయం, ఖమేనీ వారసుడిగా ఎన్నికైన మోజ్తాబా ఖమేనీ బయటకు రాకపోవడం కూడా ఈ జాప్యానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ ఈశాన్య నగరం తుర్క్‌మెనిస్థాన్ సరిహద్దుల్లోని ఖమేనీ స్వస్థలం మష్హద్‌లో అంత్యక్రియలు నిర్వహించాలని భావించినా ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అమెరికాతో కుదిరిన రెండువారాల కాల్పుల విరమణ ఒప్పందం మరో రెండు రోజుల్లో ముగియనుండగా భద్రతాపరమైన ఆందోళనలు మరింత పెరిగాయి. ఈ క్రమంలోనే ఖమేనీ ఖననం విషయంలో ఇరాన్ ఆచితూచి అడుగులు వేస్తోంది.

కార్గోనౌక స్వాధీనంతో చర్చలకు ఇరాన్ విముఖం! ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిక

టెహ్రాన్, ఏప్రిల్ 20: కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియడానికి కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్న వేళ అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. అమెరికా తమ కార్గో నౌకను స్వాధీనం చేసుకోవడంతో, పాకిస్థాన్‌లో జరగాల్సిన శాంతి చర్చల్లో పాల్గొనబోమని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ చర్యకు ప్రతీకారం తీర్చుకుంటామని తీవ్రంగా హెచ్చరించడంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన టౌస్కా అనే కార్గో నౌకను అమెరికా నౌకాదళం ఆదివారం అడ్డగించి, స్వాధీనం చేసుకుంది. హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో యూఎస్ఎస్ స్ప్రూయెన్స్ యుద్ధనౌక దాని ఇంజిన్ రూమ్‌పై కాల్పులు జరిపి నిలిపివేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ చర్య సాయుధ సముద్రపు దొంగతనం అని అభివర్ణించిన ఇరాన్, దీనికి తగిన బదులు చెబుతామని హెచ్చరించింది. అమెరికా తమపై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తూ, అసాధ్యమైన డిమాండ్లు పెడుతున్నందునే చర్చలకు దూరంగా ఉంటున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. మరోవైపు, ఇరాన్ కాల్పుల విరమణను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ ప్లాంట్, వంతెనను కూల్చివేస్తామని ఆయన ట్రూత్ వేదికగా బెదిరించారు.

ఎన్నికల్లో ఉచిత హామీలపై దాఖలయిన పిల్ విచారణ షురూ

కేంద్రం, సిఇసి, కాగ్‌లకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రకటించే ఉచిత హామీలపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిల్ పై సుప్రీంకోర్టు స్పందించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో దీనిని జత చేస్తున్నట్లు కోర్టు పేర్కొంది. ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతుందని, ఇది రాష్ట్రాల అప్పులను పెంచి భవిష్యత్తు తరాలపై పెను భారం వేస్తుందని పిటిషనర్ వాదించారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఇచ్చే హామీల వల్ల ప్రభుత్వానికి ఎంత ఖర్చవుతుంది ఆ నిధులను ఎక్కడి నుంచి సేకరిస్తారు అనే విషయాలను స్పష్టం చేస్తూ ఆర్థిక భారంపై నివేదిక సమర్పించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే పార్టీలు, ఆర్థికంగా సాధ్యం కాని హామీలు ఇచ్చే పార్టీలపై గుర్తింపు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

నాగరికతకు మూలం సంస్కృతమే!

ఆర్ఎస్ఎస్ చీఫ్‌మోహన్ భగవత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: సంస్కృతం భారతదేశానికి ఆత్మ వంటిదని, దేశ సాంస్కృతిక, నాగరికత కొనసాగింపునకు ఆభాష అత్యంత మూలమని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. సోమవారం ఢిల్లీలో సంస్కృత భారతి కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సంస్కృతాన్ని ఆధునిక సంభాషణా మాధ్యమంగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తోంది. ఈ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ భారతదేశం కేవలం ఒక భౌగోళిక లేదా రాజకీయ అస్తిత్వం కాదు. ఇది ఒక సజీవ సంప్రదాయం. ఈ దేశ ఆలోచనా విధానానికి, జీవన సంస్కృతికి సంస్కృతమే మూలం. అందుకే సంస్కృతం కేవలం భాష కాదు, ఈ దేశపు ఆత్మ అని వివరించారు. భాషను నేర్చుకునే పద్ధతిపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. పాఠశాలల్లో శ్లోకాలను బట్టీ పట్టించడం వల్ల చిన్నప్పుడు సంస్కృతం కష్టంగా అనిపించేది. కానీ, ఇంట్లో అదే భాషను సహజంగా మాట్లాడినప్పుడు సులువుగా ఉండేది. ఏ భాషనైనా నేర్చుకోవడానికి పుస్తకాలు కాదు, నిరంతర సంభాషణే అత్యంత సులభమైన, ఉత్తమమైన మార్గం“ అని సూచించారు. నిత్యం ఆ భాష మాట్లాడే వారి మధ్య ఉంటూ, వినడం, మాట్లాడటం ద్వారా భాష సులభంగా వస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సంస్కృతంపై మళ్లీ ఆసక్తిని పెంచడంలో సంస్కృత భారతి విజయం సాధించిందని భగవత్ ప్రశంసించారు. గత 15 ఏళ్లలో సమాజంలో సంస్కృతం పట్ల దృక్పథంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. కొత్త కార్యాలయం ఏర్పాటు సంతోషకరమే అయినప్పటికీ, అది పనికి కారణం కాదని, విస్తరించిన పనికి దక్కిన ఫలితమని ఆయన పేర్కొన్నారు.

సైనిక ఆపరేషన్‌కు ట్రంప్‌ను దూరంగా ఉంచేసిన అధికారులు

వాషింగ్టన్, ఏప్రిల్ 20: ఇరాన్ భూభాగంలో ఇటీవల అమెరికా ఎయిర్‌మన్ రెస్క్యూ ఆపరేషన్ విషయంలో అధికారులు గోప్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో దేశాధ్యక్షుడు ట్రంప్‌నకూ అధికారులు పూర్తి వివరాలు వెల్లడించలేదని అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. ట్రంప్ గతంలో వ్యవహరించిన తీరును దృష్టిలో ఉంచుకుని వారు ఆయనకు పరిమిత సమాచారం మాత్రమే అందుబాటులో ఉంచారట. ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్ ఇరాన్ భూభాగంలో కూలడంతో అమెరికాకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఒక పైలట్‌ను వెంటనే కాపాడినా,. అదే విమానంలో మరో పైలట్ (వెపన్ ఆఫీసర్) జాడ మాత్రం తెలియలేదు. ఇక ఆ సైనికుడికి కాపాడేందుకు అమెరికా భారీ ఆపరేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. అమెరికా మిలిటరీ, నేషనల్ సెక్యూరిటీ అధి కారులు 24 గంటలపాటు ఈ ఆపరేషన్‌ను నేరుగా పర్యవేక్షించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దాని వివరాలు ఆయనకు ఇచ్చినప్పటికీ.. అసలు అది ఎలా సాగుతోందనే దానిపై ప్రతి విషయాన్ని అయనకు క్షుణ్ణంగా తెలియజేయలేదట. ఆ వివ రాల ఆధారంగా ట్రంప్ ఏవైనా మాటలు మాట్లాడితే, ఆపరేషన్‌కే ఎసరు తేవచ్చే ఆందోళన.

థ్రిల్ కోసం బైక్ రైడింగ్‌చేసి ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

భోపాల్, ఏప్రిల్ 20: ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నాదమ్ములు ప్రాణాలు కోల్పోయారు. థ్రిల్ కోసం చేసిన బైక్ రైడింగ్ వారిని బలితీసుకున్నది. ఈ ఘటన మొత్తం సెల్‌ఫోన్ కెమెరాలో రికార్డు అయ్యింది. కొన్ని సెకన్లు ఉన్న ఆ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ దుర్ఘటన మధ్యప్రదేశ్‌లోని మోగంజ్ జిల్లాలో ఏప్రిల్ 14వ తేదీన జరిగింది. హై స్పీడ్‌లో జరిగిన యాక్సిడెంట్ ముగ్గురి ప్రాణాలు తీసుకున్నది. ముగ్గురు సోదరులు ఒక బైక్‌పై వెళ్తున్న దృశ్యాలను మరో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు షూట్ చేశారు. హైవేపై స్టంట్ చేస్తున్న సమయంలో ముగ్గురితో ఉన్న బైకర్ ఓవర్‌టేక్ చేస్తూ అదుపు తప్పాడు. ఆ ముగ్గురిలో ఓ వ్యక్తి వద్ద గన్ ఉన్నది. అతను గన్‌తో సంకేతాలు చేశాడు. అయితే ఓవర్‌టేక్ సమయంలో అనుకోకుండా ముందు ఓ లారీ కనిపించింది. ఇటుకలతో వెళ్తున్న ఆ లారీని ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న బైక్ ఢీకొన్నది. ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ముగ్గురు వ్యక్తులు ఒకే కుటుంబానికి చెందినట్లు తెలిసింది. రెండో బైక్ నడుపుతున్న వ్యక్తులు ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని వీడియో తీశారు.

మాజీ సిఎం జగన్ వైఖరి బాగోలేదు

- మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సిఎం జగన్ ప్రజాస్వామ్య విలువలు లేకుండా వ్యవహరిస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తన ధనదాహం, అధికార దాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని అన్నారు. జగన్ క్రిమినల్ రాజకీయాలని వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆలోచించుకోవాలని సూచించారు. పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. అలానే తాము మళ్లీ అధికారంలోకి వస్తే చంపేస్తాం, నరికేస్తాం అని అంటున్నారని అటువంటి హింసాత్మక ధోరణి కలిగిన వాళ్లు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే జగన్ మాత్రం అధికారంలోకి వస్తే వాటిని రాష్ట్రం నుంచి తరిమేస్తామని బెదిరిస్తున్నారని మంత్రి నిమ్మల మండిపడ్డారు. పాము తన గుడ్లును తానే చంపుకు తిన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహారం ఉందన్నారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం వారి స్వార్థాన్ని తెలుపుతోందని మండిపడ్డారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీయాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్సీపీకి చోటు లేకుండా చేయాలని మంత్రి నిమ్మల కోరారు. అదేవిధంగా నిత్యానందరెడ్డి, దస్తగిరి హత్యలతో వైఎస్సార్సీపీ వైఖరి ఏమిటో తెలుస్తోందని మండిపడ్డారు. తాడేపల్లితో ఉన్న అనుబంధం వల్లే కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేశారని ఇంక వైఎస్సార్సీపీ నేతలు డబ్బు కోసం దారుణంగా హత్యలు చేశారని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

తమిళనాడులో చంద్రబాబుకి శృంగ భంగం తప్పదు: సిపిఐ నారాయణ

తిరుపతి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమికి ప్రచారం చేస్తున్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శృంగభంగం తప్పదని సిపిఐ నారాయణ తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత అధికారంలో ఉన్నప్పుడు తమిళనాడు రాష్ట్రంలోని తెలుగు భాష బోధించే పాఠశాలను మూసేస్తామని అసెంబ్లీలో తీర్మానం తీసుకొచ్చినప్పుడు తమిళనాడులో నివసిస్తున్న తెలుగు ప్రజలు దీనిపై స్పందించాలని చంద్రబాబు నాయుడుని నేరుగా కలిసి విన్నవించుకున్నా పట్టించుకోని చంద్రబాబు ప్రస్తుతం మోదీని కాపాడేందుకు ఎన్‌డియే తరపున తెలుగు ప్రజల మధ్య ప్రచారానికెల్లడం విడ్డూరమని అన్నారు. ఆనాడు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, నేడు తెలుగు ప్రజల దగ్గరికి వెళ్లి ఓట్లు అడగడం సబబు కాదని ఎద్దేవా చేశారు. అప్పట్లో తెలుగు స్కూళ్ల మూసివేత పై తలీ నియోజకవర్గం ఎమ్మెల్యే రామచంద్రన్ గట్టిగా జయలలిత ప్రభుత్వంతో కొట్లాడి తీర్మానాన్ని వెనక్కి తీసుకునేలా చేశారని, ఆ విషయాన్ని ఏ ఒక్క తెలుగు ప్రజలు కూడా మర్చిపోయి ఉండరని నారాయణ తెలిపారు. చంద్రబాబు నాయుడు మోడీని ఎంత వెనకేసుకొచ్చినా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కూటమినే గెలుపొందుతుందని జోస్యం చెప్పారు. మొత్తానికి చంద్రబాబుకి తమిళనాడులో శృంగభంగం తప్పదని నారాయణ మరోసారి ఎద్దేవా చేశారు.

ప్రతీ జిల్లాలో ఐదు పశువసతి గృహాలు

- పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల వరకూ రుణ సదుపాయం
- పశువసతి కేంద్రానికి రూ.10 లక్షల అంచనా వ్యయం, అరెకరం స్థలం కేటాయింపు
- ప్రైవేట్ వడ్డీ రుణభారం నుండి పశుపోషకులకు విముక్తి
- పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులు పెంచే పశువుల కాపరులకు చేయూతను ఇచ్చేందుకు పశుకిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించి జిల్లాకు ఐదేసి చొప్పున నియోజకవర్గాల కేంద్రాలకు సమీపంలో పశువసతి గృహాలను నిర్మించనున్నట్లు అయన చెప్పారు. పశుకిసాన్ క్రెడిట్ కార్డు పొందడానికి రాష్ట్రం లోని స్వంత భూమి కవులు భూమి కలిగిన పశుపోషకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు అర్హులు. పశువుల సంఖ్యను బట్టి ఎలాంటి పూచీకత్తు లేకుండా గరిష్టంగా 3 లక్షల వరకూ రుణసదుపాయం బ్యాంకు నియమ నిబంధనలు అనుసరించి పశుపోషకులు పొందవచ్చునని అయన చెప్పారు. రుణసదుపాయం పొందగోరు పశుపోషకులు సమీప బ్యాంకు శాఖను సందర్శించి పశుకిసాన్ క్రెడిట్ కార్డు నమూనా దరఖాస్తు ఫారం పొందాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పత్రాలు, పశువుల వివరాలు, పాస్ పోర్టు ఫోటో, పశువైద్యాధికారి సర్టిఫికెట్ జత చేసి దరఖాస్తు సమర్పించవలసి ఉంటుందని ఆయన చెప్పారు. రుణ సదుపాయం పొందిన రైతులు పశువుల దాణా కొనుగోలు, మెరుగైన పశువుల యాజమాన్యం వంటివి అందించడానికి ఎక్కువ వీలు సమర్థత కలుగుతుందన్నారు. ఎటువంటి పూచీకత్తు లేకుండా 7శాతం వడ్డీతో ఋణం అందించడం జరుగుతుందన్నారు. సంవత్సరం లోపున ఋణం తిరిగి చెల్లిస్తే మూడు శాతం వడ్డీ రాయితీ పొందవచ్చునని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని పశుపోషకులు అందరూ అవగాహనా పెంచుకుని ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు పొందకుండా ప్రభుత్వం వారు అతి తక్కువ వడ్డీకి అందిస్తున్న పశుకిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పశువుల కొనుగోలు దాణా సౌకర్యం మెరుగైన పశుయజమాన్యం చేపట్టి ఆర్థిక స్వావలంబన పొందాలని జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తొలిమెట్టుగా నిలవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు ఈ సందర్భంగా కోరారు. పశువసతి గృహాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెవెన్యూ శాఖ ద్వారా కేటాయిస్తామన్నారు. నిర్మాణ బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహిస్తుందని చెప్పారు. పశువులకు వైద్య సేవలు అందించే బాధ్యత పశుసంవర్ధక శాఖ చేస్తుందని వసతి గృహాల రోజువారీ నిర్వహణను స్వయం సహాయక సంఘాలు చేపడతాయని అయన చెప్పారు. రాష్ట్రంలోని జంతు అభిమానులు, జంతు సంక్షేమ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ పథకం విజయవంతం కావడానికి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్క పశువసతి గృహంలో 20 నుండి 25 పెద్ద పశువులకు నివాస సౌకర్యం కల్పించనున్నారు. మిగులు స్థలంలో పశువుల మేత కొరకు గడ్డి సాగు పశువులకు త్రాగునీరు ఏర్పాటు చేస్తారని అయన చెప్పారు. ఒక్క వసతి గృహం నిర్మాణానికి రూ.10 లక్షలు అంచనా వ్యయం చేశామని అరెకరం స్థలం కేటాయింపు చేశామని చెప్పారు. తప్పిపోయిన పశువులు, పట్టుబడిన పశువులు, నిరాదరణ పశువులు, అనాథ పశువులు రద్దీగా ఉండే ప్రాంతాలలో తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందిని కలగజేయడం చేస్తున్నాయని చెప్పారు. వసతి గృహాల ద్వారా నిరాశ్రయ పశువులకు ఆశ్రయం పోషణ వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో నిర్ణీత లక్ష్యం మేరకు 2027 మార్చి 31వ తేదీ నాటికి పశువసతి గృహాల నిర్మాణాలు పూర్తి చేయాల్సిందిగా సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చామని అయన చెప్పారు. దేశంలో పశువుల వృద్ధి ద్వారా మెరుగైన ఆదాయం సాధించవచ్చున్నారు. అందులకు పశుసంవర్ధక శాఖ ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి రాయితీలు అందిస్తున్నదని ఆయన చెప్పారు. పశువుల కాపరులు, పాలేర్లు, పశువుల పోషకులు ఈ పథకాలను వినియోగించుకోవాలని అప్పుడు ఎంతో మేలు కలిగి పశువుల యాజమాన్యం తేలిక అవుతుందని సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు ఈ సందర్భంగా పశువుల కాపరులకు సూచనలు చేశారు.

సమస్యల పరిష్కారం వేగవంతం

- వినియోగదారులకు మెరుగైన సేవలు
- ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్

తిరుపతి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ సంస్థ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం డయల్ యువర్ సిఎండి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా పలువురు వినియోగదారులు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడంలో జాప్యాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సిఎండి మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని, దరఖాస్తుల సీనియారిటీ లిస్టును ఆయా సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. సీనియారిటీ ఆధారంగా సర్వీసులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం ద్వారా 55 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333కు కాల్ చేయడం, వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి), పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్‌డి), కె.గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి), కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్.పద్మ, కె. ఆదిశేషయ్య, ఎం.మురళి కుమార్, ఎన్.శోభా వాలెంటీనా, ఎం.ఉమాపతి, కె.సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు విజయన్, జగదీష్, చక్రపాణి, భాస్కర్ రెడ్డి, లత, పిఆర్ఓ తోట మధుసూదన పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కుట్రే

- పిసిసి అధ్యక్షురాలు షర్మిల

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కుట్రేనని ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. 2029 లోపు కులగణన, శాస్త్రీయ పునర్విభజన పూర్తి చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రంగులు మారుస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో ఆమె స్పందిస్తూ.. "2023లో పార్లమెంట్ ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే అమలు చేయకుండా, దానికి నియోజకవర్గాల పునర్విభజనతో లింకు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? మళ్లీ సవరణ బిల్లు తెచ్చి, ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని బీద ఏడుపులు ఎందుకు? రాజకీయ స్వలాభం కోసం విపక్షాలపై శాపనార్థాలు పెట్టడం దేనికి?" అని ప్రధానిని సూటిగా ప్రశ్నించారు. 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అసలు ద్రోహి ఆయనేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నారీశక్తి ముసుగులో డీలిమిటేషన్ బిల్లును తెరపైకి తెచ్చిన కపట సూత్రధారి మోడీ అన్నారు. ఇప్పుడు ప్రతిపక్షాలపై పెడబొబ్బలు పెడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆమె విమర్శించారు. ప్రధాని మోడీకి మహిళల ఆత్మగౌరవంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 'నారీ శక్తి వందన్ అధినియమ్2023' చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌తో ఎలాంటి సంబంధం లేకుండా ప్రస్తుతమున్న 543 పార్లమెంట్ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు పాటించాలని కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

మహిళా రిజర్వేషన్‌లో కేంద్రానికి మద్దతిచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు

20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా రిజర్వేషన్‌లో కేంద్రానికి మద్దతిచ్చిన చంద్రబాబుకు బిజెపి నేత, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ధన్యవాదాలు తెలిపారు. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి అన్యాయం జరగకుండా చంద్రబాబు మద్దతిచ్చారని, అన్ని రాష్ట్రాలకు సమానంగా 50 శాతం సీట్లు పెంచుతామని అన్నారు. మోదీ ప్రతిపాదనను అడ్డుకోవడం మహిళా, ఎస్సీ, ఎస్టీలకు ద్రోహం చేయడమేనని, మోడీపై ద్వేషంతో ఇండి కూటమి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతోందని లంకా దినకర్ అన్నారు. ఇండి కూటమి దక్షిణాది ప్రయోజనాలను దెబ్బతీస్తోందని, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని లంకా దినకర్ అన్నారు.

సిఎం చంద్రబాబు పేరున తిరుపతిలో ఆయుష్ హోమం



తిరుపతి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షుతో దేశప్రజలకు సేవచేసే భాగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ తెలుగుయువత ఆధ్వర్యంలో సోమవారం ఆయుష్ష హోమం చేపట్టారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.రామ్మోహన్ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుయువత భారీ కట్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విశ్వవిద్యాలయంలో రాజకీయ ఓనామాలు నేర్చుకుని ఈరోజు జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన నేతగా రాష్ట్రంలో ఉన్న వేలాదిమంది పేద ప్రజలకి పెద్దదిక్కుగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. రాజకీయ ఉద్దండుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని అంచలంచెలుగా ఎదిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయనకు దీర్ఘాయుష్షని ఇవ్వాలని ఆయుష్ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ ్మ, శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మబ్బు దేవనారాయణరెడ్డి, ఎస్వీయూ కల్చరల్ కో ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్ చౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, శ్రీధర్ వర్మ, ఆర్‌సి మునికృష్ణ, కంకణాల రజనీకాంత్ నాయుడు, కుమారమ్మ, అన్న అనిత, పత్తిపాటి వివేక్, నరేంద్ర బాబు నాయుడు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, ప్రధాన కార్యదర్శి అశోక్, యూనివర్సిటీ అధ్యక్షుడు బి వెంకటేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పేదలకు కేక్ పంచిపెట్టారు.

సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బృహత్తర బాధ్యత తీసుకున్నారు: డి.సిఎం పవన్

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బృహత్తర బాధ్యత తీసుకున్నారని, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి లక్ష్యాలను నిర్దేశించుకున్నారని పవన్ అన్నారు. ఈ మేరకు పవన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పెట్టుబడులకు చిరునామాతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తున్నారని కొనియాడారు. మంచి ప్రభుత్వం నినాదం నిజం చేసేలా ఎపి అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తోందన్న పవన్ చంద్రబాబుకు సంపూర్ణ ఆయురారోగ్యాలను అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. "ఎక్స్" వేదికగాను సిఎం చంద్రబాబుకు పవన్ పుట్టిన రోజు అభినందనలు తెలిపారు.

సిఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జగన్

సిఎం చంద్రబాబుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సిఎం జగన్మోహనరెడ్డి "ఎక్స్" సామాజిక మాధ్యమంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు తన ట్వీట్‌లో జగన్ ఆకాంక్షించారు.

చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షర్మిల

ముఖ్యమంత్రి చంద్రబాబుకు పిసిసి అధ్యక్షురాలు షర్మిల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఎక్స్" వేదికగా ఆమె చంద్రబాబుకు పుట్టిన రోజు విషెస్ తెలుపుతూ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని షర్మిల అన్నారు.

మావయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు: జూనియర్ ఎన్టీఆర్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రముఖ తెలుగు చలన చిత్ర కథానాయకుడు నందమూరి తారక రామారావు (జూనియర్) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు మావయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ జూనియర్ ఎన్టీఆర్ పోస్ట్ చేశారు. చంద్రబాబు నిండైన ఆరోగ్యం, సంతోషం, బలంతో ఉండాలన్న జూనియర్ ఎన్టీఆర్ (ప్రజాసేవలో అదే దార్శనికత, అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఎపి అభివృద్ధి, ఆత్మగౌరవంతో చంద్రబాబు నాయకత్వం కొనసాగాలని పేర్కొంటూ జూనియర్ ఎన్టీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

బిజెపి అధ్యక్షుడు మాధవ్ శుభాకాంక్షలు

సిఎం చంద్రబాబుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ క్షేత్రంలో అలుపెరుగని పోరాట యోధుడు చంద్రబాబు అని వికసిత భారత్ లక్ష్యంగా నవ్యాంధ్రను సిఎం తీర్చిదిద్దుతున్నారన్నారు. భగవంతుని ఆశీస్సులు చంద్రబాబుపై ఎల్లప్పుడూ ఉండాలని పివిఎన్ మాధవ్ అన్నారు.

మీ నాయకత్వంలో ఎపి మరింత పురోగతి సాధించాలి: బాలకృష్ణ

చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలుపుతూ నందమూరి బాలకృష్ణ ట్వీట్ చేశారు. దూరదృష్టి, అభివృద్ధి పట్ల అంకితభావం ఇవే మీ నాయకత్వానికి ప్రతీక అని కీర్తించారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నిరంతర కృషి ప్రతీ ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఎపిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు విజన్ దేశానికే ఆదర్శం అని బాలకృష్ణ అన్నారు. 'మీ నాయకత్వంలో ఎపి మరింత పురోగతి సాధించాలని కోరుకుంటున్నా, మీకు ఆయురారోగ్యాలు కలగాలని దేవుణ్ని మనసారా ప్రార్థిస్తున్నా' అంటూ నందమూరి బాలకృష్ణ ట్వీట్‌లో రాసుకొచ్చారు.

ఆత్మకూరులో అంబరాన్నంటిన సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఆత్మకూరు (నెల్లూరు), ఏప్రిల్ 20, ప్రభాతవార్త: ఆత్మకూరులో అమరావతి రాజధాని నిర్మాత, అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. మంత్రి ఆనం సారధ్యంలో సోమవారం ఆధ్యాత్మిక శోభతో సిఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం సిఎం నిండు నూరేళ్ళు ఆయురా రోగ్యాలతో చల్లగా ఉండాలని మంత్రి ఆనం సుమారు 3గంటల పాటు స్వయంగా పాల్గొని హోమ క్రతువు పూర్తిచేశారు. వేలాదిగా 'ఆనం' అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. అందరికి రుచికరమైన భోజనాలు అందించారు. ఎండవేడిమి దృష్ట్యా విరివిగా మజ్జిగ, జ్యూస్‌లు చల్లని తాగునీరు అందించారు. వేలాదిమందికి చీరలు పంపిణీ చేశారు. శ్రీశైలం, తిరుమల, అన్నవరం ప్రసాదాలను అందరికి ప్రత్యేకంగా తెప్పించి పంచి పెట్టారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా వాలంటీర్లు అన్ని గ్యాలరీల వద్ద చురుగ్గా సేవలు అందించారు. ఈ వేడుకలకు ఎంపి బీద మస్తాన్‌రావ్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు 76వ పుట్టిన రోజు సందర్భంగా

రాష్ట్ర మంతటా టిడిపి సంబరాలు

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సిఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టిడిపి శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టిడి జనార్దన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా అనంతపురంలో సంబరాలు అంబరాన్నంటాయి. టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెగా రక్తదాన శిబిరానికి వేలాదిగా టిడిపి అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాద్రి లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయంలో టిడిపి నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టిడిపి నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు.

చిత్తూరు జిల్లాలోని సిఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సీబీఎన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు చంద్రబాబు చిత్ర పటానికి మూడువందల బిందెల కృష్ణా జలాలతో మహిళలు అభిషేకం చేశారు. వంద ట్రాక్టర్లతో సిఎం చిత్రాలతో పల్లకీలతో ఊరేగింపు, భారీ బైక్, ఈ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు పేరుమీద నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు వెయ్యిమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాలుగు మండలాల్లో పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజనం పంపిణీ చేశారు. పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదానం, రక్తదాన శిబిరాలు, వృద్ధులు, వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. తణుకులో సిఎం జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఘనంగా నిర్వహించారు. మహిళలు చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. వ్యాపార ఉపాధి కల్పన కోసం 15 మందికి తోపుడు బండ్లు, 8 మందికి ఎగ్ కార్ట్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కాణిపాకం పుణ్యక్షేత్రంలో చైర్మన్ మణి నాయుడు, ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు, 44వ వార్డు ఇన్‌ఛార్జ్ కోయిలాడ వెంకటేష్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలో 500 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కాకినాడజిల్లా టిడిపి కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు రక్తదానం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఏలూరు టిడిపి జిల్లా కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కడప జిల్లా వ్యాప్తంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి నేతలు జిల్లాలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. కృష్ణా జిల్లాలో హనుమాన్ జంక్షన్‌లో ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమంలో విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. హ్యాండీక్యాప్డ్‌లతో కలిసి చలసాని ఆంజనేయులు కేక్ కట్ చేశారు. ఆపై చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు.

యలమర్రులో ఘనంగా దేవతామూర్తుల ప్రతిష్టాపన, కుంభాభిషేక మహోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామేశ్వర స్వామివారి దేవాలయంలో దేవతామూర్తుల ప్రతిష్టాపన మహోత్సవం, కుంభాభిషేక కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 11.02 నిమిషాలకు శుభ ముహూర్తంలో ఆగమ శాస్త్రం ప్రకారం హోమాలు, యజ్ఞాలు, మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార రాజా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంతో, సుఖశాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఆలయాల అభివృద్ధి, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, శాంతిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యలమర్రు గ్రామంతో పాటు సమీప ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణ తో మారుమోగి భక్తి వాతావరణాన్ని పెంపొందించిందన్నారు. గ్రామ దేవస్థాన నిర్వహణ కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణ పనులను దాదాపు రూ. 50 లక్షల వ్యయంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి సుమారు రూ. 13 లక్షల ఆర్థిక సహాయం అందిందని, అలాగే గ్రామ ప్రజలు, దాతల సహకారంతో ఈ కార్యక్రమం సాధ్యమైందని పేర్కొన్నారు.

కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణానికి అంకురార్పణ

భూమి పూజ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

రూ. 3.70 కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం

ముక్తీశ్వరుని సన్నిధిలో మంత్రులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ముఖ్యమంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: దక్షిణ కాశీగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయం నూతన శోభను సంతరించు కోనుంది. ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేటాయించిన రూ. 198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునర్ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. వీటితో పాటు భక్తుల సౌకర్యార్థం రూ. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బస్టాండ్ పనులకు కూడా ఆయన భూమిపూజ చేశారు.

భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం..

కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని మహా రుద్రా భిషేకం నిర్వహిం చారు. అనంతరం శుభా నంద దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎంకు వేదా శీర్వచనం అందించగా, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమీషనర్ హనుమంతరావు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక పర్యాటక రంగంలో కాళేశ్వరానికి పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్, ఎంపీలు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కెసిఆర్ క్షమాపణ చెప్పాల్సిందే

ఉచిత బస్సు ప్రయాణంపై విమర్శలు సరికాదు

గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకాన్ని పనికిమాలినదిగా అభివర్ణించడం దొరతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. వెంటనే ఆ వ్యాఖ్య లను కెసిఆర్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. నిజంగా ఈ పథకం పనికిరాదని భావిస్తే, దాన్ని రద్దు చేస్తామని చెప్పే ధైర్యం ఉందా అని కెసిఆర్‌ను ప్రశ్నించారు. ఈ ఉచిత బస్సు పథకం ద్వారా లక్షలాది మహిళలు ప్రతీ రోజు ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుంటూ, ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సేవలను సులభంగా పొందుతున్నారని ఆమె వివరించారు. ఇప్పటివరకు సుమారు రూ.10 వేల కోట్ల మేర మహిళలకు ప్రయాణ వ్యయ భారం తగ్గిందని తెలిపారు. ఇది కేవలం పథకం మాత్రమే కాదని, మహిళల ఆర్థిక స్వావలంబనకు, సామాజిక స్వేచ్ఛకు దారితీసే కీలక అడుగు అని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ఈ పథకాన్ని చూసి ఓర్వలేకనే తక్కువ చేసి చూపించే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు బయటకు రావడం, తమ పనులు స్వయంగా చేసుకోవడం ఇష్టపడని దొరతనపు ఆలోచనల వల్లే కెసిఆర్ నోట ఈ తరహా వ్యాఖ్యలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల మనోభావాలను దెబ్బతీసినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బసవేశ్వరుని బోధనలను అనుసరించాలి: కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20: భారత సామాజిక న్యాయ దార్శనికుడు, మానవతావాది, బసవేశ్వరుని జయంతి సందర్భంగా, వారు దేశానికి అందించిన మార్గదర్శకత్వం, సామాజిక కృషిని, మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. కులం, వర్ణం, లింగం రూపంలో దేశంలో కొనసాగుతున్న వివక్షాపూరిత, అమానవీయ మానవ సంబంధాలు రద్దుకావాలని, సమానత్వ భావన ఫరిడవిల్లాలని, పోరాడిన మానవతా వాది, సంఘ సంస్కర్త బసవేశ్వరుడు అని కేసీఆర్ కొనియాడారు. తన సాహిత్యం ద్వారా, సమాజంలో అవగాహన, సంస్కరణలకు బాటలు వేసి,. సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు గౌరవం అనే మహత్తర సూత్రాలను ప్రతిపాదించి., ఎనిమిది దశాబ్దాల క్రితమే అమలుచేసిన వారి దార్శనిక కార్యాచరణ, నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నదని కేసీఆర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుడి బోధనలను అనుసరించి, సమానత్వం, మానవతా విలువలను కాపాడే దిశగా కృషి చేయాలని కేసీఆర్ కోరుకున్నారు.

సినీనటుడు ప్రకాష్‌రాజ్‌పై పంజాగుట్ట పిఎస్‌లో ఫిర్యాదు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఏప్రిల్ 20, ప్రభాతవార్త: భారత పురాణ ఇతిహాసాలను కించపరిచే విధంగా శ్రీరాముడిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన నటుడు ప్రకాష్ రాజ్ పై సినీ నటీ కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నటుడు ప్రకాష్‌రాజ్‌పై కఠినచర్యలు తీసుకో వా లంటూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు అందించిన ఫిర్యాదు కాపీలో పేర్కొన్నారు.

హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీహబ్‌గా తీర్చిదిద్దిన నేత చంద్రబాబు

బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం తన 76వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దింది చంద్రబాబేనని ఆయన కొనియాడారు. "1990లలోనే చంద్రబాబు స్పష్టమైన విజన్‌తో పనిచేశారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్లను ప్రణాళికాబద్ధంగా విస్తరించి, తెలుగు యువతను ప్రపంచ ఐటీ రంగానికి పరిచయం చేశారు' అని అరవింద్ పోస్ట్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాలను ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి, లక్షలాది ఉద్యోగాలకు మార్గం సుగమం చేశారని తన పోస్టులో అరవింద్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వ పటిమ, దార్శనికత వల్లే హైదరాబాద్ నేడు ఈ స్థాయిలో ఉందని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఫిక్సింగ్ పాలిటిక్స్

బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్

హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి పరస్పర అవగాహనతో రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒకేరోజు జిల్లాల్లో పోటాపోటీగా భారీ సభలు నిర్వహించడం యాదృచ్ఛికం కాదని, ఇది ముందే రాసుకున్న స్క్రిప్ట్ అని విమర్శించారు. ఉత్తర తెలంగాణలో బిజెపి బలంగా ఎదుగుతుండటాన్ని జీర్ణించుకోలేక, ఆ ప్రభంజనాన్ని అడ్డుకోవడానికే ఈ ఇద్దరు నేతలు ఒక్కటయ్యారని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ తీరుపై సుభాష్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి పదవి పోయి 26 నెలలైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా, ప్రతిపక్ష నేతగా కనీసం అసెంబ్లీకి కూడా సరిగ్గా రావడం లేదని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై గళమెత్తకుండా, కేవలం పార్టీ ప్రయోజనాల కోసం ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతుంటే వారిని పట్టించుకోకుండా, జగిత్యాల పర్యటన పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ స్థాయి సౌకర్యాలు, కోట్ల రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్న కెసిఆర్ ప్రజాసమస్యలను విస్మరించి కేవలం సంతకాలు పెట్టడానికే నామమాత్రంగా అడపాదడపా అసెంబ్లీకి వస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పినట్లు సిబిఐ విచారణకు పూర్తిస్థాయిలో అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో పొలిటికల్ టూరిజం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఒక్కో పర్యటనకు రూ. 25 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని, ఆ డబ్బు రైతులకు ఇస్తే మేలు జరిగేదని సూచించారు.

ఎస్సీ సంక్షేమ బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ భేటీ ఖరారు

ఆరేళ్ల తర్వాత 28న సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: సాంఘిక (ఎస్సీ) సంక్షేమ శాఖలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి అత్యున్నత నిర్ణాయక మండలి అయిన బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ (బీజీసీ) భేటీ కావాలని నిర్ణయించింది. ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్స్, కోర్టు కేసులు, ప్రమోషన్లు, రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చు, అవి వినియోగం జరుగుతున్న తీరుతెన్నులు, వివిధ పథకాల అమలవుతున్న విధానం, వాటి పనితీరుపై చర్చించి గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోనుంది. కాగా దాదాపు ఆరేళ్ల తర్వాత ఈ నెల 28 తేదీన బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్‌ను నిర్వహిచేందుకు తెలంగాణ సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ బోర్డ్ ఆఫ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో చివరిసారిగా 2020 సంవత్సరంలో జరిగింది. సుదీర్ఘ విరామం తర్వాత ఇప్పుడు మళ్లీ గర్నింగ్ కౌన్సిల్ తిరిగి భేటీ జరుగుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశానికి ముందుగా దీనికి సంబంధించి ఈ నెల 21న సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ సమావేశంలో చర్చించాల్సిన ప్రధాన అంశాలు, ఎజెండాపై అధికారులు ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు.

బిఆర్ఎస్‌లో ముసలం మొదలైంది

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

విభేదాల వల్లే హరీశ్ ఢిల్లీ యాత్ర: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: బిఆర్ఎస్‌లోకి జీవన్‌రెడ్డి రాకతో ముసలం మొదలైందని అందువల్లే మాజీ మంత్రి హరీశ్‌రావు జగిత్యాల సభకు ముఖం చాటేసి ఢిల్లీ టూర్‌కు వెళ్ళాడని ఎస్‌సి, ఎస్టీ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్, ట్రాన్స్‌జెండర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. సిఎల్‌పిలో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ యేడాది తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్‌రావు జగిత్యాలకు రాకుండా ఢిల్లీ ఎందుకు వెళ్లాడని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌లో ముసలం మొదలైందని కెసిఆర్ కుటుంబంలో వర్గ పోరు జరుగుతోందని ఆయన చెప్పారు. కవిత మొదటి నుంచి హరీశ్‌రావు గురించి చెపుతూనే ఉంది. చివరకు ఆమెనే పార్టీ వదిలిపెట్టిపోయిందనీ అన్నారు.

హరీశ్‌రావు ఇప్పుడు ఎందుకు ఢిల్లీ కి పోయాడో తెలంగాణ ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. హరీశ్‌రావు ఢిల్లీలో ఏ పార్టీని సంప్రదిస్తున్నాడున్న విషయాలు బయటకు వస్తాయనీ ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రెండు గా చీలిపోయే అవకాశం కనిపిస్తోందనీ అక్రమ డబ్బుతో జగిత్యాలతో జనసమీకరణ చేస్తున్నారనీ ఆరోపించారు. జీవన్‌రెడ్డి భుజంపై తుపాకీ పెట్టి ప్రభుత్వాన్ని తిట్టాలని చూస్తున్నారనీ ఆవేదన చెందారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కుట్ర, అక్కసు, కుతంత్రం ఎందుకు? ముఖ్యమంత్రి సీటు అంటే గౌరవం లేకుండా అహంతో కెటిఆర్ మాట్లాడుతున్నాడనీ విమర్శించారు.

జీవన్‌రెడ్డి చేరికతో బిఆర్ఎస్‌లో చీలిక : ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

జీవన్‌రెడ్డి చేరిక బిఆర్ఎస్ చీలికకు కారణం అవుతున్నట్లు కనిపిస్తోందనీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి చేరికను హరీశ్‌రావు వ్యతిరేకిస్తున్నాడనీ ఆయన వ్యాఖ్యానించారు. కెటిఆర్ బతిమాలుకుని జీవన్ రెడ్డి దగ్గరకు హరీశ్‌రావు జగిత్యాలకు తీసుకెళ్లాడని అన్నారు. కెసిఆర్ ఫాంహౌస్‌కు జీవన్‌రెడ్డి వచ్చినప్పుడు హరీశ్‌రావు వెళ్లలేదని గుర్తుచేశారు. హరీశ్‌రావునే పార్టీ నుంచి బయటకు వెళ్లే పరిస్థితి జీవన్‌రెడ్డి చేరిక వల్ల జరుగు తోందనీ చెప్పారు. బిజెపి నేతలతో కలిసేందుకు హరీష్ రావు రహస్యంగా ఢిల్లీ వెళ్లారనే అనుమానా లున్నాయనీ అన్నారు.

హరీశ్‌రావు అలక వెనుక కారణాలు ఏమిటనీ అద్దంకి అడిగారు. పార్టీలో చీలికకు హరీశ్‌రావు ప్రయత్నం చేస్తున్నాడనీ అందుకే ఢిల్లీ వెళ్లాడనే అనుమానాలు న్నాయన్నారు. జీవన్‌రెడ్డిని ఐరన్‌లెగ్‌గా బిఆర్ఎస్ కార్యకర్తలు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. యేడాది తర్వాత బయ టకు వచ్చి కెసిఆర్ జగిత్యాల సభకు వెళ్తుంటే ఆ సభకు హరీశ్‌రావు ఎందుకు వెళ్లడంలేదు.. హరీశ్‌రావును టార్గెట్ చేసుకుని విమర్శలుచేసి కవిత పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిందన్నారు.

మునిగిపోయే పడవ బిఆర్ఎస్

ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీమునిగిపోయే పడవ హరీశ్‌రావు ఢిల్లీ పయనంతో ఆ పార్టీభవిష్యత్ అధంకారంలోకి నెట్టి వేయబడిందని భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌లో మీడియాతో సోమవారం మాట్లాడుతూ జీవన్‌రెడ్డి పార్టీలో చేరడం బిఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదు. దీనితో పార్టీలో ముసలం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డిని ఎప్పుడూ హరీశ్‌రావు పార్టీలోకి ఆహ్వానించలేదని కెటిఆర్ జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్లినప్పుడు హరీశ్‌రావు వెళ్లలేదనీ అన్నారు. రెండోసారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కెటిఆర్ హరీశ్‌రావు ఇంటికి వెళ్లి బతిమిలాడి తీసుకువెళ్లారని చెప్పారు. కెసిఆర్ ఇంటికి జీవన్‌రెడ్డి వచ్చినప్పుడు హరీశ్‌రావు వెళ్ళలేదనీ ఆయన అన్నారు. కవిత బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకుంటుందనీ వివరిచారు. హరీశ్‌రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందనీ ఆయన వివరించారు. హరీశ్‌రావు భవిష్యత్ ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసు. కెసిఆర్ సంవత్సరంలో ఒక రోజు పండుగకు బయటకు వస్తున్నారనీ ఎద్దేవా చేశారు. జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టం ఎక్కువ అని బిఆర్ఎస్ అభిమానులు అభిప్రాయపడుతున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ళ కార్యకర్తలకే ఇష్టం లేదనీ తెలిపారు. జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మాట్లాడారు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందనీ ఆయన ఏకరువుపెట్టారు. బిఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే విఐపిగా చూస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసనీ ఆయన అన్నారు. జీవన్‌రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీన పడింది అని చెప్పే ప్రయ త్నం బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు.

సెన్సెస్ శిక్షణా తరగతుల సమయం మార్చాలి

ఉపాధ్యాయ సంఘాలు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: సెన్సస్ శిక్షణా తరగతుల సమయం మార్చాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న ఎండ తీవ్రత నేపథ్యంలో సెన్సస్ శిక్షణా తరగతుల సమయం మార్చాలని సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న అధిక వేడిమి దృష్ట్యా సెన్సస్ ట్రైనింగ్ క్లాసులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించాలని తెలంగాణ సెన్సస్ డైరెక్టర్ భారతి హులికేరిని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి కలిసి వినతిపత్రం అందజేశారు. వేసవి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల పైబడి ఉంటున్నందున ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు కూర్చోవటం ఇబ్బందిగా ఉంటుందని, అధిక వేడిమి వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల నుండి అభ్యర్థనలు వస్తున్నాయని వివరించారు. డైరెక్టర్ గారు సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ సమయం ఏదైనా శిక్షణ సంపూర్ణంగా జరగాలని, సరైన గణాంకాల సేకరణకు శిక్షణ తప్పనిసరి అన్నారు. వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్లకు పంపిస్తామని, వారు స్థానికంగా ఉన్న పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటారని చెప్పారని యుటిఎఫ్ నేతలు తెలిపారు.

సెన్సస్ శిక్షణ తరగతులను ఉదయం వేళల్లో నిర్వహించాలి: ఎస్టీయు టియస్

రాష్ట్రంలో తీవ్రమైన ఎండలు, వడగాలుల కాంఇంగా సెన్సస్ శిక్షణ తరగతులు రోజంతా కాకుండా ఉదయం వేళల్లో నిర్వహించాలని జనగణన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ భారతి హులికెరిని ఎస్టీయూ టియస్ సంఘం కోరింది. ఈ మేరకు సోమవారం సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. సదానందం గౌడ్, జుట్టు గజేందర్‌లు వినతిపత్రం అందజేశారు. మొదటి దశ గృహాల జాబితా, గృహ గణన కింద ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులకు నాలుగు దశల్లో శిక్షణ కార్యక్రమం ఈ నెల 18 నుండి మే 5 వరకు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఎండలు వడగాలుల పరిస్థితులు నెలకొని, ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు మించి నమోదవుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో, రోజంతా సాగే శిక్షణా తరగతుల్లో పాల్గొనే ఉపాధ్యాయుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని వివరించారు. కాబట్టి సెన్సస్ శిక్షణా తరగతుల వేళలను మార్చాలని కోరారు.

మంగోలియాలో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన డిఎస్‌పి నిఖత్‌జరీన్‌ను అభినందిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి. చిత్రంలో అదనపు డిజి మహేష్‌భగవత్, ఐజి గజారావు భూపాల్ తదితరులు

మహిళా బాక్సర్ నిఖత్ జరీన్‌కు డిజిపి అభినందన

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మంగోలియాలోని ఉలాన్‌బాటర్‌లో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన డిఎస్‌పి నిఖత్ జరీన్‌ను డిజిపి శివధర్ రెడ్డి సోమవారం నాడు తన కార్యాలయంలో అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో నిఖత్ జరీన్ రాణిస్తున్న తీరు అద్భుతంగా వుందని, ఇది పోలీసు శాఖకు ఎంతో కీర్తిని తెచ్చి పెడుతుందని డిజిపి కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరింత ఎత్తుకు ఎదిగి మరి న్ని పతకాలు అందుకోవాలని డిజిపి ఆకాంక్షించారు. కాగా ఉత్తర్‌ఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగిన పోలీసు వాటర్ స్పోర్ట్స్ క్లస్టర్ పోటీలలో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులు రామకృష్ణ, కానిస్టేబుల్ రాజులను కూడా డిజిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, పోలీసు క్రీడలు, సంక్షేమ విభాగం ఐజి గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల ఆత్మహత్యలు

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రభుత్వ అలసత్వం వల్ల విద్యావ్యవస్థ కుదేలవుతోందని విమర్శించారు. విద్యార్థి ప్రణీత్ ఆత్మహత్యపై దిగ్భ్రాంతి: నగర శివారులోని శ్రీ ఇందు ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న ప్రణీత్ అనే విద్యార్థి, కాలేజీ యాజమాన్యం ఫీజుల కోసం ఒత్తిడి చేయడంతో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. గత 30 నెలల కాంగ్రెస్ పాలనలో బడ్జెట్ విడుదల చేయక పోవడంతో సుమారు 18 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఇప్పటివరకు ఎనిమిది మంది విద్యార్థులు బలికావడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ఫీజులు చెల్లించలేదన్న సాకుతో యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికేట్లను ఇవ్వడం లేదని, దీనివల్ల ఉద్యోగ అవకాశాలు కోల్పోవడమే కాకుండా, విదేశీ విద్యకు వెళ్లే విద్యార్థులు సైతం తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల్లో 42 శాతం కోటా అమలు చేయకపోవడం, సమాచార కమిషనర్లుగా బీసీలకు అవకాశం కల్పించకపోవడం వంటి చర్యలతో ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మంత్రులు, ఎమ్మెల్యేలు మౌనం వీడాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలీసుల అదుపులోని నిందితుడు మృతి

అనుమానాలకు తావిస్తున్న ఘటన

మార్చురీలో ఉన్న సైదాచారి మృతదేహాన్ని పరిశీలించిన కోదాడ జడ్జి, ఆర్డీఓ, సూపరింటెండెంట్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త: సూర్యాపేట పట్టణంలో వృద్ధురాలు ఇరుగు పాపమ్మ (85) హత్య, నగల దోపిడీ కేసులో నిందితునిగా గుర్తించిన పోలీసులు, సైదాచారిని అదుపులోకి సూర్యాపేటకు తరలిస్తున్న క్రమంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పలు సందేహాలకు దారితీస్తోంది. నిందితుడు సైదాచారి సూర్యాపేట పట్టణంలో తన తల్లితో కలిసి చాలాకాలంగా నివాసం ఉంటూ, వృత్తిరీత్యా సెంట్రింగ్ పనులు చేసేవాడు అని తెలిసింది. గత శనివారం జరిగిన ఈ ఘటనలో, సైదాచారి వృద్ధురాలితో పరిచయం పెంచుకుని సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు దోచుకుని, వాటిని మిర్యాలగూడలోని ఓ ఫైనాన్స్ సంస్థలో కుదువ పెట్టి అనంతరం ఏపీలోని గాయాలగూడెంకు పరారైనట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు అతడిని గాయాలగూడెంలో అదుపులోకి తీసుకుని సూర్యాపేటకు తరలిస్తుండగా, సోమవారం అర్ధరాత్రి 1:00 గంటల సమయంలో కోదాడ సమీపంలో అస్వస్థతకు గురికాగా వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే సైదాచారి మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు లు గోప్యంగా ఉంచడం, శవపరీక్ష గదిని పోలీసులు తమ నియంత్రణలో ఉంచి మీడియాను అనుమతించకపోవడం వంటి పరిణా మాలు అనుమానాలకు తావిస్తున్నాయి. మృత దేహాన్ని సోమవారం సాయంత్రం కోదాడ జడ్జి, ఆర్డీఓ సూర్యనారాయణ, ఆసు పత్రి సూపరిం టెండెంట్ దశరథ నాయక్ పరిశీలిం చారు. ఆసుపత్రి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, కుటుంబ సభ్యులు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, పలువురు కానిస్టేబుళ్లతో భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా మృతదేహాన్ని ఫోరెన్సిక్ ప్రొఫెసర్ల పోస్టుమార్టం చేయాల్సి ఉన్నందున హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వైద్యశాల సూపరింటెండెంట్ తెలిపారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ కె. నరసింహ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హత్య కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిసర ప్రాంతాల సీసీ కెమెరాలను విశ్లేషించి నిందితుడిని గుర్తించామని తెలిపారు. అతని కదలికలను అనుసరించి మిర్యాలగూడ, అనంతరం ఏలూరు పక్కన గాయాలగూడెంకు వెళ్లినట్లు నిర్ధారించామని చెప్పారు. ఆదివారం పోలీసులు అక్కడికి చేరుకుని మృతుడు చిన్న కుమారుడు సమక్షంలోనే సైదాచారి నేరాన్ని ఒప్పుకున్నట్లు వెల్లడించారు. దోచుకున్న బంగారాన్ని తన బామ్మర్ది ఆనంద్ సహాయంతో మిర్యాలగూడ లోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ కంపెనీలో కుదువ పెట్టినట్లు తెలిపాడు. అనంతరం విచారణ నిమిత్తం సూర్యాపేటకు తరలిస్తుండగా కోదాడ వద్ద అస్వస్థతకు గురికాగా ఆసుపత్రికి తరలించేలోపు సైదాచారి మృతి చెందినట్లు ఎస్పీ పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

పోలీసు కస్టడీ నుంచి పారిపోయేందుకు

రిమాండ్ ఖైదీల యత్నం

సైదాబాద్ చౌరస్తాలో హైడ్రామా

వెంటాడి పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: బోయిన్‌పల్లి పరిధిలో జరిగిన మోటార్ సైకిల్ చోరీ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న ముగ్గురు దొంగలను విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టుకు తీసుకువచ్చి తిరిగి జైలుకు తరలిస్తుండగా పోలీసు ఎస్కార్టు నుంచి ఇద్దరు తప్పించుకునేం దుకు యత్నించారు. అయితే ఎస్కార్ట్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు పారిపోయేందుకు యత్నించిన ఇద్దరు నేరగాళ్లను రోడ్డుపై వెంటాడి పట్టుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం సైదాబాద్ చౌరస్తా వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన సాధుల నరేష్ (24) పటాన్‌చెరువులో వుంటూ బ్లింక్ సంస్థలో ఉద్యోగం చేస్తూ దొంగతనాలు కూడా చేస్తున్నాడు. ఇతని మిత్రులు ఖానాపూర్‌కు చెంది న నిరుద్యోగులు భుక్య వంశీ (23), మల్లీం వంశీ (23)లతో కలిసి నేరాలు చేయసాగాడు. ముగ్గురు కలిసి ఇప్పటి వరకు మెట్‌పల్లిలో రెండేళ్ల క్రితం ఒక బైక్ చోరీ చేయగా ఆ తరువాత అమీన్‌పూర్‌లో మరో చోరీ కేసులో అరెస్టయ్యారు. తాజాగా ఈ నెల 12వ తేదీన బోయిన్‌పల్లిలో ఒక బైక్ చోరీ తో పాటు స్నాచింగ్ కేసులో అరెస్టయ్యారు. ముగ్గురిని అదే రోజున రిమాండుకు తరలించారు. కాగా వీరిని విచారణ నిమిత్తం సోమవారం నాంపల్లి కోర్టుకు బోయిన్‌పల్లి పోలీసులు తీసుకువచ్చారు. విచారణ తరువాత కోర్టు ఆదేశాల మేరకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలిస్తుండగా ఐదు గంటల ప్రాంతంలో సైదాబాద్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. ఈ సమయంలో ముగ్గురు నిందితుల్లో నరేష్ మల్లీం వంశీలు పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకునే క్రమంలో వాహనం నుంచి దూకి పారిపోసాగారు. ఈ సమయంలో ఎస్కార్టు పోలీసులు మొదట వంశీని రోడ్డుపై వెంటాడి పట్టుకు న్నారు. నరేష్ మరికొంత దూరం పారిపోగా అతన్ని స్థానిక పోలీసుల సహ కారంతో ఎస్కార్టు పోలీసులు పట్టుకున్నారు. పోలీసు కస్టడీ నుంచి పారిపో యేందుకు యత్నించిన ఇద్దరిపై డబీర్‌పురా పోలీసుస్టేషన్‌లో ఎస్కార్టు పోలీసులు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేశారు. వీరిద్దరు నిం దితులను డబీర్‌పురా పోలీసు స్టేషన్‌లో విచారణ నిమిత్తం వుంచగా వీరితో పాటున్న మరో నిందితుడు భుక్యావంశీని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

'ఇండి' కూటమి నిర్వాకంతో నష్టపోయిన దక్షిణాది

>> సౌత్ నుంచి పోటీచేస్తున్న అమ్మన్ కే.అర్జున్,సింగనల్లూర్ నుంచి పోటీ చేస్తున్న కేఆర్ జయరామన్, కౌండంపాలాయం నుంచి పోటీ చేస్తున్న అరుణ్ కుమార్, సూలూర్ నుంచి పోటీ చేస్తున్న కందస్వామి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. తమిళనాడుతో ఏపీకి, ఎన్టీఆర్‌కు, తనకు ఉన్న అనుబంధాన్ని సమావేశంలో వివరించారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీరిచ్చామన్నారు. నదుల అనుసంధానం జరిగితే... గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవొచ్చని సీఎం చంద్రబాబు చెప్పారు. నదుల అనుసంధానానికి ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి జరుగుతోందని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండి కూటమి భాగస్వామ్య పక్షాలు తప్పు చేశాయన్నారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లుతో దక్షి ణాది రాష్ట్రాలకు మేలు జరిగేదని చెప్పారు. డీఎంకే సహా ఇండి కూటమి తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షి ణాది రాష్ట్రాలకు తీవ్రనష్టం కలిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవే దన వ్యక్తం చేశారు. ఆ తర్వాత మీడియా సమావేశంలోనూ వివిధ అంశాలపై స్పందించారు.

మనమంతా ద్రవిడులం: తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వేర్వేరు రాష్ట్రాలు అయినా... మూలాలు ఒకటేనని... అందరదీ ద్రవిడ సంస్కృతేనని సీఎం చంద్రబాబు అన్నారు. పాండ్యులు, చోళులు పాలించిన నేల తమిళనాడు, అత్యంత ప్రాచీన భాష తమిళం అని చెప్పారు. "తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరు. కోయంబత్తూరు అత్యంత ప్రముఖ వాణిజ్య, పారిశ్రామిక కేంద్రం. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయరహస్యం. ఏ రంగంలోనైనా తమిళ సోదరులు విజయం సాధిస్తారు. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లవర్, సీవీ రామన్, అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎంతో మంది ప్రముఖులు ఈ గడ్డ నుంచే వచ్చారు. ఇక్కడ ఉన్నంత సుందరమైన పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఇంకెక్కడా లేవు. రామేశ్వరం, తంజావూరు, అరుణాచలం లాంటి దివ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడానికి కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీనే ఏర్పాటు చేశాం. తమిళనాడుతో తెలుగు వారికి మంచి సంబంధాలే కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ ఎంజీఆర్ మధ్య మంచి స్నేహం ఉంది. నా వివాహం కూడా చెన్నైలోనే అయ్యింది అని చంద్రబాబు అన్నారు.

కీలక బిల్లులను అడ్డుకుని డీఎంకే తప్పు చేసింది: అన్నాడీఎంకే అంటే గుర్తు వచ్చేది జయలలితే. మళ్లీ గెలిచేది ఏఐఏడీఎంకే బీజేపీ కూటమే. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు ఇవ్వాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. కానీ డీఎంకే, టీఎంసీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని డీఎంకే మహిళలకు ద్రోహం చేసింది. మహిళల ప్రాతినిధ్యం కోసం అదనంగా సీట్లు పెంచే ప్రయత్నం జరిగింది. మహిళలకు సీట్లు పెరిగితే ఇండి కూటమికి ఎందుకు అడ్డుకుందోననేది ప్రజలంతా ఆలోచించాలి. మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు వ్యతిరేకించిందో డీఎంకే సమాధానం చెప్పాలి. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చాలా కాలంగా నాలాంటి వ్యక్తులు పోరాడుతున్నారు. 2029 ఎన్నికలకే ఈ రిజర్వేషన్ అమలు కావాలని ప్రధాని మోదీ భావించారు. గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. దేవెగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ వ్యతిరేకించింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించటం అనేది దేశానికి ఓ ప్రగతిశీల విధానం. దీనిని అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ మహిళా సాధికారితను అడ్డుకుంది. ఇండి కూటమి పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలని బాబు అన్నారు.

తమిళ పదాలతో సీఎం చంద్రబాబు ప్రసంగం: కోయంబత్తూరులో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో మధ్య మధ్యలో తమిళ పదాలను ఉపయోగించారు. తమిళంలో కొన్ని పదాలు వాడారు. అనైవరుక్కుం వణక్కం..ఎన్ అన్బాన తమిళ్ నాడు మక్కళే, ఉంగళుడన్ ఎన్ పిరందనాళ్లిల్ ఇంగే ఇరుప్పదు రొంబవే సంతోషం.(అందరికీ నమస్కారం.. నా ప్రియమైన తమిళనాడు ప్రజలారా, నా పుట్టినరోజు రోజున మీతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది.) అంటూ తన పుట్టినరోజున తమిళనాడుకు రావడం సంతోషంగా ఉందంటూ తమిళ భాషలో చెప్పారు. అలాగే మున్నేట్రం వేణ్డుమా.. వేలై వాయుప్పు గళ్ వేణ్డుమా..అప్పడియానాల్ మధ్యతిల్ మోదీజీ ఇరుక్క వేణ్డుం.. మానిలతిల్ అమ్మ ఆట్చివర వేణ్డుం. ఇదుక్కు విదీతి కూట్టణియై వెట్రి పెర చేయ్యుంగల్..(మీకు అభివృద్ధి కావాలా.. ఉద్యోగ అవకాశాలు కావాలా? అలా అయితే కేంద్రంలో మోదీజీ ఉండాలి. రాష్ట్రంలో అమ్మ జయలలిత పాలన రావాలి. అందుకోసం విదీతి కూటమికి విజయం చేకూర్చండి.) అంటూ జయలలితను గుర్తు చేస్తూ తమిళ భాషలో ప్రసంగించారు. గతంలో వివిధ సందర్భాల్లో చంద్రబాబు తమిళనాడులో ప్రచారం చేసినా... ఈ స్థాయిలో తమిళంలో కామెంట్లు ఎప్పుడూ చేయలేదు. కానీ ఈసారి తమిళ భాషలో కొన్ని వ్యాఖ్యలు చేసి తమిళ ప్రజలను సీఎం చంద్రబాబు ఆకట్టుకున్నారు.

సోమవారంసతీమణి భువనేశ్వరితో కలిసి కేక్ కట్ చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకులు

విజయవాడ, ఏప్రిల్ 20, ప్రభాత వార్తప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరితో తన కలిసి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి నివాసంలోనే కేక్ కట్ చేశారు. 'ఎక్స్' సామాజిక మాధ్యమం వేడుకగా సీఎం చంద్రబాబు స్వయంగా ఈ విషయం వెల్లడించారు. 'జీవితంలో మరో ఏడాది పూర్తవుతున్న సందర్భంలో నా ప్రయాణం గుర్తుచేసుకుంటున్నానని' సీఎం వ్యాఖ్యానించారు. ఎప్పటికీ అండగా నిలిచే జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం గుర్తు చేసుకున్నానని, ఆమె సహకారం, ఆప్యాయత వల్లే ఈ జీవితం మరింత అర్థవంతంగా మారుతోందని సీఎం అన్నారు.

స్ఫూర్తిదాయక నాయకులైన మిమ్మల్ని 'నాన్న"గా పిలిచే అదృష్టం నాకే దక్కింది: లోకేష్

విజయవాడ.ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి: సీఎం చంద్రబాబు నాయుడుకి మానవ వనరుల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వ్యక్తిత్వం, హుందాతనం, సామాన్యత తనకు స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా లోకేష్ ట్వీట్ చేశారు. స్ఫూర్తిదాయక నాయకులైన మిమ్మల్ని "నాన్న"గా పిలిచే అదృష్టం తనకు దక్కిందిని కొనియాడారు. యేళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోందన్న లోకేష్. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయమని కీర్తించారు. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నా యని, చంద్రబాబు ఎల్లప్పుడూఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షి స్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

వెంకన్న దర్శనాల్లో వేసవి మార్పులు!

>> 3గంటల సమయం కేటాయిస్తుండటంతో సామాన్యభక్తులు కంపార్టుమెంట్లలోనే నిరీక్షించడం తప్పడంలేదు. ఈ నేపథ్యంలో వేసవిసెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పూర్తిగా జులై 15వతేదీ వరకు తిరుమలలో శ్రీవారి దర్శనాలు సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని కసరత్తు చేశారు. గత ఏడాది దాదాపు రెండున్నర నెలల పాటు సిఫారసు లేఖలను టిటిడి రద్దు చేసింది. చివరకు భక్తుల సంఖ్య తగ్గడంతో మళ్ళీ యధావిధిగా పునరుద్ధరించారు. ప్రోటోకాల్ విఐపీలు స్వయంగా వస్తేనే వారిని దర్శనానికి అనుమతించారు. వేసవి తీవ్రత తిరుమలకొండపై ఎండ ఎక్కువగా ఉండటంతో భక్తుల కోసం ఇబ్బందులు లేకుండా జర్మన్ షెడ్లు, చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా క్యూ లైన్ మేనేజ్ మెంట్ సిస్టమ్ అమలు ద్వారా సామాన్య భక్తులకు వేగంగా దర్శనం చేయించే విధంగా టిటిడి చర్యలు తీసుకుంటోంది. సిఫార్సు లేఖల పై దర్శనాలను మే 1వ తేదీ నుండి రద్దు చేసేందుకు సిద్ధమైంది. ఆన్‌లైన్ ఎస్ఇడి ప్రత్యేక దర్శనాలు, చంటి పిల్లలు, వయోవృద్ధుల దర్శనాలు, ఆర్జిత సేవా దర్శనాలను యథావిధిగా కొనసాగించనున్నారు. ఎలాంటి టోకెన్లు ,టిక్కెట్లు లేకుండా తిరుమలకు వచ్చే భక్తులకు నేరుగా శ్రీవారి దర్శనం కల్పించేలా కూడా నిర్ణయం తీసుకుంటున్నారు. అదే సమయంలో భక్తులకు వేసవిలో ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెట్టారు. మూడులక్షల వరకు లడ్డూలను నిల్వచేయాలని భావిస్తున్నారు.

ఆకలిని తరిమేద్దాం

>> క్యాంటీన్లు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో మాట మంతి కలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌కు రూ. 76 లక్షలు విరాళం ఇచ్చిన భువనేశ్వరిని చంద్రబాబు అభినందించారు. పేదల ఆకలి తీర్చేందుకు మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదలు 3 పూటలా భోజనం చేసే అవకాశం క్యాంటీన్లలో లభిస్తోందన్నారు. రూ.5లకే మంచి ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది అన్నారు. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, పేదలు బయట భోజనం చేయాలంటే రూ.100 చెల్లించాలి అన్నారు. ఇస్కాన్ ఫౌండేషన్ సెంట్రలైజ్డ్ కిచెన్‌తో ఆహారం ఎంతో రుచిగా, నాణ్యతతో అన్నక్యాంటీన్లకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయి. ఇటీవల 62 ప్రారంభించాం, ఇంకో 5 క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయి. అన్నదానం అన్నిటికంటే పవిత్రమైంది. ఇందులో ఎవరికి తోచిన విధంగా వారు భాగస్వాములు. ఒకపూట, ఒకరోజు ఇలా తోచిన విధంగా విరాళాలివ్వాలి. అన్నదానంలో భాగస్వాముల కావాలని పిలుపునిస్తున్నా. ఇదొక స్ఫూర్తికి వేదిక. ఎవర్నీ బలవంతం చేయడం లేదు. అన్న క్యాంటీన్ పీ4లో కూడా భాగమై ఉంది. పీ4లో భాగంగా అట్టడుగున ఉన్న 20 శాతం మందిని 10 శాతం మార్గదర్శులు ఆదుకోవాలని కోరుతున్నా అన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, సమాజానికి స్ఫూర్తి. అన్న క్యాంటీన్లలో పేదల ఆనందం చూస్తే చాలా సంతృప్తిని ఇచ్చింది. అన్నపూర్ణ లాంటి ఏపీలో ఎవరూ ఆకలితో ఉండకూడదు. గత ప్రభుత్వం అన్నక్యాంటీన్లు మూసేసింది. వారికి మనసెలా వచ్చిందో?..భోజనం పెడతామంటే తప్పుడు కేసులు పెట్టి అరెస్టుచేశారు.. ఇది వారి ఆలోచనా విధానానికి నిదర్శనం పేదలు కడుపునిండా అన్నం తింటే భరించలేని వారు రాజకీయాల్లో ఉన్నారు. అలాంటి వారు రాష్ట్రాన్ని పాలించారంటే ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.

అన్నా క్యాంటీన్‌లో పేదలతో ముచ్చటిస్తూ టిఫెన్ తీసుకుంటున్న చంద్రబాబు

గోదావరికి పుష్కర శోభ

>> ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీలకు కేంద్రం ఇచ్చే రూ.78 వేల సబ్సిడీకి తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.20 వేల సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలకు సోలార్ కనెక్షన్లు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతూ, ఇప్పటికే 6 లక్షల కనెక్షన్లు అందించినట్లు తెలిపారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న భావనతో వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని, కేంద్ర సహకారంతో పీఎం కుసుమ్ పథకంద్వారా రైతులకుత్వరలోనే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించే చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, సుమారు రూ.6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు జరుగు తున్నాయని తెలిపారు.

గన్నవరం ఎయిర్‌పోర్టులో రికార్డు సమయంలో సబ్ స్టేషన్ పనులు పూర్తి చేశామని పేర్కొంటూ, రానున్న పుష్కరాలను అందరం కలిసి కట్టుగా గతంలో ఎన్నడూ లేని విధంగా వైభవంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, వినియోగదారులపై అదనపు భారం లేకుండా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉండేవని, అయితే ప్రస్తుతం ఎక్కడా కోతలు లేవని పేర్కొన్నారు. దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో 56 రకాల విద్యుత్ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

అంగరంగ వైభవంగా అప్పన్న చందనోత్సవం

>> జె.వెంకట్రావు, అర్చక పెద్దలు పూసపాటి వంశీయులకు తొలి దర్శనభాగ్యం కల్పించారు. గోవా గవర్నర్గా ఉన్న అశోక గజపతిరాజు,ఎమ్మెల్యే అదితి గజపతి, దివంగత ఆనందగజపతిరాజు, సుధా గజపతి, కుమార్తె ఊర్మిళ గజపతి కుటుంబ సమేతంగా పూసపాటి వంశీయుల తరపున పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున హోం మంత్రి వంగలపూడి అనిత, తిరుమల తిరుపతి దేవస్థానం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రోటోకాల్ని అనుసరించి పలువురు రాజకీయ, అధికార ప్రముఖులు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. ప్రముఖుల దర్శనాలు జరుగుతుండగానే ఉచిత,300 రూపాయల క్యూలలో భక్తులను దర్శనానికి అనుమతించారు. అప్పన్న నిజరూపంలోకి వచ్చిన వైనం..!అర్ధ రాత్రి ఒంటి గంటకు సుప్రభాత సేవతో అర్చకులు స్వామివారిని మేల్కొలిపారు. చతుర్వేదాలు,పురాణ, ఇతిహాస, ప్రబంధ పారాయణలు, పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనాది వైదికాధికాలు పూర్తిచేశారు. స్థానాచార్యులు డాక్టర్ !!!. రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యుల నేతృత్వంలో అర్చక స్వాములు ఉపవాస దీక్షతో అంతరాలయంలోకి ప్రవేశించి భక్తి శ్రద్ధలతో వెండి బొరిగెలతో స్వామివారి పై ఉన్న గంధాన్ని, పొత్తి వస్త్రాన్ని తొలగించారు. స్వామివారు నిజరూపంలోకి వచ్చాక సుగంధ భరిత శ్రీగంధాన్ని శిరస్సు, వక్షస్థలం పై సమర్పించడంతో శాస్త్ర ప్రక్రియ పూర్తయింది. తెల్లవారు జామున రెండున్నర గంటల సమయంలో ఆలయ ఆచారంగా పూసపాటి వంశీయుల కల్పించడంతో చందనోత్సవం తొలిదర్శనం ప్రారంభమైంది. స్లాట్‌ఖి పద్ధతిని అమలు చేయడం వల్ల క్యూ లైన్లలో భక్తులు వేగంగా కదులుతున్నారు. ఉదయం 3:00 గంటల నుండి అన్ని క్యూ లైన్లు అందుబాటులోకి వచ్చాయి. మొత్తంగా వేకువజాము నుండే వేల సంఖ్యలో భక్తులు స్వామివారి నిజరూపాన్ని దర్శించుకొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్, మరియు ఆలయ ఈవో జె. వెంకట్రావు స్వయంగా క్యూ లైన్లను పర్యవేక్షిస్తూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నారు. తాగునీరు, మజ్జిగ మరియు ఇతర కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చందనోత్సవం సందర్భంగా సుమారు లక్ష 20 వేల భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానంలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా క్యూలైన్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తూఎండ వేడిని తట్టుకునేందుకు క్యూలైన్లలోనే భక్తులకు మజ్జిగ, తాగునీరు, బిస్కెట్లు, పాలు మరియు గ్లూకోస్ పంపిణీ చేశారు. ఒక గంట అంతరాలయం అనివార్యమైపోయింది !! సింహాచలం ప్రభాత వార్త ఏప్రిల్ 20: సమీక్షలు, వచ్చినవారంతా సమావేశాలు, క్షేత్ర స్థాయి పరిశీలనలతో మంత్రులు, ఉన్నతాధికారులు వేసుకున్న ప్రణాళికలు ఆచరణలో సాధ్యపడలేదు. ఎప్పటిలాగే అనేకంటే కాస్త ఎక్కువగానే పరిస్థితి అదుపుతప్పింది.

నా ఆప్తమిత్రుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు : ప్రధాని నరేంద్ర మోడీ

విజయవాడ,ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి: ఎపి సిఎం చంద్రబాబునాయుడు కు ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు."ఎక్స్" సామాజిక మాధ్యమం వేదికగా ప్రధాని మోడీ "నా ఆప్తమిత్రుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ప్రజా సేవ కోసం చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నా" అని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

వి.కోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ద్విచక్ర వాహనంలో ఇంటికి చేరుకోవాల్సిన కుటుంబం కాళరాత్రిలో ఊహించని రోడ్డు ప్రమాదానికి గురై తల్లిదండ్రులు, బిడ్డ తో సహా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడిన గుండెలు పిండే సంఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా..ఎడగురికి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమార్తె సరస్వతిని బైరెడ్డిపల్లి మండలం ధర్మపురి గ్రామ పంచాయతీ చింతలకుంటకు చెందిన హేమచంద్రకు ఇచ్చి వివాహం చేశారు. అయితే హేమచంద్ర అత్తగారి ఊరిలో కాపురం ఉంటూ కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. ఆదివారం రాత్రి చింతలగుంట గ్రామం నుండి వి.కోట మండలం ఎడగురికి గ్రామానికి ద్విచక్ర వాహనంలో హేమచంద్ర (40) భార్య సరస్వతి(35),కుమార్తె (10) లలిత తో కలిసి బయలుదేరాడు. కొమ్మర మడుగు సమీపంలో జాతీయ రహదారిపై సేలం వైపు నుండి వి.కోట మీదుగాఎదురుగా వస్తున్న లారీ ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు అదుపుతప్పి క్రిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో లారీ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ సంఘటనలో సరస్వతి సంఘటన స్థలంలోనే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం కుప్పం మెడికల్ కళాశాలకు 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో హేమచంద్ర మృతి చెందాడు. చికిత్స పొందుతూ చిన్నారి లలిత కూడా మృతి చెందడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ రోడ్డు ప్రమాదంలో కుటుంబాన్ని పోగొట్టుకొని హేమచంద్ర కుమారుడు అనాథగా మిగిలాడు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హేమచంద్ర, భార్య సరస్వతి, కుమార్తె లలిత (ఫైల్)

పునర్వ్యవస్థీకరణ

>> ఈ రిజర్వేషన్ వర్తించదు. అలాగే రాజధాని ప్రాంతంలోని పోలీస్ పోస్టులకు కూడా స్థానిక రిజర్వేషన్ అమలు చేయరని స్పష్టం చేశారు. జోన్1 పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు చేర్చారు. జోన్2లో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఉన్నాయి. జోన్3లో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు చేర్చారు. జోన్4లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. జోన్5లో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలను చేర్చారు. జోన్6లో నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీ సత్యసాయి జిల్లాలు ఉన్నాయి.

లోయలో పడిన బస్సు

>> జాలో అనే ప్రాంతంలో బస్సు ప్రమాదానికి గురైంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఉధంపూర్ డిఐజి శివకుమార్ శర్మ పేర్కొన్నారు. కొండప్రాంతంలో మలుపు వద్ద దారి కనిపించకపోవడం వల్లే ఉదయం సుమారు 10 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. భారీ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాం. 21 మంది మృతి చెందినట్లు గుర్తించాం. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నాం. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది అని డిఐజి తెలిపారు. ఈ ఘటనపైకేంద్ర మంత్రి జితేంద్రసింగ్ డిప్యూటీ కమిషనర్‌తో మాట్లాడి సహాయక చర్యలపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలన్నారు. బస్సుప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా స్పందించారు. ఉధంపూర వద్ద జరిగిన ప్రమాదం హృదయ విదారకం. ప్రమదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి. క్షతగాత్రులు తొందరగా కోలుకోవాలని ఆశిస్తున్నా అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

ప్రొద్దుటూరులో రెండు అదనపు కోర్టులు

>> ఇతర న్యాయవాదులు ఆసీనులు కాగా బెంచ్‌లను నిర్వహించారు. పలు కేసులకు సంబంధించి వాదన జరిగింది. అనంతరం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో జస్టిస్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు రెండు అదనపు కోర్టులు ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి బార్ అసోసియేషన్‌లో సుమారు 70 మంది మహిళా న్యాయవాదులు ఉండడం గొప్ప విషయమన్నారు. మహిళా న్యాయవాదులందరూ న్యాయశాఖకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జస్టిస్ బాలాజీ మేడమల్లి మాట్లాడుతూ 2 అదనపు కోర్టులు ప్రారంభం కావడంతో పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు.

వారం - వర్జ్యం

21-04-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె
పంచమి రా. 1.22
మృగశిర రా. 12.01
వర్జ్యం : ఉ.7.15-ఉ.8.43
ద.ఉ.8.19-ఉ.9.092) రా. 11.26-రా. 12.16
శుభసమయం: ఉ.6.30-7.00
రాహుకాలం - మ.3.00-4.30

వార్తాఫలం

మేషం : ఈ రోజు అతిథిమర్యాదలకు అధిక ఖర్చును చేస్తారు. సన్నిహితుల నుండి రహస్యసమాచారము తెలుసుకుంటారు.

వృషభం: విరాళములు, చందాలు, ఋణములు, పన్నులు వీటి విషయములలో కూడా ఒత్తిడి అధికంగా ఉంటుంది.

మిథునం: ఆర్థిక విషయములలో, కొనుగోళ్ళ అమ్మకములలో జాగ్రత్త అవసరము. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

కర్కాటకం: కాలం కలిసిరానప్పుడు నిదానంవహించడం మేలని గుర్తించండి. తాత్కాలికంగా తగ్గిఉండడం ఓటమికాదు.

సింహం: ముఖ్యమైన పనుల విషయములో ఓర్పు వహించుట చాలా అవసరము. వ్యాపారులకు ప్రోత్సాహము లభిస్తుంది.

కన్య : విదేశీవస్తువుల ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్తను వహించండి. ఉద్యోగులకు పదోన్నతులు.

తుల : మీరు తెలుసుకున్న సమాచారములో పొరపాటు జరిగి, అవతలవారికి అపార్థము చేసుకొంటారు. జాగ్రత్త అవసరం.

వృశ్చికం: అదృష్టానికి మించింది లేదని దృఢ నిర్ణయానికి వస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

ధనుస్సు: ఎంతో కాలముగా వాయిదా పడుతున్న విషయములు పరిష్కార మవుతాయి. కుటుంబ సమస్యల నుండిబయటపడతారు.

మకరం: మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గాని దాపరికం, ఏకాంతత అవసరం. స్థిరాస్తి వివాదాలు తీరుతాయి.

కుంభం: ప్రభుత్వం, మున్సిపాల్టీ, కార్పొరేషన్లకు కట్టవలసిన వస్సులు సకాలంలో చెల్లించండి. ఒత్తిడివచ్చే అవకాశం ఉంది.

మీనం : ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరుపకండి. ఆరోగ్య పరంగా కొంత మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

జెఇఇ మెయిన్ ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ విజయం

ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా ర్యాంకులు సొంతం

హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : జెఇఇ మెయిన్ -2026 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు సంచలన విజయం సాధించారు. ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా ర్యాంకులు సాధించారు. డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు పి. మోహిత్, బి. చంద్రశేఖర్‌రెడ్డి ఆలిండియా ఓపెన్ కెటగిరిలో మొదటి ర్యాంకు సాధించి సంచలనం సృష్టించారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఎం. రామ సంతోష్ 62వ ర్యాంకు, పి. చెన్నకేశవ్ 83 ర్యాంకు సాధించారు. ఆలిండియా మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 1, 1, 7, 8, 23, 24, 26, 34, 50, 62, 68, 71, 82, 83, 94 ర్యాంకులతో సత్తా చాటారు. మొత్తం 15 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులను , అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బందిని డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యం అభినందించింది.



మారేడుమిల్లి ల్లో రూ. 1.13 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

రంపచోడవరం ఏప్రిల్20 ప్రభాతవార్త మారేడుమిల్లి మండలం జి.ఎం.వలస జంక్షన్ వద్ద రూ.1.13 కోట్లు విలువైన 152 కిలోల గజాయి, మూడు లీటర్ల లిక్విడ్ గంజాయి, స్వాధీనం చేసుకున్నామని సిఐ ప్రసాద్ తెలిపారు. జీకే వీధి మండలం దారకొండ నుంచి బెంగళూరుకు కారులో తలుస్తున్న వీటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కర్ణాటక చెందిన ఇద్దరు, కేరళకు చెందిన ఒకరిని అరెస్టు చేశామన్నారు. ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

బొలెరో ఢీకొని ఇద్దరు మృతి

>> దం జరిగినట్లుగా తెలుస్తోంది. కోళ్ల రవాణా చేసే బొలెరో మాక్స్ అతివేగమే కారణంగా స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాద ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు విద్యార్థుల హవా

>> ఈ నెల 11న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఫైనల్ కీతోపాటు తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) సోమవారం విడుదల చేసింది. రెండు విడతల్లో కలిపి 16,04,854 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 15,38,468 మంది పరీక్షలకు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉండగా.. వారిలో 10 మంది తెలుగు విద్యార్థులే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎన్‌టిఏ ఫైనల్ ఆన్సర్ కీని విడుదల చేసి, సాయంత్రం ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్ వివరాలతో ఎన్‌టిఏ వెబ్‌సైట్‌లో స్కోర్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది. 100 పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థుల్లో తెలంగాణ నుంచి మంతా శివ కామేశ్, డి. భవితేష్ రెడ్డి, సాయి రిత్విక్ రెడ్డి, వివాన్ శరద్ మహిష్వరి, రిషి ప్రేమ్‌నాథ్ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి, నరేంద్ర బాబు గారి మహిత్, తుంగ దుర్గ సుప్రభాత్,పసల మోహిత్, బిజ్జం వెంకట చంద్ర శేఖర్ రెడ్డి ఉన్నారు. జేఈఈ మెయిన్ రెండు సెషన్లలో కలిపి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 2.50 లక్షల మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్ష రాసేందుకు అనుమతి ఇస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 17న జరగనుంది. అడ్వాన్స్‌డ్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 23 నుంచి మే 4 వరకు స్వీకరించనున్నారు. అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి ఐఐటీల్లో అడ్మిషన్లను జోసా ద్వారా చేపడతారు.

సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

కాకినాడ ,ఏప్రిల్ 20 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపం ఈ వీ ఎం ల మిషన్ లు దగ్గర విధులు నిర్వహిస్తున్న త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ ధనరాజు 303 రైఫిల్ తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ధనరాజు ప్రస్తుతం ఈవీఎంల మిషన్ దగ్గర డ్యూటీలో ఉండగానే రైఫిల్ తో కాల్చుకున్న సంఘటన సంచలనంగా మారింది. వెంటనే సమీపంలో ఉన్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు . ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఇందుకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తిరుమల సమాచారం

దివ్యాంగులకు దేవదేవుని దర్శన భాగ్యం

తిరుమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: సిఎం నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు శుభ సందర్భంగా ప్రభుత్వ విప్, కడ రాజకీయ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సహకారంతో దివ్యాంగులకు తిరుమలేశుని దర్శనం కల్పించారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పికెఎం, ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనల మేరకు కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన దివ్యాంగులు 75 మంది, వాలంటీర్స్ 24 మంది, 9 మంది ఆర్గనైజర్స్ మొత్తం 108 మందికి టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్ చుక్కల చారిటబుల్ ట్రస్ట్ వేణు చుక్కల ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వీక్షించుకునే అవకాశం ఇచ్చారు. దివ్యాంగులకు దర్శన భాగ్యం కల్పించడం మా పూర్వజన్మ పుణ్యంగా భావిస్తూన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

టిటిడి ట్రస్ట్‌లకు రూ.కోటి విరాళం

తిరుమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి అమలుచేస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమ వంతుగా విరాళాలందిస్తున్నారు. సోమవారం తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన వై.కె.డి మల్లికార్జునరావు తన కుటుంబ సభ్యుల పేరుతో టిటిడి శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.25 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు, వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.10 లక్షలు ఇలా కోటి రూపాయలు విరాళాల డిడిలను ఆలయ పేష్కాం రామకృష్ణకు దాతలు అందజేశారు.

కోదండరామస్వామి పుష్పయాగానికి రేపు అంకురార్పణ

తిరుమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో పుష్పయాగానికి సంబంధించిన అంకురార్పణ కార్యక్రమం 22వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుండి 8.30 గంటల వరకు జరుగనుంది. ఈ ఆలయంలో మార్చి 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల సమయంలో అర్చకులు, అధికారులు, భక్తుల వల్ల తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం వల్ల సమస్త దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. 23వ తేదీ ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్వామివారు, అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామివారికి వివిధ రకాల పుష్పాలతో అభిషేకం నిర్వహించబడుతుంది. తదుపరి రాత్రి 7గంటలకు స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తూ ఆశీర్వదిస్తారు. ఈ పుష్పయాగంలో గృహస్తులు (ఇద్దరు) రూ. వెయ్యి టికెట్ కొనుగోలు చేసి పాల్గొనవచ్చు.

25 నుండి తిరుమలలో పద్మావతి పరిణయోత్సవాలు

- ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు

తిరుమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: వైకుంఠం వదలి భూలోకం చేరిన సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామి నారాయణపురంలో పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపించేలా తిరుమలలో ఈనెల 25నుండి 27వరకు మూడురోజులు పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు జరిపించనున్నారు. టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు ఈ ఘట్టాన్ని ప్రతి ఏడాది శుభముహూర్తంలో జరిపిస్తుండటం పరిపాటి. పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ఈనెల 25 నుండి 27 తేదీ వరకు మూడురోజులు తిరుమలలో జరుగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు: పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా 25 నుండి 27వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది.

ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడురోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టిటిడి నిర్వహిస్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.

సిఎం సహాయ నిధి నుంచి రూ.56 కోట్లు విడుదల

- పుట్టిన రోజు సందర్భంగా సిఎంఆర్ఎఫ్ ఫైలుపై చంద్రబాబు సంతకం
- 22 నెలల్లో రూ.1,298 కోట్ల ఆర్థిక సాయం

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన జన్మదినం సందర్భంగా సిఎం సహాయ నిధి నుంచి రూ.56 కోట్ల విడుదలకు సంతకం చేసారు. శుభకార్యాలు, ప్రాధాన్యత ఉన్న రోజుల్లో పేదలకు మేలు చేసే కార్యక్రమంతో ఆ రోజును ప్రారంభించడం ఆనవాయితీ చేసుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉగాది రోజు, న్యూఇయర్ వంటి సందర్భాల్లో పేదలకు మేలు చేసే సిఎంఆర్ఎఫ్ ఫైలుపై తొలి సంతకం చేసి రోజు వారీ విధులు ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలో తన పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఇదే ఆనవాయితీని కొనసాగించారు. ఉండవల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో టిటిడి, దుర్గగుడి పండితుల వేద ఆశీర్వచనం తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నక్యాంటీన్‌కు వెళ్లారు. అక్కడ లబ్దిదారులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం రోడ్డు

(ఫైల్)

మార్గంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళుతున్న సమయంలో సిఎంఆర్ఎఫ్ ఫైల్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొంది సిఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న 7,074 మందికి రూ.56.39 కోట్లు విడుదల చేసే దస్త్రంపై ముఖ్యమంత్రి సంతకం చేశారు. తన పుట్టిన రోజున పేదలతో కలసి అన్నా క్యాంటీన్‌లో భోజనం చేసిన సిఎం, తరువాత పేదలకు లబ్ది చేకూర్చే ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల ఫైలుపై సంతకం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఈ 22 నెలల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం 1,43,314 మంది లబ్ధిదారులకు రూ.1,298.33 కోట్లు అందజేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇంత పెద్ద మొత్తంలో సిఎం సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించలేదు. ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక కష్టాలు అవరోధం కాకూడదనే ఆలోచనతో అనేక సవాళ్లు ఉన్నా పెద్ద మనసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సాయం చేస్తున్నారు.

దుర్గమ్మవారి ఆలయంలో వైభవంగా అక్షయ తృతీయ

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో 'అక్షయ తృతీయ' వేడుకలు సోమవారం వేదోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహించి పూర్ణాహుతులు సమర్పించారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్ పాల్గొన్నారు. క్యూలైన్లలో వేచివుంటున్న భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

విరాళాల వివరాలు: దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య ఉచిత ప్రసాద పంపిణీ పథకానికి విజయవాడకు చెందిన గోవి పాండురంగారావు, కోటేశ్వరి దంపతులు రు.1,01,116ల విరాళం అందించారు. హైదరాబాద్‌కు చెందిన కొండూరు సమన్విత తమ కుటుంబ సభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు చిత్రపటం ప్రసాదం, శేషవస్త్రాలను అధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

సిఎంకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఒ

సిఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా దుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు ఇఒ వికె శీనా నాయక్ నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం ఇఒ నేతృత్వంలో వేదపండితుల బృందం సిఎం చంద్రబాబు దంపతులకు శ్రీ అమ్మవారి శేషవస్త్రం, మెమంటో, ప్రసాదాలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

నేడు శంకర జయంతి: దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 21వ తేదీ మంగళవారం శ్రీ శంకర జయంతి ఉత్సవాలు ఆగమానుసారం నిర్వహిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. జగద్గురు శ్రీ ఆదిశంకరా చార్యుల వారి జన్మదినాన్ని పురస్కరించుకొని వైదిక కార్యక్రమాలు, నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 గంటల నుండి పూజా మండపంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల వారికి 'పంచామృతా భిషేకం' ప్రత్యేక వైదిక కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి ఆదిశంకరాచార్యుల వారి నగరోత్సవం అర్జున వీధి, రథం సెంటర్, కెనాల్ రోడ్డు, వినాయకుని గుడి, మరళా కెనాల్ రోడ్డు, రథం సెంటర్ మీదుగా దుర్గా ఘాట్, ఘాట్ రోడ్డు ద్వారా తిరిగి కొండపైకి చేరుకుంటుందని తెలిపారు. భక్తులందరూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరు.

కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల హేతుబద్ధీకరణపై కేంద్రానికి ఎపి ప్రభుత్వం లేఖ

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల హేతుబద్ధీకరణపై కేంద్ర సాధికార కమిటీ (సిఇసి)కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధిని సుమారు 20,000 ఎకరాలు తగ్గించేలా 48వ ఎన్‌బిడబ్ల్యుఎల్ సమావేశంలో చేసిన సిఫార్సులను అమలు చేయాలని కేంద్రాన్ని ఎపి ప్రభుత్వం కోరింది. సరిహద్దుల నిర్ణయంపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు పేర్కొంది. దీని వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని లేఖలో తెలిపింది. ఫిబ్రవరి 24, 2026న జరిగిన ఎపి మంత్రి మండలి సమావేశంలో కొల్లేరు అభయారణ్య సరిహద్దుల మార్పుపై సిఇసి అనుమతి కోరాలని తీర్మానం చేసినట్లు వెల్లడించింది. కొల్లేరు లేక్ మేనేజ్‌మెంట్ అథారిటీ తన రెండు సమావేశాల్లోనూ ఎన్‌బిడబ్ల్యుఎల్ సిఫార్సులను అమలు చేయాలని ప్రభుత్వానికి సూచన చేసింది. 2018 నుంచి సరిహద్దుల మార్పుపై ఉన్న స్టేను ఎత్తివేసి, తదుపరి చర్యలకు అనుమతి ఇవ్వాలని సిఇసికి అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే లేఖ రాశారు.

ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.వెంకట్రామిరెడ్డి డిస్మిస్

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.వెంకట్రామిరెడ్డిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించారని ఆయనను డిస్మిస్ చేస్తూ చర్యలు తీసుకుంది. వెంకట్రామిరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించారని రెండేళ్లుగా కె.వెంకట్రామిరెడ్డి సస్పెన్షన్‌లో ఉన్నారు. డిస్మిస్ చేయడంతో వెంకట్రామిరెడ్డి రిటైర్మెంట్ బెనిఫిట్‌లు కోల్పోయారు. ఇదే ఆరోపణలపై ఇదివరకే రెండేళ్లుగా వెంకట్రామిరెడ్డి సస్పెన్షన్‌లో ఉన్నారు.

భూగర్భజలశాఖ సంచాలకులుగా కెఎస్ శాస్త్రి

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర భూగర్భ జలశాఖ, జల గణన శాఖ నూతన సంచాలకులుగా కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రి నియమితులయ్యారు. ఈ శాఖలో సంయుక్త సంచాలకు లుగా సేవలందిస్తున్న కె.ఎస్. శాస్త్రికి పదోన్నతి కల్పిస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు విజయవాడలోని హనుమాన్ పేటలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు.

భూగర్భ జలశాఖలో అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్, సహాయ సంచాలకులు, ఉపసంచాలకులు, సంయుక్త సంచాలకులు తదితర వివిధ హోదాల్లో ఆయన గత 34 సంవత్సరాలుగా పనిచేసి ఎన్నో ముఖ్యమైన ప్రాజెక్టులు రూపొందించడంలో కీలక పాత్ర వహించారు.

రాష్ట్రంలో ఫీల్డ్ హైడ్రో జియోలాజికల్ సర్వేల నిర్వహణ, ఏపి గ్రేస్ వంటి వెబ్ ఆధారిత సాఫ్ట్ వేర్ తయారీలో ముఖ్యపాత్ర నిర్వహించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు 1, 2 అమలు వంటి ప్రాజెక్టులను అమలు చేసేందుకు కృషిచేశారు.

అనితమ్మ హాట్సాఫ్!

- అధికారులను, నాయకులను సమన్వయం చేసుకుంటూ చందనోత్సవం విజయవంతం
- సైనికురాల్లా పనిచేసి శభాష్ అనిపించుకున్న అనిత

విశాఖపట్నం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: సింహాద్రి అప్పన్న చందనోత్సవం విజయవంతం చేయాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక తీసుకున్నారు. విజయపథంలో నడిపించేందుకు హోమ్ మినిస్టర్ అనిత నడుం బిగించారు. అధికారులను, రాజకీయ నాయకులను సమన్వయం చేసుకుంటూ చందనోత్సవం విజయవంతం జరిగేందుకు ఆమె శక్తి వంచన లేకుండా కష్టపడ్డారు. ఆమె ప్రణాళిక చూసి అధికారుల సైతం ఉత్సాహంతో పనిచేశారు. చందనోత్సవం వారం రోజులు ముందు నుండే ఎవరు ఏం పని చేయాలి ఏ విధంగా భక్తులకు సేవలు చేయాలి అనేదానిపై అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ పలు సూచనలు చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు పునర్వృతం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి అని దానిపై చర్చలు జరిపి కార్యక్రమం సజావుగా జరిగేందుకు ఆమె కృషి అద్భుతమని పలువురు కొనియాడారు. ఎవరికి ఇటువంటి గౌరవం ఇవ్వాలో చూసుకుంటూ వారికి ఆ గౌరవం తగ్గకుండా ఏర్పాట్లు చేశారు. స్వామి దర్శనానికి అనేకమంది వీఐపీలు అతిథులు వచ్చే సమయంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి కొండ కింద నుండే ప్రోటోకాల్ పాటిస్తూ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం అయ్యేవరకు ఆమె టీములను ఏర్పాటు చేసి దగ్గరుండి చూసుకున్నారు. ఇటు అధికారులు, అతిథులు, వీఐపీలు, నాయకులు నే కాకుండా సాధారణ భక్తులకు కూడా ఎక్కడ ఇటువంటి ఇబ్బందులు కలగకుండా లైన్లో ఉన్నవారు ఇబ్బందులు పడకుండా వారి వద్దకు కూడా వెళ్లి ఎప్పటికప్పుడు సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఉచిత దర్శనం, లైన్లో ఉన్నవారు కూడా ఉండిపోకుండా వారి లైన్ కూడా కంటిన్యూగా పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు. స్వామివారి దర్శనం వద్ద ఉచిత లైన్‌లు, 300 రూపాయల దర్శనాలు, వెయ్యి రూపాయలు దర్శనాలు, 1500 రూపాయలు దర్శనాలు , అన్ని లైన్ లు లో ఉన్న భక్తులు ఒకేసారి ఎవరి లైన్ లోవారు దర్శనం చేసుకుని బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో లైన్‌లో వచ్చిన భక్తులు అసహనం వ్యక్తం చేయకుండా స్వామి దర్శనం చేసుకొని సంతోషంతో తిరుగు ప్రయాణమయ్యారు. ఎక్కడ విశ్రమించకుండా ఆదివారం రాత్రి నుండి సోమవారం రాత్రి వరకు చివరి భక్తుడి కి దర్శనం అయినంతవరకు ఆమె దగ్గరుండి చూసుకున్నారు.

స్వామి దర్శనానికి పరిమితంగానే: స్వామి నిజరూప దర్శనానికి ఎమ్మెల్యేలు తన సిబ్బందితో కలిసి వస్తే మంత్రి అయి ఉండి అనిత పరిమితంగానే స్వామి దర్శనం చేసుకున్నారు. అధికారం ఉన్నప్పటికీ ఎక్కడ దుర్వినియోగం చేయకుండా ఒక సేవకురాల్లా పనిచేశారు.

అక్రమ మార్గాలు దూరం: ప్రోటోకాల్‌తో వచ్చిన వారికి అంతరాలయ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆమె దగ్గరుండి చూసుకున్నారు. అంతరాలయంలోకి వెళ్లిన వారు కూడా స్వామిని దర్శనము చేసుకొని తక్షణమే తిరుగు ప్రయాణ మయ్యారు. దీంతో అక్కడ కూడా ఇటువంటి తోపులాట్లు లేకుండా ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా స్వామి దర్శనం చేసుకున్నారు. దర్శనానికి అక్రమ మార్గాలు గుండా వెళ్లకుండా నియంత్రించగలిగారు.

వేసవి కాలంలో సిబిఆర్ఎన్ అత్యవసరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

- ప్రభాతవార్త ప్రత్యేక ఇంటర్వ్యూలో సిబిఆర్ఎన్ ఎమర్జెన్సీ డైరెక్టర్ రామ్‌తిలక్

అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో: వేసవి కాలంలో సి.బి.ఆర్.ఎన్ అత్యవసరాలపై ప్రజలకు అవగాహనా కలిగి ఉండాలని సీ.బి.ఆర్.ఎన్ ఎమర్జెన్సీ డైరెక్టర్ రామ్‌తిలక్ పలు సూచించనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సిబిఆర్ఎన్ (కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్) అత్యవసర పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. అధిక ఉష్ణోగ్రతలు రసాయనాల వేగవంతమైన వ్యాప్తికి దారితీసే అవకాశం ఉండగా, జీవ సంబంధిత సంక్రమణలు కూడా వేగంగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రసాయన ప్రమాదాల సమయంలో అనుమానాస్పద వాసనలు గమనించిన వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని, ముక్కు నోరు కప్పుకునే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం కూడా అత్యంత అవసరమని చెబుతున్నారు.

జీవ సంబంధిత ప్రమాదాల విషయంలో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, శుద్ధమైన తాగునీరు, ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొంటున్నారు. రేడియోలాజికల్, న్యూక్లియర్ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండటం, అధికా రుల సూచనలు పాటించడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. బయట నుంచి ఇంటికి వచ్చిన తర్వాత శరీరాన్ని శుభ్రపరుచు కోవడం, దుస్తులు మార్చుకోవడం వంటి చర్యలు కూడా అవసరమని చెబుతున్నారు.

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు సిద్ధత కీలకమని, ప్రతి కుటుంబం ఒక ఎమర్జెన్సీ కిట్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ కిట్‌లో తాగునీరు, డ్రై ఫుడ్, ఫస్ట్ ఎయిడ్, టార్చ్, బ్యాటరీలు ఉండాలని పేర్కొంటున్నారు. ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, అవసరమైతే స్థానిక అధికారులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. వేసవిలో జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని రామ్ తిలక్ సూచించారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

రూ.22 లక్షలు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం

ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 20 ప్రభాత వార్త: ఎమ్మిగనూరులో సాగుతున్న భారీ ఐపీఎల్ బెట్టింగ్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అందించిన పక్కా సమాచారంతో ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి పర్యవేక్షణలో పట్టణ సీఐ, సిబ్బంది పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహస్యంగా సాగుతున్న అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలపై మెరుపు దాడులు నిర్వహించారు... ఈ దాడుల్లో ఆరుగురు సభ్యుల ముఠాను గుర్తించగా, అందులో ఎమ్మిగనూరు కు చెందిన మహమ్మద్ ఖాజా వలి, షరీఫ్, రంగాచారి, పెద్దతుంబలంకు చెందిన పవన్ కుమార్ అనే నలుగురిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు ఆదోని చెందిన శివమూర్తి, శిరుగుప్పకు చెందిన పీరా కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుల నుంచి రూ.22 లక్షల నగదుతో పాటు 4 ఖరీదైన మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యులు "డెక్కన్ 247 పేరుతో ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను క్రియేట్ చేసి, దాని ద్వారా అక్రమంగా ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. బెట్టింగ్ కోసం సంప్రదించే వారికి ఈ ముఠా సభ్యులు ప్రత్యేక లాగిన్ ఐడీలను కేటాయించి, యాప్ ద్వారా పందేలు కాసేలా పక్కాగా వ్యవస్థను ఏర్పాటు చేయడం గమనార్హం. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని డీఎస్పీ భార్గవి సూచించారు. ఒక్కసారి పోలీసు కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు తీవ్ర ఆటంకాలు ఏర్పడతాయని, నేర చరిత్ర వల్ల జీవితం నాశనమవుతుందని ఆమె హెచ్చరించారు.

రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని రాష్ట్ర అధికారిక ఉత్సవంగా ప్రకటించాలి

విజయవాడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి స్థాపకుడు, ప్రజాహిత పాలకుడు, ధార్మిక సంస్కృతి పరిరక్షకుడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి ఏప్రిల్ 27 ను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్సవంగా ప్రకటించాలని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు డిమాండ్ చేశారు. వెలగపూడి సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయం లో సోమవారం ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌ను కలిసి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వినతిపత్రాన్ని సమర్పించారు.

అవినీతి పెరుగుతోంది: చింతామోహన్

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్లు రూపాయలు అవినీతి 6 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు, 8 సంవత్సరాలుగా కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ వెల్లడించారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట సిలికా, క్వార్జ్ దోపిడీకి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. కూటమి పాలనలో, నెల్లూరు జిల్లా పరిధిలో సంవత్సరానికి వెయ్యి కోట్లు రూపాయలు అవినీతి జరుగుతోందన్నారు. గూడూరు దగ్గర సిలికా, వెంకటగిరి దగ్గర క్వార్జ్, సత్యవేడు నియోజకవర్గంలో ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు. నెలకు రూ.300 కోట్లు రూపాయిలు నెల్లూరు జిల్లా పరిధిలో అవినీతి దాగి వుందన్నారు. జిల్లా కలెక్టర్‌కు తెలియకుండా, పోలీసులకు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతుందా? సహజ వనరులను కొంత మందికే కేటాయిస్తున్నారు. అందరికీ చెందాలన్నారు. కూటమి ప్రభుత్వంలో బంధు ప్రీతి ఎక్కువగా వుంది. ముఖ్యమంత్రి బంధువులకు గూడూరు దగ్గర సిలికా ఇచ్చారు. నిరుద్యోగులైన ఎస్సీలు, ఓబీసీలకు సిలికా, క్వార్జ్ గనులు కేటాయించాలన్నారు. నెల్లూరు కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమవారం ఉదయం చింతామోహన్ భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, రామచంద్రయ్య, దాసరి అంకయ్య, చందనమూడి శివ, సమీవుల్లా, ఎస్వీ సుబ్బారావు, చంద్రశేఖర్ రెడ్డి, నసీనా, యోగానంద్, రమణయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ గర్జన.. ఢిల్లీకి సవాల్!

హైదరాబాద్, ఏప్రిల్ 20(వార్త క్రీడా ప్రతినిధి) సొంతగడ్డపై వరుస విజయాలతో జోరు మీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్... నేడు ఢిల్లీ క్యాపిటల్‌తో తలపడనుంది. ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఆరేంజ్ ఆర్మీ, ఢిల్లీ క్యాపిటల్స్ మూడేసి విజయాలతో నాలుగు, అయిదు స్థానాల్లో ఉన్నాయి. సొంతగడ్డపై తలపడుతుండడం సన్‌రైజర్స్‌కు అనుకూలించే అంశం. ఉప్పల్‌లో ఇది నాలుగో మ్యాచ్ కాగా, చివరి రెండు మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌పై జయభేరీ మోగించింది. అదే జోరు డీసీపైనా కొనసాగించి హ్యాట్రిక్ విన్ ఖాతాలో వేసుకోవడంపై దృష్టి సారించింది.

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, క్లాసెన్ చక్కని ఫామ్‌లో ఉన్నారు. క్లాసెస్ అయితే నిలకడైన ఆటతీరును కనబరుస్తున్నాడు. టాప్ ఆర్డర్ ధాటిగా ఆడితే భారీ స్కోరు ఖాయం. నితీష్ కుమార్ కూడా బంతి, బ్యాట్‌తో అలరిస్తున్నాడు. యువ పేస్ త్రయం హింగే, సకీబ్, శివంగ్‌తో కూడిన బౌలింగ్.. ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలోనే ఉంది.

ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా రెండు విజయాలతో చక్కని ఆరంభాన్ని అందుకున్నప్పటికీ, ఆతర్వాత వరుస ఓటములతో వెనుకబడింది. ఆర్సీబీతో జరిగిన గత మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్.. ఉత్కంఠ భరితమైన చివరి ఓవర్‌లో విజయాన్ని ఖాయం చేశాడు. కేఎల్ రాహుల్, నిస్సాంక, సమీర్ రిజ్వీ బ్యాట్‌కు పనిచెప్పాల్సి ఉంటుంది.

ఈ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అభిషేక్ శర్మ కీలక బ్యాటర్ కావచ్చు. ఈ ఓపెనర్ ఆరు ఇన్నింగ్స్‌లలో 229.26 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 188 పరుగులు చేసి, తన విధ్వంసకర ఫామ్‌ను ప్రదర్శించాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి ఓపెనర్‌గా అతని దూకుడు జట్టుకు కీలకం కానుంది. ఈ మ్యాచ్ అభిషేక్ వర్సెస్ లుంగి ఎంగిడిగా మారనుంది. ఈ దక్షిణాఫ్రికా పేసర్ ఐదు మ్యాచ్‌లలో ఏడు వికెట్లు తీసి ఎర్లీ బ్రేక్‌త్రూలు అందిస్తున్నాడు. ముఖ్యంగా ఎంగిడి స్లో డెలివరీలు అంచనా వేయడం కష్టంగా మారుతోంది. అభిషేక్ తో పాటు ఆరేంజ్ ఆర్మీ టాప్ ఆర్డర్‌ను ఎంత తొందరగా పెవిలియన్‌కు చేర్చడంపైనే ఢిల్లీ ఆశలు ఉంటాయి.

హెడ్ టు హెడ్

ఇరుజట్లు ఇప్పటివరకు 26 మ్యాచ్‌ల్లో తలపడగా సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకింత పైచేయిగా ఉంది. ఎస్ఆర్‌హెచ్ 13 మ్యాచ్‌ల్లో, ఢిల్లీ క్యాపిటల్స్ 11 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఒక మ్యాచ్ టై కాగా, మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు.

ఐపీఎల్‌లో నేటి మ్యాచ్

సన్‌రైజర్స్ హైదరాబాద్ V/S ఢిల్లీ క్యాపిటల్స్	రాత్రి 7.30 గం.లకు

పిచ్ రిపోర్ట్

ఉప్పల్ పిచ్ బ్యాటింగ్ ఫ్రెండ్లీగా ఉంటుంది. గత ఎస్ఆర్‌హెచ్, సీఎస్‌కే మ్యాచ్‌లో బౌలర్లు చక్కగా రాణించారు. టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ తీసుకోవడం బెటర్.

జట్ల వివరాలు(అంచనా)

సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్, హెడ్, ఇషాన్ (కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, నితీష్ కుమార్, శివంగ్ కుమార్, ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్, ఎషాన్ మలింగ; **ఇంపాక్ట్ ప్లేయర్:** హర్ష్ దూబె

ఢిల్లీ క్యాపిటల్స్: నిస్సాంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సమీర్ రిజ్వీ, అక్షర్‌పటేల్(కెప్టెన్), మిల్లర్, స్టబ్స్, నబీ, ఎన్గిడి, కుల్దీప్, నటరాజన్, ముఖేష్; **ఇంఫాక్ట్ ప్లేయర్:** అశుతోష్ శర్మ

తిలక్ వర్మ.. ఫామ్‌లో లేని ప్లేయర్. ఆడిన అయిదు మ్యాచ్‌ల్లో మొత్తం పరుగులు 45. అత్యధిక స్కోరు 20. ఇది గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌కు ముందు గణాంకాలు. అహ్మదాబాద్‌లో ముంబై ఇండియన్స్ 96 రన్స్‌కే నాలుగు వికెట్లు. అప్పటికే 13 ఓవర్లు పూర్తి. తిలక్ కూడా సింగిల్స్‌తోనే అతికష్టంతో నెట్టుకొస్తున్నాడు. 22 బంతుల్లో కేవలం 19 రన్స్. ఒక్క బౌండరీ లేదు. దీంతో ముంబై ఇండియన్స్ టీమ్, ఫ్యాన్స్ పూర్తి నిరాశలో. 150 రన్స్ అయితే మహా గొప్ప అనుకున్నారంతా. ప్రశాంతంగా ఆడుతున్న తిలక్ సునామీలా విరుచుకుపడ్డాడు. 33 బంతుల్లో హాఫ్ సెంచరీ. మరో 12 బంతులు ముగిసేసరికి సెంచరీ. దీంతో ముంబై 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 199 రన్స్.

అహ్మదాబాద్: నరేంద్ర మోదీ స్టేడియం తిలక్... తిలక్.. అంటూ మార్మోగింది. హైదరాబాద్‌కా ధమ్ బిర్యానీ పవరేంటో జీటీకి చూపాడు. తుపాన్ ముందరి ప్రశాంతంలా... సింగిల్స్‌కే పరిమితమైన తిలక్ వర్మ(45 బంతుల్లో 101 నాటౌట్) ... ఆ తర్వాత ఒక్కసారిగా గేర్ మార్చాడు. ఆకాశమే హద్దుగా సిక్సర్లతో గుజరాత్ బౌలర్లను వణికించాడు. అహ్మదాబాద్ స్టేడియంలో సునామీ సృష్టించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో మూడో సెంచరీ. తన ఐపీఎల్ కేరీర్‌లో ఫస్ట్ సెంచరీ నమోదుచేశాడు.

మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ ఆరంభంలో తడబడింది. పవర్ ప్లేలోనే రబడ మూడు వికెట్లతో హడలెత్తించాడు. డీకాక్(13), డానిష్(2), సూర్యకుమార్ యాదవ్15) వికెట్లను కూల్చాడు. 44 పరుగులకే ముంబై మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో నమన్ ధిర్‌తో తిలక్ వర్మ జతకలిశాడు. క్రీజ్‌లోకి వస్తూనే డబుల్‌తో పరుగుల ఖాతా తెరిచాడు. నమన్ ధిర్(32 బంతుల్లో 45) ఆడుతున్నంతసేపు సింగిల్స్‌తో సఫోర్ట్ రోల్ పోషించాడు. 22 బంతుల్లో సింగిల్స్‌తోనే 19 రన్స్ చేశాడు.

నమన్ ధీర్ 13వ ఓవర్లో ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో అవుటయ్యాక... ఆపరేషన్ తిలక్ ప్రారంభమైంది. 15వ ఓవర్లో ఒక్కసారిగా గేర్ మార్చాడు. ఆ ఓవర్ తొలి బంతికే లాంగ్ ఆన్ మీదుగా సిక్స్ సాధించాడు. అక్కడి నుంచి మొదలైన తిలక్ విధ్వంసం 20వ ఓవర్ చివరి బంతి వరకూ కొనసాగింది. ప్రసిద్ధ్ కృష్ణ ఓవర్లో సిక్స్, ఫోర్, ఫోర్‌తో మొత్తం 19 రన్స్ సాధించాడు. రషీద్ ఓవర్లోనూ ఓ సిక్స్, ఓ ఫోర్‌తో 15 రన్స్ పిండుకున్నాడు. ఇక అశోక్ శర్మ వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్లోనే ఏకంగా 26 రన్స్ బాదాడు. తొలి బంతికి సిక్స్‌తో హాఫ్‌సెంచరీ కంప్లీట్ చేసిన తిలక్.. ఆ తర్వాత డబుల్, బ్యాక్ టు బ్యాక్ రెండు ఫోర్లు, బ్యాక్ టు బ్యాక్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సిరాజ్ వేసిన 19వ ఓవర్లో రెండు ఫోర్లతో 10 రన్స్ చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన చివరి ఓవర్లో మొదటి బంతికి ఫోర్, రెండో బంతికి సిక్స్... చివరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాది అజేయం సెంచరీ మోత మోగించాడు. ఈ ఓవర్లో 22 రన్స్ సాధించాడు. 22 బంతుల్లో 19రన్స్ చేసిన తిలక్.. తరువాతి 23బంతుల్లో ఏకంగా 82 రన్స్ చేశాడు. అంటే ప్రతి బంతికి ఓ ఫోర్ లెక్కన. తొలి ఫిఫ్టీకి 33 బంతులు తీసుకుంటే, సెకండ్ ఫిఫ్టీకి జస్ట్ 12 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. ఈ విధంగా ఐపీఎల్‌లో తన తొలి సెంచరీ అందుకున్నాడు. తిలక్ ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఏడు సిక్స్‌లు ఉన్నాయి. తిలక్ వర్మ మెరుపులతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 199 రన్స్ సాధించింది.

200 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్... 100 పరుగులకే ఆలౌటైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే బుమ్రా బ్రేక్ అందిస్తే.. ఆ తర్వాత హార్దిక్, మిడిల్ ఓవర్లలో అశ్విన్(4 వికెట్లు), సాంట్నర్(2 వికెట్లు), ఘజాన్‌ఫర్(2 వికెట్లు) గుజరాత్ పనిపట్టారు. గిల్, బట్లర్, సుదర్శన్ అంతా నిరాశపరిచాడు. వాషింగ్టన్ సుందర్(26)దే గుజరాత్‌ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు

రెజ్లర్ జాదవ్‌కు పద్మవిభూషణ్ ఇవ్వాలి



ముంబై: స్వతంత్ర భారతావనికి తొలి వ్యక్తిగత ఒలింపిక్ మెడల్ అందించిన రెజ్లర్ కేడీ జాదవ్‌కు మరణానంతరం దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్..మే 4లోగా ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బాంబే హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసింది. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కేడీ జాదవ్‌కు గుర్తింపు ఇవ్వాలని ఆయన కుటుంబం పోరాడుతోంది. పద్మవిభూషణ్ ఇవ్వాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసిన కేడీ జాదవ్ కుమారుడు... చివరకు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన బాంబే హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

మహారాష్ట్రలోని గోలేశ్వర్‌కు చెందిన ఫ్రీ స్టయిల్ రెజ్లర్ కేడీ జాదవ్.. 1948 లండన్ ఒలింపిక్స్‌లో మొదటిసారి బరిలోకి దిగి ఆరో స్థానంతో సరిపెట్టాడు. 1952 హెల్సింకీ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం అందించాడు. టీమ్ విభాగం హాకీలో మాత్రమే అప్పటివరకు భారత్ మెడల్స్ సాధిస్తూ వచ్చింది. వ్యక్తిగత విభాగంలో భారత్‌కు ఇదే తొలి మెడల్. 1984లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కేడీ జాదవ్ మరణించారు. మరణానంతరం క్రీడా పురస్కారం అర్జున అవార్డును 2000 సంవత్సరంలో ప్రకటించి కేంద్ర ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. అయితే పౌర పురస్కారంతో గౌరవించాలని కేడీ జాదవ్ కుటుంబం పోరాటం చేస్తోంది.

వాణిజ్యం

లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి, ఏప్రిల్ 20: పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ స్టాక్‌సూచీలు సోమవారం లాభాల్లోనే ముగిసాయి. ఐటి, పిఎస్‌యు బ్యాంకులు, ఆటో స్టాక్స్ వంటివి ఊతం ఇస్తే ఐటి మెటల్ రంగ స్టాక్స్ మాత్రం ఒత్తిడికి లోనయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో మందగమనం నెలకొన్నా క్రమేపీ పెరుగుతూ వచ్చాయి. నాలుగో త్రైమాసిక ఫలితాలను ఇన్వెస్టర్లు గమనిస్తూ ట్రేడింగ్ నిర్వహించారు. ముడిచమురు, బంగారం, రూపాయిమారకం వంటివికూడా ప్రభావితం చేసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 26.76 పాయింట్లుపెరిగి 78,520.30 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 11.30 పాయింట్లుపెరిగి 24,364.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ కూడా 0.68శాతం, 0.70శాతం చొప్పున పెరిగాయి. జెఎస్‌డబ్ల్యు స్టీల్ 2.80 శాతం, ఎస్‌బిఐ 2.20శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.56శాతంచొప్పున పెరిగాయి.

బిఎస్‌ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 0.09శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.15శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్‌ఇలో 1840 కంపెనీల షేర్లు పెరిగాయి. 2548 షేర్లు క్షీణించాయి. మొత్తం 198 షేర్లు స్థిరంగా కొనసాగాయి. భారత్ రూపాయి మారకం విలువలు 93.09గా కొనసాగితే ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు జూన్ సెటిల్‌మెంట్‌దరలు రూ.1,53,563గా కొనసాగాయి. పదేళ్ల అమెరికా బాండ్లు 4.263శాతంగా కొసాగాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు జూన్‌నెల సెటిల్‌మెంట్లకు సంబంధించి 4.18 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 94.56 డాలర్లుగా కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.56 శాతం క్షీణించింది. ఐసిఐసిఐబ్యాంకు 0.63శాతం, బిలియన్‌బ్రెయిన్స్ గారేజ్ వెంచర్స్ 0.93శాతం క్షీణించింది. ట్రెంట్ 3.33శాతంపెరిగితే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.83శాతం క్షీణించింది. ఆదిత్య బిర్లా మనీ 7.01శాతం పెరిగింది. మాస్టెక్ 3.26శాతం క్షీణించింది.

భెల్ 2.81శాతంపెరిగితే ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజి 7.81శాతం క్షీణించింది. డెక్కన్ గోల్డ్ మైన్స్ 13.18శాతం పెరిగింది. ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తిచూపించడమే ఇందుకు కీలకం. ఇక హాత్‌వే కేబుల్ డేటాకామ్ 4.49శాతం క్షీణించింది. స్టెర్లింగ్ విస్డమ్ రెన్యువబుల్ ఎనర్జీ 9.08శాతం పెరిగింది. ఇంటర్ ఆర్చ్ బిల్డింగ్ సొల్యూషన్స్ సంస్థ షేర్లుకూడా వారం ప్రారంభంలో 3.90 శాతం పెరిగాయి. పిఎన్‌జిఎస్ రేవా డైమండ్ జ్యుయెలరీ 0.56శాతం పెరిగింది. అక్షయ తృతీయ అమ్మకాలు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాలకు ఊతం ఇచ్చాయి.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభం 2014 కోట్లు

ముంబయి, ఏప్రిల్ 20: బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లో గణనీయంగా వృద్ధిని సాధించింది. 34.9శాతంపెరిగి రూ.2014కోట్లకు లాభాలు పెరిగాయి. నికర వడ్డీ ఆదాయం పెరగడమే లాభాల్లో వృద్ధికి దారితీసింది. పూణే కేంద్రంగా పనిచేస్తున్న ఈ బ్యాంకు అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.1493కోట్లు మాత్రమే సాధించింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం, రూ.18.9శాతం పెరిగి రూ.3702 కోట్లకు చేరింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 3116 కోట్లు సాధించింది. స్థిరాస్థిప్రమాణాలపరంగాచూస్తే ఎన్పీయేలు స్థూల రుణాల్లో 1.45శాతంగా ఉన్నాయి. అదే గత త్రైమాసికంలో 1.6శాతంనుంచి గణనీయంగా తగ్గించుకుంది. స్థూల ఎన్పీఎలు రూ.4245.97 కోట్లుగా ఉన్నాయి. ఇక నికర ఎన్‌పిఎలు కూడా పది బేసిస్ పాయింట్లు క్షీణించి 0.2వాతానికి చేరాయి. నికరంగా రూ.383.74 కోట్లుగా ఉన్నాయి. దీనివల్ల బ్యాంకు తక్షణ కేటాయింపులు రూ.617 కోట్లకు తగ్గాయి. గత ఏడాది ఇదేకాలంలో రూ.983 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈక్విటీ, డెట్ రంగాలనుంచి రూ.7500 కోట్లు నిధులు కూడా సమీకరించింది. దీర్ఘకాలిక ఇన్‌ఫ్రా బాండ్ల రూపంలో 2027లో రూ.10వేలకోట్లు సమీకరించాలనినిర్ణయించింది. అలాగే విదేశీకరెన్సీ బాండ్లరూపంలో 500మిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయించింది. బ్యాంకు లాభాలు పెరగడంతో షేర్లు కూడా 5.8శాతం పెరిగాయి.

19 పైసలు క్షీణించిన రూపాయి

ముంబయి, ఏప్రిల్ 20: డాలరుతో రూపాయి మారకం విలువలు వారం ప్రారంభంలో 19 పైసలు క్షీణించాయి. ట్రేడింగ్ ముగిసేనాటికి 93.10 రూపాయలుగా నమోదు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతుండటం, డాలర్ చెల్లింపులు పెరగడం వల్లనే రూపాయి క్షీణత ఉన్నట్లు నిపుణులు చెపుతున్నారు. ఫోరెక్స్ ట్రేడర్ల అంచనాలప్రకారం దేశీయ కరెన్సీ మళ్లీ ఒత్తిడికి లోనవుతోందని, అమెరికా, ఇరాన్‌లమధ్య నెలకొన్న వివాదాల ఫలితంగాను, హర్ముజ జలసంధి మూసివేత ఫలితాలు రూపాయి కరెన్సీని మరింత క్షీణింపచేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్‌బ్యాంకు ఫోరెక్స్ మార్కెట్ కౌంటర్లలో రూపాయి ట్రేడింగ్ 92.73 వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో92.70వరకూ సాగింది. ఒకదశలో 93.24 వరకూ దిగజారింది. చివరకు 93.10 వద్ద స్థిరపడింది. దీనితో 19 పైసలు క్షీణించినట్లు తేలింది. గత వారాంతంలో 28 పైసలు పటిష్టం అయి 92.91వద్ద ఫోరెక్స్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసింది.

భీమ్ యాప్‌లో ఇక సిబిల్ స్కోర్ ఫీచర్

ముంబయి, ఏప్రిల్ 20: భారత్ సొంత యూపీఐ పేమెంట్స్ యాప్ అయిన భీమ్, తన వినియోగదారులకు కొత్తఫీచర్ అందుబాటులోకి తెచ్చింది. ఇకపై రోజువారీ లావాదేవీలతో పాటు తమ క్రెడిట్ స్కోర్‌ను కూడా నేరుగా యాప్‌లోనే చూసుకునే వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు చెందిన భీమ్ సర్వీసెస్ లిమిటెడ్, ప్రముఖ క్రెడిట్ బ్యూరో ట్రాన్స్ యూనియన్ సిబిల్‌తో చేతులు కలిపింది. ఈ కొత్త ఫీచర్ ద్వారా యూజర్లు తమ సిబిల్ స్కోర్‌తో పాటు పూర్తి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌ను కూడా భీమ్ యాప్‌లోనే పొందవచ్చు. యూజర్ల భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి స్పష్టమైన అనుమతి తీసుకున్న తర్వాతే క్రెడిట్ సమాచారాన్ని అందిస్తారు. భీమ్ యాప్ వెర్షన్ 4.0.19, ఆపై వెర్షన్లు వాడుతున్న వారు ఈ సేవలను వినియోగించుకోవచ్చు.

కేవలం నగదు బదిలీలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఆర్థిక ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ ఫీచర్ ముఖ్య ఉద్దేశం. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ, సీఈఓ భవేశ్ జైన్ మాట్లాడుతూ భారతీయులుక్రెడిట్ విషయంలో కేవలం లావాదేవీలకే పరిమితం కాకుండా ప్రణాళికాబద్ధంగా ఆలోచిస్తున్నారు. ఈ దశలో వినియోగదారుల్లో అవగాహన పెంచడానికి ఈ ఫీచర్ ఒక ముఖ్యమైన ముందడుగని అన్నారు. యాప్‌లో సరళత, యూజర్ నియంత్రణ అనే ప్రాథమిక సూత్రాలనే ఇప్పుడు క్రెడిట్ సేవలకు కూడా విస్తరిస్తున్నామని ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ లలితా నటరాజ్ వివరించారు. భీమ్ యాప్‌లో బయోమెట్రిక్ అథెంటికేషన్ ఫీచర్‌ను ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టింది. దీనివల్ల 5,000 వరకు లావాదేవీలను వేలిముద్ర లేదా ఫేస్ రికగ్నిషన్‌తో పూర్తి చేసే సౌకర్యం కలిగింది. భారత్ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఇటీవలే 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్ టైమ్ పేమెంట్స్‌లో 49శాతం వాటాతో యూపీఐ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది జనవరి నెలలోనే యూపీఐ ద్వారా రూ. 28.33 లక్షల కోట్ల విలువైన 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఎన్‌పీసీఐ అభివృద్ధి చేసిన భీమ్ యాప్, 15కు పైగా భారతీయ భాషల్లో కోట్లాది మందికి భీమ్ యాప్ సేవలు అందిస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps

ong-5_ong-5.qxd 4/20/2026 11:34 PM Page 1

మండల టిడిపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

కొండేపి, ఏప్రిల్, 20, ప్రభాతవార్త

కొండేపిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామిఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్చేశారు మంత్రి స్వామి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడని అన్నారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి, బీసీ సెల్ నాయకులు బత్తుల నారాయణస్వామి, టిడిపి నాయకులు తానికొండ వెంకటేశ్వర్లు, గుండపనేని రామ్మూర్తి నాయుడు, దామా మురళి, అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తికి ట్రాక్టర్ అందించిన మిడ్ వెస్ట్

చీమకుర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఏపీ గ్రానైట్ మిడ్ వెస్ట్ ప్రవేటు లిమిటెడ్ సంస్థ చీమకుర్తి పురపాలక సంఘము నాకు ఒక ట్రాక్టర్‌ను అందించింది. సీసీఆర్ ఫండ్స్ ద్వారా రూ 9.62 లక్షలు లతో చెత్తను తరలించటానికి ట్రాక్టర్ మరియు ట్రైలర్ఇవ్వగా, సంతనూతల పాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్ ద్వారా బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏపి మిడ్వెస్ట్ ప్రవేట్ లిమిటెడ్ తరుపున సీజీఎం కె దామోదర్ రెడ్డి, ఎండీ సలీం, సీనియర్ మెకానికల్ మేనేజర్, డి జగదీష్ కుమార్ ,హెచ్ ఆర్ మేనేజర్, సిహెచ్ నరసింహ, ఫైనాన్స్ మేనేజర్ , వి వెంకటేశ్వర్లు ,ఎలక్ట్రికల్ ఇంజనీర్, మునిసిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షులు యం చలమయ్య, గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ల గంగాదర్, గొల్లపూడి కోటేశ్వరరావు , రావిపాటి రాంబాబు, అవనిగడ్డ శేషయ్య, గోరంట్ల అంజని దేవి, గొల్లపూడి రమాదేవి ,గంగల శివపార్వతి పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో మండవ మురళీకృష్ణ

ఒంగోలు, ప్రభాతవార్త

ప్రకాశం జిల్లా 1998 యంటిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన కార్యక్రమంను ఒంగోలు శ్రీ వికాస్ కోచింగ్ సెంటర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. ఏపీఆర్జేసీ పాలిటెక్నిక్ టిటిసి విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ విజేతలకు మండవ మురళీకృష్ణ బహుమతులు అందజేశారు. 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అన్ని అర్హతలు ఉన్న మమ్మల్ని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే మోహన్ రావు పి వీరయ్య జి చంద్రశేఖర్ రెడ్డి నంబూరి శ్రీరాములు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ఉలవపాడు ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం మండలంలోని కరేడు గ్రామంలో కరేడు గ్రామ టిడిపి అధ్యక్షుడు నేలటూరి ఆదాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరేడు నీటి సంఘం అధ్యక్షులు మెట్టా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి మర్రి బోయిన వెంకయ్య ,కరేటి గోపాల్ ఎస్సీ సెక్రెటరీ పర్రె శ్రీనివాసులు, సంకె పాలచంద్రరావు తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు, మల్లవరపు వెంకటరావు, చిరుతోటి సుబ్బారావు, ఉప్పిరెట్ల రామారావు, రేగలగడ్డ శ్రీనివాసులు, రేగలగడ్డ బ్రహ్మయ్య, పెల్లేటి యానాది, రామలింగం సురేష్ , వాసు, వెంకటేశ్వర్లు, కాటా బత్తిన మహేష్, పోలిరెడ్డి, కత్తి అంకమ రావు, తన్నీరు బ్రహ్మయ్య, రాచగాని కృష్ణ, చలంచర్ల వెంకటేశ్వర్లు, నంబూరు వెంకటేశ్వర్లు, సైకం కోటేశ్వరమ్మ, వల్లభుని రమణయ్య, కోటంగారి ప్రకాష్, పామంజి రాంబాబు, కత్తి కొండయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయారా?

ఉలవపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఈ పుట్టినరోజు గుర్తుంది కానీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మర్చిపోయారా అని 139 బీసీ కులాల రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు అధికారంలోకి రావడానికి బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న హామీ ఎప్పుడు నెరవేరుస్తారు అన్నారు మహిళలకు ప్రతినెల డబ్బులు ఇస్తానన్నారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు పరచకుండా పేదల భూములు ఎక్కడ ఉంటే అక్కడ బడాబడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాను అని గొప్పలు చెప్పుకోవటం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి అంటే అమరావతి ఒక్కటే కాదని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి తప్ప ప్రజలను మోసం చేయకూడదని అన్నారు. వెంటనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆందోళన కార్యక్రమాలు వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వివోఏలకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ

జె. పంగులూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త



స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపిఎం సి.హెచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వివోఏల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలియజేస్తూ నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివోఏలకు ఉచితంగా సమకూర్చి అందించిన 5జి స్మార్ట్ ఫోన్లు మండల నాయకుల చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భం గా రావు రమేష్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన వెలుగు ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో నేడు 89 లక్షల మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని నేతలు గుర్తు చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా అందిస్తున్న చీరలను వివోఏలకు మండల సమాఖ్య పాలకవర్గానికి మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్. తెలుగుదేశం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం శేఖర్, రామ సుబ్బా రావు, చింతల సహదేవుడు, బురెడ్డి. ఓబుల్ రెడ్డి, సింగర్, బత్తుల వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

జె. పంగులూరు ఏప్రియల్ 20 ప్రభాతవార్త



మండలంలోని ముప్పవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ నాయకులు కె.వి సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, చంద్రబాబు నాయుడు నాడు తెలుగుదేశం పార్టీని చేపట్టిన నాటి నుండి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా, నిరుపేదలకు అనేక పథకాలతో ఆదుకుంటూ మహిళల అభివృద్ధి చెందేలా వెలుగు ప్రాజెక్టు ద్వారా 89 లక్షల మంది మహిళలకు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని వివో ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించారన్నారు. ప్రజలకు అన్నదాన కార్యక్రమం, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు..కేకు కట్ చేసిన ఎమ్మెల్యే బి.ఎన్

చీమకుర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను సోమవారం తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం చేశారు. అనంతరం చీమకుర్తి లారీ యూనియన్ వారు అన్న క్యాంటిన్ కు లక్ష రూపాయలు విరాళంగా శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంల, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు తాగునీటి సమస్యకు
రూ.484 కోట్ల వ్యయంతో భారీ ప్రాజెక్టు

ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త

ఒంగోలు నగరవాసుల తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అమృత్2 ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మొత్తం రూ.484 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టును జూన్ మొదటి వారంలో ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే గుత్తసంస్థ ప్రతినిధులు నగరానికి వచ్చి స్ట్రక్చరల్ డిజైన్, మట్టి పరీక్షలు పూర్తి చేయగా, ప్రాజెక్టు డెవలప్‌మెంట్ విభాగం నుంచి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు యంత్రసామగ్రి సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నగరానికి దీర్ఘకాలంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. ప్రస్తుతం ఉన్న 12 ఓవర్ హెడ్ ట్యాంకులకు అదనంగా మరో 16 నిర్మించనున్నారు. రెండు నీటి శుద్ధి కేంద్రాలకు తోడు పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో మూడు ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. కొప్పోలులోని టిడ్కో ఇళ్ల సముదాయం, త్రోవగుంటలో 15 ఎంఎల్డీ చొప్పున, ప్రజారోగ్య కార్యాలయం సముదాయంలో 10 ఎంఎల్డీ సామర్థ్యంతో ప్లాంట్లు నిర్మించనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2055 నాటికి పెరిగే జనాభాకు సరిపడే విధంగా ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు ఏర్పాటు చేస్తుండగా, నల్లకాలువపై సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడుతున్నారు. ముందుగా ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం చేపట్టి, అనంతరం దశలవారీగా పాత పైపులైన్లను తొలగించి కొత్తవిని ఏర్పాటు చేయనున్నారు. ఒకేసారి పనులు చేపడితే నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని భావించి దశల వారీగా పనులు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఇదిలా ఉండగా 2016లో ప్రారంభమైన అమృత్1 ప్రాజెక్టు పనులు పూర్తికాకపోవడం వల్ల నగరానికి ఆశించిన ప్రయోజనం అందలేదని అధికారులు పేర్కొంటున్నారు. అప్పటి ప్రాజెక్టులో భాగంగా గుండ్లకమ్మ జలాశయం నుంచి పైపులైన్, ఫిల్టరేషన్ ప్లాంట్, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టినా, తరువాతి కాలంలో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం అమృత్2 నిధులతో పాత ప్రాజెక్టు పనులను కూడా పూర్తి చేసి యూఐడీఎఫ్ నిధులతో అనుసంధానం చేయాలని ప్రతిపాదించారు. దీంతో పాత, కొత్త ప్రాజెక్టుల పనులు ఏకకాలంలో పూర్తి చేసి నగరానికి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, ప్రభాతవార్త

ప్రజలు సంతృప్తి చెందేలా మీ కోసం అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలలో విశ్వాసం నింపేలా, వారిలో సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను సకాలంలో సహాయకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మీ కోసం కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న దృష్ట్యా అధికారులు మరింత చురుగ్గా వ్యవహారించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులతో వ్యవహరించే ధోరణి కూడా మర్యాదపూర్వకంగా ఉండాలని ఆయన చెప్పారు. తమ పరిధిలో పరిష్కరించలేని సమస్యలు ఉంటే ఆ విషయాలను అర్జీదారులకు వివరించాలని, తగిన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా ప్రజలు ఎండ భారిన పడకుండా మీ కోసం కార్యక్రమం నిర్వహణ సమయాన్ని కలెక్టర్ మార్చారు. ఇక నుంచి ప్రతి సోమవారంఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. అర్జీదారులకు ఉదయం అల్పాహారంకూడా ఏర్పాటు చేస్తామన్నారు.

బసవన్నకు ఘన నివాళిః మహాత్మా బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకుని గ్రీవెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి కలెక్టర్, జాయింట్‌కలెక్టర్, డీఆర్వో, ఇతర అధికారులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అభ్యుదయ వాది బసవన్న అందరికి ఆదర్శమని వారు కొనియాడారు. కార్యక్రమంలో డీఆర్వో బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, విజయజ్యోతి, మాధురి, కళావతి, డీపీవో వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈఓ చిరంజీవి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు

- మహిళ సమాఖ్య కార్యాలయంలో సెల్ ఫోన్లు ఏకరూప దుస్తులు పంపిణీ
- తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత చంద్రబాబు.. క్లస్టర్ ఇంచార్జి మల్లినీడి గోవిందరావు

బల్లికురవ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల సృష్టికర్త అమరావతి అభివృద్ధి ప్రదాత విజి నరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎన్టీఆర్ విగ్రహాల వద్ద కేకులను కోసి చిన్నారులు సైతం స్వర్ణాంధ్ర సృష్టికర్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దానికి మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళలు కేకు కోసి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా 41 మంది వివోఏలకు సెల్ ఫోన్లు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్లస్టర్ ఇంచార్జ్ మలినీడి గోవిందరావు మాట్లాడుతూ వెజినరీ నాయకత్వం, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు, ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పన, పరిపాలన దక్షత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకం అన్నారు. అనుక్షణం భవిష్యత్తుకు భరోసా కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన కొనసాగుతుందన్నారు. 1990లో హైదరాబాద్ను ఐటి హబ్ గా మారిస్తే, 2026 లో అమరావతి, లో టెక్ సవ్వి లీడర్గా క్వాంటం టెస్ట్, ఎకో సిస్టమును ప్రారంభించడం, బలమైన వ్యూహాలతో రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారించటం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజారావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, సీసీలు పేరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకిలో హిజ్రాల రౌడీ వసూళ్లకు చెక్ పెట్టాలి

- అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన నేతలు

అద్దంకి, ఏప్రిల్20, ప్రభాతవార్త

అద్దంకి పట్టణంలో హిజ్రాల రౌడీల రౌడీ వసూళ్లను పూర్తిగా నియంత్రించాలని అద్దంకి పట్టణ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో జాన్సన్, ఎమ్మార్వో శ్రీ చరణ్, మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర, సిఐ ఏ సుబ్బరాజు లకు వర్తకులు, ప్రజలతో ప్రజాసంఘాలు వినతి పత్రాలు అందజేశారు. అద్దంకి పట్టణంలో వ్యాపారస్తులు చిన్నాచితక షాపుల వద్ద హిజ్రాల వసూలు చేస్తున్న విధానం రౌడీఇజాన్ని తలపించేలా ఉందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. నాలుగు రోజుల కిందట వాళ్లు యాచించే క్రమంలో వారిలో వారు రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణలకు దిగారు. వీరిలో ఒకరు కడప రాయచోటి నుండి మరొకరు విజయవాడ నుండి రౌడీలను తెప్పించి అద్దంకి నాం ఎక్స్‌ప్రెస్ హైవే భవాని సెంటర్ నందు వందమందికి పైగా చేరి నానా దుర్భాషలాడుకుంటూ, దారుణంగా కొట్టుకొని అరగంట పాటు ట్రాఫిక్ జామ్ అయ్యే విధంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన హిజ్రాల చర్యలను ప్రజలు చీత్కరించుకున్నారు. పోలీసుల లాఠీచార్జితో పరిస్థితి చక్కదిద్దాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గురువారం భవాని సెంటర్లో కూరగాయల వ్యాపారి సిద్దయ్యను హిజ్రాలు డబ్బులు అడగ్గా ఇవ్వకపోవడంతో బూతులు తిడుతూ తూకం వేసే కాటాను లాక్కొని వెళ్లారు. ఈ విషయంపై అద్దంకి పోలీస్ స్టేషన్లో హిజ్రాలపైకేసు నమోదైనది. అద్దంకి పట్టణంలో చిన్నా చితక ఫంక్షన్‌ల వద్దకు వచ్చి 10వేలకు పైగా డిమాండ్ చేస్తూ ఇవ్వకుంటే ఫంక్షన్ వేదిక వద్ద శాపనార్థాలు పెడుతూ బూతులు తిడుతూ గుండాలను తలపించే విధంగా వ్యవహరిస్తున్నారు. అద్దంకి పట్టణం నుండి బయటకు వెళ్లే నలు వైపులా మార్గాలలో మోటార్ వాహన యజమానులకు ప్రత్యేకించి టూ వీలర్స్ వారిని ఆపి వాళ్లు ఇచ్చే లోపల జేబులో చేయిపెట్టి లాక్కుంటున్నారని వారు పేర్కొన్నారు. ఎవరి ఉపాధిలో వాళ్ళు గౌరవింగా జీవించాలి తప్ప రౌడీయిజంతో ముందుకు వెళ్లాలంటే కుదరదని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అన్నారు. కార్యక్రమంలో రంగశెట్టి సాంబశివరావు (లహరి), గట్టుపల్లి రామారావు, అత్తులూరి రమేష్, అరిగెల నాగరాజు, దామ హనుమంతరావు, బోజనపల్లి సత్యనారాయణ, చామర్తి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, కురిచేటి వెంకట సుబ్బారావు, గోవాడ శ్రీకాంత్, చెన్నుపల్లి నాగేశ్వరరావు, జయరాంరెడ్డి నర్రా కాంతయ్య పి సురేంద్ర, ఎన్ నాగేశ్వరరావు, కోటిలింగాచారి, శ్రీనివాసచారి, బ్రహ్మానందం, సామేలు, ఎర్ర స్వాములు, అవినీడి రంగా, చక్రవర్తి పాల్గొన్నారు.

శిద్దా జన్మదినం సందర్భంగా 132 మంది రక్తదానం

- ఘనంగా పారిశ్రామికవేత్త శిద్దా హనుమంతరావు జన్మదినోత్సవ వేడుకలు

సంతనూతలపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కృష్ణ సాయి గ్రూపు మేనేజింగ్ డైరక్టర్, పారిశ్రామిక వేత్త శిద్దా హనుమంతరావు 61వ జన్మదినోత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని పి.గుడిపాడు డొంక సమీపంలో గల కృష్ణ సాయి గ్రానైట్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌లో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో 132 మంది రక్తదానం చేశారు. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అదే విధంగా ఒంగోలు అగర్వాల్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. కృష్ణ సాయి గ్రూపుకు చెందిన 150 మంది ఉద్యోగులకు ఈ కంటి వైద్య శిబిరంలో చికిత్సలు అందించారు. వీరికి ఉచిత కంటి పరీక్షలు, మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని కృష్ణ సాయి గ్రానైట్స్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ శిద్దా భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిద్దా భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ కే.ఉదయభాను, జనరల్ మేనేజర్లు డి.రామ చంద్రారెడ్డి, రాజా, ఎం.రాంబాబు, క్వారీ మేనేజర్ కమలాకర్, తదితర మేనేజర్లు, ఇన్‌చార్జీలు, కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు. తదుపరి అన్నదాన వేడుకలు నిర్వహించారు.

కోట్లాది ఆంధ్రుల జన హృదయ నేత నారా చంద్రబాబు

- ఒంగోలులో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యేలు దామచర్ల ,ఉగ్ర నరసింహారెడ్డి

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

కోట్లాది ఆంధ్రుల జనహృదయనేతగా రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాతగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే ఊపిరిగా అన్ని వర్గాల ప్రజలకు బాసటగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ఆకాంక్షించారు. ఒంగోలు నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసన సభ్యుడు టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తరువాత ఒంగోలు నగరంలోని డి ఆర్ ఆర్ ఎం మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు. పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయం మరియు యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఒంగోలు టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి సమానంగా కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగేలా ప్రభుత్వం అనుకూల విధానాలు అమలు చేస్తోందని చెప్పారు. ఐటీ, పరిశ్రమలు, వ్యవసాయం రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు కొత్త విధానాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో రవాణా, రహదారి సదుపాయాలను విస్తరించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని టేబుల్, కుర్చీ బహుకరణ

బల్లికురవ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
మండలంలోని కొప్పెరపాడు ఉన్నత పాఠశాలకు, కొత్తూరు గ్రామానికి చెందిన జాన్ విక్టోరియమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె జ్యోతి నిర్మల, సోమవారం ప్రధానోపాధ్యాయుని టేబుల్, కుర్చీ బహుకరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ఎంసి సభ్యులు దమ్ము అంజయ్యలు, జ్యోతి నిర్మలకు చిరు సత్కారం చేసి అభినందించారు.

వాటర్ ట్యాంకును ఢీకొన్న లారీ.. క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్

బల్లికురవ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
అద్దంకి నార్కట్‌పల్లి రహదారిలో సోమవారం ఉదయం మండలంలోని రామాంజనేయపురం వద్ద ముందు వెళ్తున్న వాటర్ ట్యాంకును వెనుక నుండి లారీ ఢీకొంది. తమిళనాడుకు చెందిన లారీ టీఎన్57ఏపీ 1989 క్యాబిన్ ముందు భాగం నుజ్జు అయిపోయింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రెండుకాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న నామ్ ఎక్స్‌ప్రెస్ హైవే సిబ్బంది హైడ్రాను రప్పించి లారీ డ్రైవర్‌ను క్యాబిన్ నుండి బయటకు తీశారు. నామ్ అంబులెన్స్‌లో డ్రైవర్‌ను నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కందుకూరులో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కందుకూరు ఏప్రిల్ 20,ప్రభాతవార్త
ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి, సేవాకార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన చంద్రబాబు గొప్పతనాన్ని వివరించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో...
స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచారు. చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గొప్పతనాన్ని వివరించారు. తరతరాలు గుర్తుంచుకునే గొప్పనేతగా కితాబిచ్చారు. అమరావతి భవిష్యత్తుకు రూపకల్పన చేసినగొప్పదార్శికుడన్నారు. ఆయనకృషితో 33వేలఎకరాలు భూమి అమరావతికి దక్కిందన్నారు. అమరావతి, పోలవరం, ఐటీ కంపెనీలు, పోర్టులు ఏర్పాటుతో రాష్ట్రం పారిశ్రామికంగా ప్రగతిపథంలో ఉందన్నారు. కందుకూరులో జరుగుతున్న అభివృద్ధికి చంద్రబాబు చొరవేనన్నారు. కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే సహకారంతో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

చలివేంద్రం ప్రారంభం :
పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. వేసవిలో ప్రజల,ప్రయాణికుల కోసం మరిన్ని చలివేంద్రాలను వేర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

అన్నాక్యాంటీన్‌కు రూ.76 వేల విరాళం :
అనంతరం పట్టణంలోని అన్నాక్యాంటీన్ వద్ద ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. స్వీట్లు పంచారు. ఆహారపదార్థాలను వడ్డించారు. రుచి,నాణ్యతా ప్రమాణాలను చైర్మన్ కొండలరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నాక్యాంటీన్ ట్రస్టుకు సీఎం సతీమణి భువనమ్మ రూ.76లక్షలు అందచేసినట్లు తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలోని 269 అన్న క్యాంటీన్‌లకు ఊరట కలిగిందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేరూ.76వేలు,సీనియర్ తెదేపా నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు రూ.27 వేలు,ఉప్పుటూరి శ్రీనివాసరావు రూ.25వేలు, అల్లం వెంకటేశ్వర్లు రూ.7,600 రూపాయలు అన్నాక్యాంటీన్‌కు విరాళంగా ప్రకటించారు.

రూ. 4.27 కోట్లతో సీసీ రోడ్లు :
పట్టణంలోని పలు ప్రాంతాలలో సుమారు రూ.4.27కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే ఇంటూరి సోమవారం శంఖుస్థాపనచేశారు. సాయినగర్ 7 వ లైన్ వద్ద రూ.1.17 కోట్ల,రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద రూ.1.19కోట్లు,అంకమ్మతల్లి పెట్రోల్‌బంక్ వద్ద రూ.1.91కోట్లుతో ఆయా ప్రాంతాలలో నిర్మించబోవు సీసీ రోడ్లుకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి,మాదాల లక్ష్మినరసింహం,నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, రెబ్బవరపు మాల్యాద్రి, నాదెళ్ల వెంకటరమణయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో వాస్తవ సమాచారం సేకరించండి

- కందుకూరు తహసిల్దార్,చార్జి అధికారి పి.మురళి

కందుకూరు ఏప్రిల్ 20,ప్రభాతవార్త
2027జనగణనలో ఖచ్చితత్వంతో కూడిన వాస్తవసమాచారాన్ని సేకరించాలని కందుకూరు తహసిల్దార్ మరియు జనగణన చార్జి అధికారి పి.మురళి ఎన్యూమరేటర్స్‌కు సూచించారు. గత మూడు రోజులుగా కందుకూరు ఆర్డీవోకార్యాలయ ప్రాంగణంలో కందుకూరు మండల జనగణన ఎన్యూమరేటర్స్ మరియు పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం మండల చార్జి అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ జనగణన కార్యక్రమం 2దశలలో చేపట్టనున్నారు. తొలిదశలో ఏప్రిల్ 1 నుండి సెప్టెంబరు వరకు ఇల్లు నిర్మాణం, వసతులు, ఆహారం తదితర 33రకాల సమాచార సేకరణ ద్వారా హౌస్‌లిస్టింగు చేస్తారు. ఫిబ్రవరిలో జనాభా సేకరణ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా తొలిదశ కార్యక్రమం నిర్వహణలోభాగంగా చార్జి అధికారి మురళి మాట్లాడుతూ తొలి నిర్వహణలో చేపట్టాల్సిన మెళకువలను వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ పద్ధతిని వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఇందుకు అవసరమైన దశలనుతెలియజేశారు. జిల్లాస్థాయి ఫీల్డ్ ట్రైనర్ సిహెచ్.వి రమణమూర్తి ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన వివరాలను తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ చార్జి అధికారి కృష్ణవేణి, ట్రైనర్ డి కొండపనాయుడు సూపర్‌వైజర్ సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

దాత సహకారంతో భోజనశాల ఏర్పాటు

మార్టూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
మండలంలోని బొబ్బేపల్లి గ్రామమందున్న మోడల్ హెచ్‌ఈ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో స్థానిక దాతలు సాగిరెడ్డి పుల్లారెడ్డి, జీవీ చౌదరి, కోటా వినోద్, తాళ్లూరి పెద్దబ్బాయి, స్థానికుల సహకారంతో సుమారు 5 లక్షల వ్యయంతో భోజనశాల ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో భోజనశాలను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి.సాయి భార్గవి ప్రారంభించగా, మండల విద్యాశాఖ అధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్, స్కూల్ హెచ్‌ఎం కే.రంగస్వామి, హైస్కూల్ హెచ్‌ఎం బి.చలపతి, పాఠశాల సిబ్బంది సత్యవతి, కిరణ్ కుమారి, ఎన్.శ్రీనివాసరావు, వెంకట సుబ్బయ్య, సీఆర్పీ జి.రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కేజీబివి విద్యార్థినుల విజయోత్సవం

- కలెక్టర్ అభినందనలు, సత్కారం

మార్కాపురం,ఏప్రిల్ 20,ప్రభాతవార్త
ఏప్రిల్ 15న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మార్కాపురం జిల్లా కేజీబివి (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) ఇంటర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు ఈ రోజు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతను కలిసి తమ విజయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు. వారి కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో కేజీబివి ఇంటర్ కళాశాలలు అత్యధిక ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీసీ దాసరి అనిల్ కుమార్, జీసీడీవో హేమలత,కేజీబివి మార్కాపురం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, హెచ్‌ఎం పాడు ప్రిన్సిపాల్,పామూరు ప్రిన్సిపాల్, పుల్లలచెరువు ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల కృషిని కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ విద్యార్థినుల విజయాన్ని హర్షిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు.

అనుమలపల్లి జంక్షన్లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

- జన్మదిన కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

రాచర్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని అనుములపల్లి జంక్షన్‌లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని తెలిపారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా కొన్ని సంవత్సరాల పాటు ఉండాలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, భావితరాల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు చేతిలో ఉందన్నారు. పరిపాలన దక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎంతో అనుభవం ఉండటం వలన రాష్ట్రానికి పెట్టుబడులు రావడం జరుగుతుందన్నారు పేద ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఘనత కూడా ఆయనకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బి బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ జి జీవనేశ్వర రెడ్డి, టిడిపి పార్లమెంట్ కోశాధికారి ఏ శ్రీనివాసరెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షుడు ఎస్ వెంకటపతి, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

రాచర్ల, ఏప్రిల్ 20 పభాతవార్త
మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు. మైనర్ల వాహన వినియోగాన్ని నివారించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం కోసం ఈ సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. మైనర్ వాహనాన్ని నడిపిన, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు నేరానికి పాల్పడ్డ, తల్లిదండ్రులు లేదా వాహన యజమానులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే 12నెలలు వాహనాల లైసెన్సు రద్దు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తారని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బుద్ధ, దారపనేని

పామూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా వ్యాపింప జేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టీడీపీ నాయకులు బుద్ధ వెంకన్నతో కలిసి కనిగిరి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ముఖ్యమంత్రిని దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి బేషుగ్గా ఉందని, స్థానిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించబోతున్నామని వారు తెలిపారు.

పిల్లలు జంక్‌ఫుడ్ పదార్థాలు తినకూడదు

- ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య

పామూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ 0-6 సంవత్సరాల లోపు పిల్లలు తినడంవల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ళ పద్మజ, స్వయం కృషిసేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడా 2026 పక్షోత్సవాల కార్యక్రమం 1వ సచివాలయంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య మాట్లాడుతూ గర్భిణీలు, స్త్రీలు, బాలింతలు, పిల్లలు స్థానికంగా లభ్యమయ్యే పోషకాహారాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యం భాగా ఉంటుందని అన్నారు. అంగన్‌వాడీకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పిల్లల ఎదుగుదల, అభివృద్ధి సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయాన్ని తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. పిల్లల పోషణ ఎదుగుదల, మెదడు అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ళ పద్మజ, స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులుడాక్టర్ షేక్ నాయబ్ రసూల్‌లు అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. మీరు బాల్య వివాహం చూస్తూ మౌనంగా ఉంటే మీరు కూడా ఆ నేరంలో భాగమే అని అన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను తెలియజేశారు. టాటా ఫౌండేషన్ ప్రతినిధి గోపి మాట్లాడుతూ తల్లిపాల వల్ల ఉపయోగాలు, బాలింతలు, గర్భవతులు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు అనూష, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు గద్దె అనిత, కృష్ణవేణి, రామసుబ్బులు, షేక్ రామిజాబి, నాగవాణి, టి.అమల, తల్లులు, బాలింతలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

స్వీయ గృహగణనను నమోదు చేసుకోవాలి

తాళ్లూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
గృహ గణన ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ యాప్ పై అవగాహన పెంచుకొని స్వీయ గృహ గణన నమోదు చేసుకోవాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఎంపీడీఓ పి. అజిత లు అన్నారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన స్వీయ గృహగణన నమోదులో భాగంగా సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నాయకులు, పలువురు చేత స్వీయ గృహ నమోదు చేయించారు. యాప్‌పై అవగాహన ఉన్న ప్రతిఒక్కరూ స్వీయ గృహగణన, కుటుంబసభ్యుల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్య కమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాయకులు మానం రమేష్ బాబు,వలి,ఎంపీడీఓ కార్యాలయం అధికారులు మల్లికార్జునరావు, పౌల్,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభం

నాగులుప్పలపాడు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త
మండలంలోని మద్దిరాలపాడులో మండవ వెంకట్రావు మెమోరియల్ ఆద్వర్యంలో నిర్వహకులు గుమ్మడి సాయిబాబు నిర్వహిస్తున్న జాతీయ స్దాయి ఒంగోలు జాతిఎడ్ల బండలాగుడు పోటీలు సోమవారం పండగ వాతావరణంలో ప్రారంభమై నాయి తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76 పుట్టిన రోజు సందర్భంగా స్దానికశాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్ , పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లాగ్రందాలయ సంస్ద చైర్ పర్సన్ ముప్పవరపు సచిత్ర తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం క్రీడా ప్రాంగణం ప్రారంబించి ,జ్యోతి ప్రజ్వలన చేసారు అనంతరం మొదటి రోజు జరిగిన రెండు పళ్ళ విభాగంలో ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంబించారు. ఈ పోటీల్లో మొత్తం వివిద ప్రాంతాల నుండి 9 జతల ఎడ్లు పాల్గొన్నాయి తొలిజతగా సంతమాగులూరి మండలం కుందుర్తి గ్రామానికి చెందిన మాదాల శ్రీధర్ మెమోరియల్ మాదాల శ్రీదేవి రాజ మోనిక ఎడ్లజత 10 నిముషాల సమయంలో 2381 అడుగులు దూరం లాగాయి ఈపోటీలను ఆసక్తిగా తిలకించారు ఈ పోటీలకు యాంకర్స్ గా శ్రీనివాసరావు, సాయినాధరెడ్డి లు వ్యవహరించారు ప్రపంచ ప్రఖ్యాత గాంచిన ఒంగోలు జాతి గిత్తలను ప్రోత్సహించే విదంగా గ్రామీణ ప్రాంతంలో యజమానులను ఆదరించే విదంగా నిర్వహకులు గుమ్మడి సాయిబాబు ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండవ రవి,మాజీ జడ్ పి వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకటశేషయ్య, అడకా స్వాములు,పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య అద్యక్షులు మండవజయంతిబాబు, పోతినేని శ్రీనివాసరావు,ఇంటూరి శ్రీనివాసరావు, అడకాస్వాములు, దివి పున్నారావు, కావూరి వాసు,కామేపల్లి శ్రీనివాసరావు వివిద గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వరుసగా 9 బహుమతులు 30 వేలు,25వేలు,20 వేలు,15 వేలు, 12 వేలు, 10 వేలు ,9 వేలు,8 వేలు,7 వేలు అందచేయనున్నారు.

ఎనికపాడు పోలేరమ్మ ఆలయాన్ని పరిశీలించిన ఎస్సై అజయ్‌బాబు

సంతనూతలపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
సంతనూతలపాడు మండలం ఎనికపాడు పోలేరమ్మ ఆలయాన్ని సోమవారం నాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు పరిశీలించారు. ఆలయంలో చోరీలు జరగకుండా సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆలయ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. అదే విధంగా రాత్రి పూట కాపలా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం నందు హుండీ కానుకలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్.నాగేశ్వరరావు,స్థానిక నాయకులుకోతి కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం నరసింహ స్వామి చందన అలంకరణ

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



ఒంగోలు కల్చరల్ , ఏప్రిల్ 20 ప్రభాతవార్త
ఒంగోలు గుర్రం వారి వీధిలో కోదండరామస్వామి వారి సన్నిధిలో సోమవారం అక్షయ తృతీయ పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని నారసింహ స్వామికి చందనోత్సవాన్ని నయన మనోహరంగా జరిపించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముందుగా శ్రీ భూ వరాహ నారసంహ స్వామిని,లక్ష్మీ నారసింహస్వామి వారితో పాటుగా సీతారాముల ఉత్సవరులను, రామానుజుల వారిని అభిషేక పీఠంపై కొలువు తీర్చి తిరుమంజనాన్ని భక్తిరసభరితంగా జరిపించారు. అనంతరం శ్రీ భూ వరాహ నారసింహునితో పాటుగా లక్ష్మీ నారసింహుని ఉత్సవమూర్తులకు చందనోత్సవాన్ని నేత్ర పర్వంగా జరిపించి భక్తులకు దర్శనభాగ్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చందన అలంకరణలో శాంతి స్వరూపులుగా దర్శనమిస్తున్న దేవేరులను కనులారా తిలకించి పరవశులయ్యారు. అనంతరం స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాలు

ఒంగోలు కల్చరల్ , ఏప్రిల్ 20 ప్రభాతవార్త
ఒంగోలు బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక రంగారాయుడు చెరువు దగ్గర ఉన్న శుభప్రదం కమ్యూనిటీ భవనంలో ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తిశాస్త్రి, వటువులకు సామూహికంగా ఉపనయనలు ఘనంగా జరిపించారు. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి నిర్వహణలో ప్రతి సంవత్సరంవైశాఖమాసంలో ఉచిత సామూహిక ఉపనయనలు నిర్వహిస్తారు. అందులో భాగంగా సోమవారం అక్షయ తృతీయ పురస్కరించుకొని నూతన యజ్ఞోపవీతం ధరించే 20 మంది వటువులకు శుభ ముహూర్త సమయాన నూతన యజ్ఞోపవీతాన్ని, ధరింపజేసి గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో వటువుతల్లిదండ్రులు బంధువులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఒంగోలు బ్రాహ్మణ సేవాఅధ్యక్షులు సివియల్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు మద్దులూరి హరిప్రేమ నాథ్, కామరాజు గడ్డ కాశీ బాబు, కార్యదర్శి, మహంకాళి శేషయ్య,సహాయ కార్యదర్శి సముద్రాల భీమశంకర్ శాస్త్రి,ఆదిపూడి గిరిజశంకర్ శాండిల్య,కార్యవర్గ సభ్యులు గంజాంరంగనాథ ప్రసాద్ మైనంపాటి సాయికుమార్,శనగవరపు శివకుమార్, వ్యామజాల ప్రసన్నకుమార్,వాడరేవు రామమోహన్‌రావు. కొండ పాటూరిఅప్పారావు,ముక్తినూతలపాటి వాసు. బ్రాహ్మణ మహిళలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం స్ఫూర్తిదాయకం మంత్రి బాలవీరాంజనేయస్వామి

పొన్నలూరు ,ఏప్రిల్ 20 ,ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పొన్నలూరులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొని పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటాయన్నారు. చంద్రబాబు అంటే తెలుగు ప్రజలకు నమ్మకమని ఆ నమ్మకాన్ని నిలబెడుతూ ఆయన రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా అప్పులకు వడ్డీ లు కడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, తన కృషి,దూరదృష్టితో దేశంలో అగ్ర నాయకుడిగా ఎదిగిన చంద్రబాబు ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి, దానికి అనుగుణంగా పాలనా వ్యవస్థలను రూపకల్పన చేసి అమలు చేసే ఆయన నాయకత్వం ప్రత్యేకమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు,మండల పార్టీ నాయకులు కర్నా కోటిరెడ్డి, జనసేన కొండపి నియోజకవర్గ ఇంచార్జ్ కనపర్తి మనోజ్ కుమార్, గుమ్మళ్ల వెంకటరావు, మాజీ సర్పంచ్ మండవ రామయ్య,పల్లపోతు ప్రసాద్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణానికి భూమి

పొన్నలూరు ,ఏప్రిల్ 20 ,ప్రభాతవార్త
మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శ్రీ కోదండరామస్వామి వారి ఆలయ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజా కార్యక్రమాలను వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య నిర్వహించగా, మంత్రి ప్రత్యేక పూజలు చేసి ఆలయ నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాముల వారి ఆలయ నిర్మాణం గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

తాళ్లూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి,ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక మండల కార్యాలయాల సముదాయం వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా భారీ కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూరాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్తో ప్రజలకు మరి ఎంతో ఉన్నతంగా సేవలు అందించాలని ప్రగాఢంగా దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. రాజకీయంలో 40 సంవత్సరాలకు పైగా అనుభవం ఉండి 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి దేశ దేశాలలో మేధాశక్తిమంతుడుగా ప్రఖ్యాతి పొందిన చంద్రబాబు నాయుడు విజన్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలడన్నారు. విజనరి ఉన్న నేతగా 76 ఏళ్ల నవ నాయకులు మన యువతకు స్ఫూర్తి ప్రదాత ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కర్త సాంకేతిక విప్లవాన్ని అందించిన మహర్షి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి,మానం రమేష్ బాబు,గొల్లపూడి వేణుబాబు, ఐవెంకటేశ్వరరెడ్డి,కైపు రామకోటి రెడ్డి,రాచకొండ వెంకట్రావు,వెలుగు సుబ్బారావు,బొడ్డు హనుమారెడ్డి, కైపు నాగార్జున రెడ్డి,వలి ఐవి సుబ్బారెడ్డి, సానె సురేష్,శివనాగిరెడ్డి, విద్యాసాగర్,వెంకటరెడ్డి, యాతం శ్రీనివాస్ రెడ్డి,కళ్యాణ్ చక్రవర్తి,సుబ్బారెడ్డి,రామయ్య, కె. పేరిరెడ్డి, సీ హెచ్ వీర నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, బేరి,మాలిక్,తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకువాలి

తాళ్లూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
మండలంలోని మాధవరం గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని అదే కాలనీ చెందిన పోలె పోగు మార్కు భవనాన్ని ఆక్రమించుకొని నివాసంగా ఏర్పాటు చేసుకునే నివసిస్తున్నాడు అతనిపై చర్యలు తీసుకొని ఖాళీ చేయించాలని ఇన్ చార్జ్ తహసీల్దార్ జి. ఫణీంద్ర కు పీజీఆర్ఎస్ లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు విన్నత పత్రం అందజేశారు. భవనం,స్థలాన్ని ఖాళీ చేయాలని శుభకార్యములు నిర్వహించేందుకు అవసరంగా ఉంటుందని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా దౌర్జన్యానికి పాల్పడుతున్నాడన్నారు. కమిటీ హాలుకు తనకు పట్టా ఇచ్చారని చెబుతున్నాడు .ప్రభుత్వ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాలుకు పట్టా లేకపోయినా దౌర్జన్యంగా ఆక్రమించుకొని నివాసం ఉంటున్నాడు. దీనివల్ల కాలనీలో శుభకార్యాలు చేసుకునేందుకు ఎస్సీలు ఇబ్బందులు పడుతున్నారు. అతను రౌడీ షీటర్‌గా ఉండి కాలనీ వాసులపై దౌర్జన్యానికి పాల్పడుతూ ఖాళీ చేయనని బెదిరిస్తున్నాడు. ప్రభుత్వం నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆక్రమించిన పాలేపోగు మార్కుపై తగు చర్యలు తీసుకొని కమ్యూనిటీ హాల్ ను ఎస్సీ కాలనీ వాసులకు అప్పగించాలని కోరారు. విన్నతపత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాయకులు మానం రమేష్ బాబు, సోము శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పాలె పోగుదాసు, ఉన్నారు.

mrk-7_mrk-7.qxd 4/21/2026 12:31 AM Page 1

మార్కాపురం వార్త

మార్కాపురం పీజీఆర్ఎస్‌కు 204 వినతులు

- ఆలస్యం లేకుండా పరిష్కారం చేయాలి
- ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాలను ఆశ్రయించడం ఆందోళనకరం
- కలెక్టర్ ఎం.విజయ సునీత

మార్కాపురం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
మార్కాపురం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుంచి విస్తృత స్పందన లభించింది. ఈ సందర్భంగా మొత్తం 204వినతులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. వీటిలో రెవెన్యూ సంబంధిత 126వినతులు, ఇతర సమస్యలకు సంబంధించిన 78వినతులు వచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాలను ఆశ్రయించడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ఈ ధోరణి నివారించాలంటే భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం అత్యవసరమని తెలిపారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రతి వినతిని గడువులోపు పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజల సమస్యల పట్ల సున్నితంగా స్పందిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజలకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు ప్రభాకర్, శివరామిరెడ్డి, మైనింగ్ శాఖ జిల్లా ఎడి రవివర్మ, ఐసిడిఎస్ ఇంచార్జ్ పీడీ పద్మావతి, ప్రాంతీయ రవాణా శాఖ అధికారి రాంబాబు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంచార్జ్ అధికారి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

కంభం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన కేకును కట్ చేసి చంద్రబాబునాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకొని కందులాపురం సెంటర్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. భావితరాల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు చేతిలో ఉందన్నారు పరిపాలన దక్షుడు చంద్రబాబు అన్నారు ముఖ్యమంత్రిగా ఎంతో అనుభవం ఉండటం వలన రాష్ట్రానికి పెట్టుబడులు రావడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఘనత కూడా ఆయనకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తురిమెళ్ళలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

కంభం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త
మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షులు నారిశెట్టి కరుణాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని అన్నారు. టిడిపి పార్టీ కార్యకర్తల అభ్యున్నతి గురించి ఆలోచించే పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యకర్తలకు ప్రాధాన్యతనిస్తారని అన్నారు. నిత్యం ప్రజలకోసం పరితపించే చంద్రబాబు నాయుడు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి గోపాల్ రెడ్డి, భూత్ ఇంచార్జ్ ఆదినారాయణ,రంగనాయకులు, మాగం జనార్ధన్, ఉదయగిరి హరిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ సెక్రటరీగా వల్లభనేని

మార్కాపురం టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
జిల్లా కేంద్రమైన మార్కాపురం బార్ అసోసియేషన్ సెక్రటరీగా సీనియర్ న్యాయవాది, పెద్ద దోర్నాలకు చెందిన వల్లభనేని కాశయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధక్షులుగా ఎస్ కె. మహబూబ్ అలీ, సంయుక్త కార్యదర్శిగా కడియం రామయ్య, మహిళా సెక్రటరీగా ఆకుల ఉషారాణి, కోశాధికారిగా తంగిరాల కమల పద్మజలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక్క అధ్యక్ష పదవికి తప్ప మిగతా పదవులన్నిటికి ఒక్కక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఈ పదవులన్ని ఏకగ్రీవమయ్యాయి. ఇదిలా ఉండగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులు ఎమ్.శివ శంకర్‌రెడ్డి, కె ఎల్ రాజులు పోటీలో వుండడంతో అధ్యక్ష పదవికి అనివార్యంగా ఎన్నిక జరుగనుంది.

"జనగణన" సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మార్కాపురం డివిజన్ అభివృద్ధి అధికారి బి.బాలునాయక్

మార్కాపురం టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా పరిధిలోని అన్ని మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీలలోని పంచాయితీ అభివృద్ధి అధికారులు మంగళవారం నిర్వహించనున్న "జనగణన" సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కాపురం డివిజన్ అభివృద్ధి అధికారి శ్రీ బి.బాలునాయక్ కోరారు. మార్కాపురం జిల్లా లోని అందరూ పంచాయతీ అభివృద్ధి అధికారులకు మరియు స్వర్ణ గ్రామము సిబ్బంది తమకు సంబంధించిన గ్రామపంచాయతీలలో "జనగణన కార్యక్రమం" (సెన్సెస్)కు సంబంధించి దండోరా వేయటం ద్వారా,గ్రామ పంచాయతీలలో ర్యాలీలు నిర్వహించడం ద్వారా ప్రజలందరికి విస్తృత ప్రచారం చేసి అందరినీ మొబలైజ్ చేయాలని సూచించారు.

శభాష్ పోలీస్..

- పోగొట్టుకున్న సొమ్మను గంటల వ్యవధిలోనే రికవరీ భాధితురాలికి అప్పగింత

త్రిపురాంతకం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చెన్ను బోయిన సౌభాగ్యం /ఁ భూమయ్య, వయసు 29 సంవత్సరాలు, కులం యాదవ, అను ఆమె ఈరోజు మధ్యాహ్నం రాజస్థాన్ స్వీట్ షాప్ మరియు బేకరీ వద్ద తినుబండారాలు కొనుగోలు చేసే క్రమంలో పరుసు పోగొట్టుకుని పోలీస్ స్టేసన్ కు రాగ తక్షణమే ఎస్ఐ శివరామయ్య తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని ప్రేరేపించ వారు కెమెరాలు పరిశీలించి, పోయిన సొమ్మును గంటల వ్యవధిలోనే చేదించి పర్సు ను అందులో ఉన్న రూ.10వేల నగదును పోగొట్టుకున్న ఆమెకు అప్పగించారు ఈ సందర్భంగా ఎస్ఐ శివరామయ్యను తన సిబ్బందిని శభాష్ పోలీస్ అని పలువురు అభినందిచారు

ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎంఈఓ

మార్టూరు,ఏప్రిల్ 20, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం బొబ్బేపల్లి గ్రామంలోని పడమర ఎస్సీ కాలనీ నందు మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యా కానుక కిట్స్, తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పోషకాహారం, ఉన్నత విద్యావంతులు, అనుభవకులైన టీచర్లచే విద్యాబోధన వంటి ఇంకా అనేక ఉచిత సేవలను ప్రభుత్వం అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకొని స్థానిక సమీప పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించి విద్యాబోధన చేయించాలని, వేలకు వేలు ప్రైవేటు పాఠశాలలకు ఫీజుల రూపంలో కట్టి అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల టీచర్ పి.రమాదేవి, సీఆర్పీ జి.రమేష్ పాల్గొన్నారు.

ఉద్యోగాల పండుగ

మార్కాపురం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
మార్కాపురం పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల పండుగగా మారింది.బి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.ఏపీస్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు యువత నుండి విశేష స్పందన లభించింది.ఈ మేళాలో సుమారు 74 ప్రముఖ ఎంఎన్‌సీ,సాఫ్ట్‌వేర్ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు విస్తృత స్థాయిలో అవకాశాలు కల్పించాయి. మొత్తం 2,332 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 1,338 మంది ప్రతిభావంతులు ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషంగానిలిచింది. ఎంపికైన అభ్యర్థుల కు సాయంత్రం నియామక పత్రాలు అంద జేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించామని తెలిపారు. త్వరలోమరిన్ని ఉద్యోగ అవకాశాలను అందు బాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా వెనుకబడిన మార్కాపురం ప్రాంత యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు మరియు వారితల్లిదండ్రులకు భోజన సదుపాయం కల్పించడం కూడా నిర్వాహకుల బాధ్యతనుప్రతిబింబించింది.నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ,నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరంకృషిచేస్తామని హామీ ఇస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

లక్ష తులసి దళాలతో వరాహ లక్ష్మీ నరసింహునికి పూజలు

సింగరాయకొండ, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి గాంచిన పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామికి లక్ష తులసీదళాలతో విశేష పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి మూలవిరాట్‌ను చందనంతో ప్రత్యేకంగా అలంకరించి,స్వామివారి ఉత్సవమూర్తుల వద్ద వేద పండితుల మంత్రోచ్చరాణాల మధ్య లక్ష తులసీదళాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ సన్నె బోయిన శ్రీనివాసులు నాయుడు, అర్చకులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మీ నరసింహచార్యులు, ఉదయగిరి సుదర్శనచార్యులు, పాలక వర్గం సభ్యులు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదు

- కలెక్టర్ ఎం విజయ సునీత పాలిసెట్‌పై కలెక్టర్ కఠిన ఆదేశాలు

మార్కాపురం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న పాలిసెట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను కఠినంగా ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో పరీక్షల ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా, త్రాగునీరు, వైద్య సదుపాయం, రవాణా కోసం బస్సుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.జిల్లాలోని మార్కాపురం, పొదిలి, కనిగిరి, గిద్దలూరు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.అలాగే ఈ నెల 24వ తేదీన జరగబోయే ఏపీఆర్‌జేసీ, డీసీ పరీక్షలను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ వలియా,ఏపీఆర్‌జేసీ జిల్లా కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, మార్కాపురం ఆర్టీసీ డిఎం లావణ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదినం సందర్భంగా జాబ్ మేళా

- యువతకు ఉపాధి దిశగా మరో అడుగు మోక్షజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు
- స్థానిక నేతల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ

మార్కాపురం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త
నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని బి కన్వెన్షన్ హాల్‌లో జాబ్ మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఏర్పాట్లు చేశారు.హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.జిల్లాఅధ్యక్షుడు సోమిశెట్టి రామచంద్రయ్య పర్యవేక్షణలో కార్యక్రమం సజావుగా జరిగింది.మోక్షజ్ఞ ఫౌండేషన్ ద్వారా తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రాణదాతలు కండి అనే సందేశం తో సేవాస్ఫూర్తిని చాటారు.ఈ సందర్భంగా మోక్షజ్ఞ ఆర్గనైజర్ క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావుసహాపలువురు నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఎల్. శ్రీనివాసులు,బచ్చు రాంప్రసాద్,సముద్రాల రమేష్,భాస్కర్, మొగిలి లక్ష్మీ సుబ్బయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆర్యోగంగా ఉండాలి

యర్రగొండపాలెం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్న క్యాంటీన్ వద్ద సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయన స్థానిక అన్న క్యాంటీన్ వద్ద పేదలకు ఉచిత టిఫిన్, ఉచిత భోజనం ఏర్పాటు చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎరిక్షన్‌బాబు కోరారు.త్రిపురాంతకం సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారి కేక్ కట్ చేసి ఒకరిని ఒకరు తినిపించుకొని ఆనందం పంచుకున్నారు. మధ్యాహ్నం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పుట్టిన రోజు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు రాష్ట్ర ప్రజలకు పండుగ రోజేనంటూ కొనియాడారు. ముఖ్యమంత్రి రెండేళ్ళ కాలంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలనుపూర్తి చేసిన విజనరీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెరూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున, సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, టీడీపీ ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ ముస్లిం నేత షేక్ ఇస్మాయిల్, పేరం రమణారెడ్డి, మాగులూరి వెంకటేశ్వర్లు, కేశనిపల్లి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

దోర్నాలలో ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన గూడూరి ఎరిక్షన్‌బాబు

పెద్దదోర్నాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
పెద్దదోర్నాల వీఎం గ్రాండ్ ఇన్‌లో సోమవారం టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు అధ్యక్షతన యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గూడూరి ఎరిక్షన్‌బాబు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులకు, కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడికి ప్రతి కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏరువా మల్లిఖార్జునరెడ్డి, బట్టు సుధాకర్‌రెడ్డి, జడి లక్ష్మయ్య, వల్లభనేని కాశయ్య, దొడ్డ శేషాద్రి, గుండారెడ్డి, వెంగల్‌రెడ్డి, ఎస్సీ నాయకులు చంటి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

హనుమంతునిపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కటికల భాగ్యని అభినందించిన జిల్లా కలెక్టర్

హనుమంతునిపాడు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
హనుమంతునిపాడు మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకేషనల్ జూనియర్ కాలేజీ ఇంజనీరింగ్ గ్రూపు నందు కటికల భాగ్య 1000 కి 990 మార్కులు సాధించి స్టేట్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత, ఏపీ సీ అనిల్ కుమార్, జీసీడీవో హేమంత్ కటికల భాగ్యని అభినందిస్తూ పై చదువులు భాగా చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు ప్రారంభించిన మన్నే రవీంద్ర ఉదయ్ ఆసుపత్రి శిలాఫలకం వద్దనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది
- మన్నే రవీంద్ర

యర్రగొండపాలెం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
యర్రగొండపాలెంలో ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర స్థానిక ఉదయ్ ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీజాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చెకూరి ఆంజనేయులు అధ్యక్షత వహించగా, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆసుపత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సోమవారం ఉదయం 10గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కేక్ కటింగ్‌ను నాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు యర్రగొండపాలెం పర్యటనకు వచ్చిన సందర్భంగా ఉదయ్ మల్టీప్లెక్స్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఆ ప్రారంభ శిలాఫలకం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. యర్రగొండపాలెంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబునాయుడుతో నాకు విడదీయరాని బంధం ఉందని చంద్రబాబునాయుడు అభిమానిగా రాజకీయ ఆరగేట్రం చేసిన నేను జీవిత కాలం తెలుగుదేశం పార్టీతోనే ప్రయాణం చేస్తానని తెలిపారు. స్థానికంగా ఇక్కడి రాజకీయాలలో అన్ని విధాలుగా తట్టుకొని నిలబడే ఎస్సీ నాయకులు లేకపోవడంతో ప్రతి సారి వలస నేతలకే సహకారం అందించానని పేర్కొన్నారు. సుసాధ్యమనుకుంటున్న వెలుగొండ ప్రాజెక్టు ప్రారంబం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లకే ఇచ్చిన హామీలను అమలు పరిచిన ధీశాలి చంద్రబాబు అని అన్నారు. ఆయన వారసుడిగా లోకేష్‌బాబు పరిణితి చెందిన నాయకుడిగా ఆయన పాలన సాగిందని భవిష్యత్తులో తండ్రికి తగ్గ తనయుడిగా ఒక వెలుగు వెలుగుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు, ముస్లిం మైనార్టీ విభాగపు నాయకులు షేక్ జిలాని, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి లింగయ్య, పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వెన్నా వెంకటరెడ్డి, యర్రగొండపాలెం మండల రైతు విభాగపు నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, మండల బీసీ నాయకులు మేకల బాదరయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు వెంకటేశ్వర్లు చౌదరి, వెంకరెడ్డి, పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలుభారీగా పాల్గొని చంద్రబాబునాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు.

బడి మానకుండా చదివితేనే ఉన్నత భవిష్యత్తు

- అంగన్‌వాడీ చిన్నారులకు, విద్యార్థులకు ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ పిలుపు

పెద్దదోర్నాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
అంగన్‌వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు బడి మానకుండా క్రమం తప్పకుండా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు విద్యపై ఆధార పడి ఉంటుందని, చిన్న వయసు నుంచే చదువుపై ఆసక్తిపెంచు కోవాలని ఆయన తెలిపారు. మండలంలోని అయినముక్కల ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రం నుండి 11 మందిని ఎస్సీ మండల పరిషత్ పాఠశాలలో చేర్చుకునే కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మస్తాన్ నాయక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు పిల్లల భౌద్ధికాభివృద్ధికి పునాది వంటివని పేర్కొన్నారు. ఆయన తల్లిదండ్రులు కూడా నిరంతరం పాఠశాలకు పంపిస్తూ వారి చదువుపై శ్రద్ధ చూపాలని కోరారు. విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పాఠశాల హెడ్‌మాస్టర్ జడ్డా సుబ్బారావు, ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త జడి లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు ఎస్.సైమన్, ఎస్‌కే రెహనా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

8_8.qxd 4/21/2026 12:30 AM Page 1

చెవిరెడ్డి కనిగిరి పర్యటనకు ఘన స్వాగతం

- దద్దాల చేతుల మీదుగా సన్మానం

కనిగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కనిగిరి పర్యటన సందర్భంగా పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కొత్తూరు ఆంజనేయులు స్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో చెవిరెడ్డిని దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, సూరసాని మోహన్‌రెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ, పులి శాంతి, తమ్మనేని సుజాత, సిరుప గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, కాసుల పెద్ద గురవయ్య, శ్యామల సాంబిరెడ్డి, కలికాయి నారాయణ, రేగుల బాలయ్య చౌదరి, అచ్చాల శ్రీనివాసులురెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, మూలే యోగిరెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, భూమిరెడ్డి రామచంద్రారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లెల వెలుగొండయ్య, ఆవుల నారాయణరెడ్డి, ఏకుల వెంకట సుబ్బారెడ్డి, తమ్మినేని రమణారెడ్డి, కోడూరు పెద్దిరెడ్డి, పోతిరెడ్డి రమణారెడ్డి, ప్రతి సురేష్‌రెడ్డి, దేవిరెడ్డి నారాయణరెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి, మల్లెల నాగేందర్‌రెడ్డి, లైలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బత్తాల తోటల సమగ్ర యాజమాన్యంపై రైతులకు శిక్షణ

కనిగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కనిగిరి మండలంలోని బల్లిపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సోమవారం బత్తాయి తోటల సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులతో ఉద్యాన అధికారిణి విష్ణు ప్రియ మాట్లాడుతూ బల్లిపల్లి గ్రామంలో సుమారు 60 ఎకరాల్లో బత్తాయి పంట సాగులో ఉందని, రైతులకు ఆధునిక పద్ధతులు తెలియజేయడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదవీ విరమణ చేసిన ఉద్యానశాఖ శాస్త్రవేత్త నారాయణ, విష్ణుప్రియ మాట్లాడుతూ పండ్ల తోటల సాగుకు ముందు నీరు, మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, వాటి ఫలితాల ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. బత్తాయి మొక్కలను నర్సరీల నుంచి తీసుకునేటప్పుడు వైరస్, తెగుళ్ల లేని ఆరోగ్యవంతమైన మొక్కలను మాత్రమే ఎంపిక చేయాలని చెప్పారు. డ్రిప్ పద్ధతిలో నీటిని అందించడం ద్వారా మంచి దిగుబడులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. చిక్కు, ఎండు కొమ్మలను ప్రతి సంవత్సరం కత్తిరించి, అనంతరం బ్లైటాక్స్ పేస్ట్‌ను పూయాలని సూచించారు. అలాగే సంవత్సరానికి మూడు సార్లు బ్లైటాక్స్, స్ట్రెప్టోమైసిన్ మందులను కలిపి పిచికారి చేయడం ద్వారా బంక తెగుళ్లను నియంత్రించవచ్చని వివరించారు. బత్తాయి పంటలో సాధారణంగా కనిపించే పురుగులు, వ్యాధుల నియంత్రణ పద్ధతులను కూడా వివరించారు. తదుపరి గ్రామంలోని బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు ప్రత్యక్షంగా సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్లిపల్లి, టమటంవారిపల్లి గ్రామాలకు చెందిన రైతులు, వీపీఏ రాజశేఖర్ పాల్గొన్నారు.

దళితులకు మాయ మాటలు.. అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం

కనిగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకవర్గాలు తరువాత వారిని పూర్తిగా విస్మరిస్తున్నాయని డిహెచ్‌పీఎస్ మార్కాపురం జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ ఆరోపించారు. సోమవారం కనిగిరిలోని దర్శి చెంచయ్య భవన్‌లో ఈ నెల 22న జరగనున్న డీహెచ్‌పీఎస్ మార్కాపురం జిల్లా మహాసభల కరపత్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జీపీ రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళిత బహుజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొడుతూ కుల, మత బేధాలను పెంచుతోందని దీని వల్ల సమాజంలో విభజన వాతావరణం ఏర్పడుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పి అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా దళితుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండయ్య, సల్మాన్, ఎఫ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

కనిగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఖాజా రెహమాన్, చెన్న కోమలి దేవి, బుల్ల బాలబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పేదలకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు సేవ చేయడం ద్వారా నాయకుడి జన్మదినాన్ని అర్థవంతంగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఫిరోజ్, అహమ్మద్, అచ్చాల రవి, షేక్ అఖిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాల ప్రచారం.. వైఎస్సార్‌సీపీ కార్యచరణతో ముందుకు

కనిగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఒంగోలు జిల్లా పార్టీకార్యాలయంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్రప్రచార విభాగం జోన్-4 విస్తృత స్థాయి సమావేశానికి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ స్థాయి వరకు ప్రజలకు వివరించడంలో ప్రచార కమిటీ సభ్యులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించారని సూచించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు ఇచ్చే విధానాలపై దృష్టి పెట్టాలని, గతంలో ప్రసాదించిన అభివృద్ధి నమూనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, చుండూరి రవి, జూపూడి ప్రభాకర్, కాకుమాను రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, భువనగిరి వెంకటయ్య, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఫైదాల రామ్మోహన్‌రెడ్డి, మిరియం రామారావు చౌదరి, యాట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దర్శి శాఖ కార్యాలయం ప్రారంభం

దర్శి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

స్థానిక పొదిలి రోడ్డులోని పీజీఎన్ కాంప్లెక్స్ మొదటి అంతస్తులో షాపు నెంబర్ 1లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దర్శి శాఖ కార్యాలయం కోరే బాల రంగసాయి చేతుల మీదుగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే.యల్ల మందారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాసరెడ్డి, దర్శి శాఖ చైర్మన్ డి.వరప్రసాద్‌రావు, కో చైర్మన్ వి.జనార్ధన్‌రెడ్డి, కన్వీనర్ డి.వెంకటరెడ్డి, అధ్యక్షులు సీహెచ్ బసవయ్య, ప్రధాన కార్యదర్శి జి.వేణు, ట్రెజరర్ సీహెచ్ తిరుపతిరెడ్డి, డైరక్టర్స్ ఎస్‌కే ఖాదర్ మస్తాన్, ఎం.బ్రహ్మారెడ్డి, పి.పెద్దిరాజు, ఎస్ఎస్‌సీహెచ్ సుబ్బారావు, జే.సుశీల, ఆర్.నారాయణ, డి.నాగరాజు, ప్రేమ్ కుమార్, మోషే, ఎన్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సంతమాగులూరులో మంత్రి పర్యటన

సంతమాగులూరు, ఎఫ్రియల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంతమాగులూరు మండలంలోని కొప్పరం, కొమ్మాలపాడు గ్రామాలలో మంగళవారం పర్యటించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు చేవూరి వాసిరెడ్డి, కార్యదర్శి అనంతవరపు దేవదానం (దేవా) ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కొప్పరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, 10:30 గంటలకు కొమ్మాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన కాపు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని వారు తెలిపారు.

దర్శి నియోజకవర్గంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

దర్శి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

దర్శి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చంద్రబాబు జన్మదిన వేడుకలు దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగాయి. ఊరూరా జెండాలను ఎగురవేసి చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్‌లు కట్ చేశారు. అన్నదానాలను ఏర్పాటు చేశారు. టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు. అందులో భాగంగా ముండ్లమూరు మండలంలోని ఉల్లగల్లులో చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేశారు. అదే విధంగా దర్శి పట్టణంలో గడియార స్తంభం సెంటర్లో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కూటమి నేతల ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అన్న క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. అదే విధంగా దర్శి మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో చంద్రబాబు బర్తడే వేడుకలు ఘనంగా నిర్వహించి టీడీపీ జెండా ఆవిష్కరించారు. దర్శి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు అసిస్ట్ సేవా సంస్థ సహాయ సహకారంతో 150 మంది బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేశారు. దర్శి ఎంపీడీవో కార్యాలయం నందు డ్వాక్రా సంఘాల నాయకులకు స్మార్ట్ ఫోన్‌లు పంపిణీ చేశారు. ఇలా అన్ని మండలాలలో గ్రామ, గ్రామాన చంద్రబాబు జన్మదిన వేడుకలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సాగాయి. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ బాబు వచ్చారు . మనకు భరోసానిచ్చారు. పల్లెలు పట్టణాలు అభివృద్ధిలో వెలుగుతున్నాయి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రతి ఇంట్లో కూటమి ప్రభుత్వ ఫలాలు అందాలని ప్రతి ఒక్కరికి చేరాలని 75 సంవత్సరాలు జన్మదినం జరుపుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నవ యువకునివలే ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నారు. అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న మరికొన్ని సంవత్సరాలు చంద్రబాబు నాయకత్వం మనకు ఉండాలని కోరుకుంటూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఇంటికి చంద్రన్న ఫలాలు అందేందుకు ప్రతి ఒక్కరం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ మరిన్ని జన్మదినాలు ఆయన జరుపుకోవాలని కోరుకుంటూ దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి చేసే బాధ్యత నేను తాసుకుంటానని చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మేలు చేసే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యంగా దర్శిలో తెలుగుదేశం జెండా ఎగురవేసే దిశగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, దొనకొండ మండలాల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మోడీ ఆంజనేయులు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్నా, ముండ్లమూరు మండల జనసేన అధ్యక్షులు తోట రామారావు, దర్శి జనసేన అధ్యక్షురాలుపుప్పాల భూలక్ష్మీ, ఒంగోలు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, టీడీపీ మహిళా నాయకురాలు శోభారాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల సహాయకులకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

దర్శి నియోజకవర్గంలోని గ్రామ డ్వాక్రా సంఘాల సహాయకులకు ఉచితంగా స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం దర్శి ఎంపీడీవో కార్యాలయం నందు దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, ఏపీఎం రజియా బేగం, దొనకొండ ఏపీఎం జి.వెంకటేశ్వర్లు, కురిచేడు ఎంపీఎం ఏ.సీయోను, ముండ్లమూరు ఏపీఎం హనుమంతరావు, తాళ్లూరు ఏపీఎం పి.దేవరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, దొనకొండ మండలాల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మోడీ ఆంజనేయులు,దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు, ఐదు మండలాల సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి

ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి

దర్శి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

దర్శిలోని లంకోజనపల్లి రోడ్డు నందు రజక వీధిలో నివాసం ఉంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త మాచవరపు సుబ్రహ్మణ్యం అమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహిళకి ఆర్థిక సహాయం అందజేసిన దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఆయన ఆదేశాలతో స్థానిక వైసీపీ నాయకులు చెరుకూరి జగన్, అంకాల శ్రీను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చెన్నకేశవులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షేమంగా ఉండాలంటూ దేవాలయంలో పూజలు

చీరాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురై అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయించుకున్న సందర్భంగా ఆయన క్షేమంగా ఉండాలని ఆయురారోగ్యాలతో రావాలని చీరాలలోని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామప్రసాద్, వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చీరాల వీర రాఘవ స్వామి గుడి పాలక మండలి చైర్మన్ మామిడాల శ్రీనివాసరావు, పట్టణ నాయకులు హనుమకొండ కిషోర్, పాలవలస శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, పాపిశెట్టి అంజిబాబు, కూడలి లక్ష్మణ్, ఎర్రిచర్ల అశోక్ కుమార్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీసభ్యురాలు లక్కాకుల లక్ష్మీ మార్కెట్ యార్డు బోర్డు మెంబర్ కారంపూడి పద్మిని, ఎం.వీరమ్మ, దిండు అరుణ జ్యోతి, ఎరిచర్ల కళ్యాణి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యమే భవిష్యత్తు బలం - ఎమ్మెల్యే మద్దులూరి

చీరాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

పిల్లల ఆరోగ్యమే భవిష్యత్తు బలమని, వారికి మంచి పౌష్టికాహారం అందించాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. చీరాల మున్సిపల్ ఆఫీసు దగ్గర మున్సిపల్ పార్కు వద్ద అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం పదార్థాలు అందజేసిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహారంపై అవగాహన పెంచడం, అనారోగ్యకర ఆహారపు అలవాట్ల వల్ల కలిగే ప్రమాదాలను వివరించడం అనిపేర్కొన్నారు. పిల్లల జననం నుండి రెండు సంవత్సరాల లోపు 1000 రోజుల కాలం అత్యంత కీలకమని, ఈ దశలోనే మెదడు అభివృద్ధిలో 80 శాతం పూర్తవుతుందని తెలిపారు. ఈ సమయంలో సరైన పోషకాహారం, సంరక్షణ చాలా అవసరమని స్పష్టం చేశారు. పౌష్టికామారం ఆరోగ్యానికి పునాది లాంటిది అని అన్నారు. జంక్ ఫుడ్ వినియోగం, మితిమీరిన ఉప్పు, నూనె వాడకం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబోతుల ఆధ్వర్యంలో బెంగుళూరులో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

పామూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ఇనిమెర్ల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బెంగుళూరు నగరంలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలుగువారు అధికంగా నివసించే బెంగుళూరు నగరంలోని ప్రాంతంలో ఉత్సాహంగా కేక్ కట్ చేసి అభిమానుల ఆనందోత్సాహాల నడుమ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేత

దర్శి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

పొదిలి వాస్తవ్యులు షేక్ సుభాని రహంతునిష పుత్రుడు ఆదిల్ పుట్టిన రోజు సందర్భంగా దర్శి శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు 100 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, ఫ్రూట్స్, కూరగాయాలు, స్టీల్ ప్లేట్లు, బెడ్లు, కూల్ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు షేక్ మజ్నుష, షేక్ శతాబ్బి, తదితరులు పాల్గొన్నారు.

సింగరకొండలో సిఎం పేరుతో పూజలు

అద్దంకి, ఎఫ్రియల్ 20, ప్రభాతవార్త

సింగరకొండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు 76 జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల గోత్రనామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో భక్తులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్ రావు, సభ్యులు నూతి ప్రసాదు, మద్దా సునీత ఆంజనేయులు, ఆకుల కోటేశ్వరమ్మ కోటేశ్వరరావు, అరబోలు నాగమ్మ రంగారావు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

మణికేశ్వరంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

- పేదలకు నిత్యావసరాల పంపిణీ

అద్దంకి , ఎఫ్రియల్ 20,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా మణికేశ్వరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతలు గ్రామంలోని 13మంది పేదలకు 15,900/ విలువగల సరుకులను నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బలరామిరెడ్డి, మాథ్యూస్, రూబేను శివ, చినబాబు, అబ్రహాం, పాంటింగ్, ముస్తఫా, సుధాకర్, స్థానిక టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలకు ఆహ్వానాలు

అద్దంకి , ఎఫ్రియల్ 20, ప్రభాతవార్త

అద్దంకి కాకానిపాలెంలో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయంలో ఈ నెల 26న స్వామి వారి ఆరాధన మహోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం ఇతర కార్యక్రమం జరుపుతుందని, ఆ కార్యక్రమానికి హాజరుకావాలని అద్దంకి రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ జాన్సన్, అద్దంకి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, అద్దంకి మున్సిపల్ కమిషనర్ రవీంద్రలను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ పొన్నపల్లి బ్రహ్మానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నుపల్లి శ్రీనివాసచారి, ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్నుపల్లి కోటిలింగాచారి, వైస్ చైర్మన్ జాగర్లమూడి శ్రీనివాసరావు, సభ్యులు మిద్దెబోయన ఆంజనేయరాజు, కందుకూరి గౌరి ఉన్నారు.

వి,ఓ,ఏ.లకు ఫైవ్ జి స్మార్ట్ ఫోన్‌లను పంపిణీ చేసిన ఎంపీపీ, ఎంపీడీవోలు

కొరిసపాడు , ఎఫ్రియల్ 20, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కొరిసపాడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో సోమవారం నా డు మండలంలోని వి,ఒ,ఏ.లకు ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, తహసిల్దార్ జీవి సుబ్బారెడ్డి, ఏపీఎం మాణిక్యరావు,మండల టిడిపి నాయకులు ఫైవ్ జీ స్మార్ట్ ఫోన్ లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని అధికారులు, మండల టిడిపి నాయకులు కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా,టెక్నాలజీ దిశగా పయనిస్తుందన్నారు. అందులో భాగంగానే గ్రామాలలో డ్వాక్రా సంఘాలకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికై చేపడుతున్న కార్యక్రమాల గురించి కూడా మాట్లాడారు .అనంతరం ఇంధన శాఖ మంత్రి విఓఏలకు డ్రెస్ కోడ్ కై స్పాన్సర్ చేసిన చీరలను, ప్రభుత్వం అందజేసిన 38 స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు చింబోతుల సత్యనారాయణ,మేదరమెట్ల శ్రీనివాసరావు, చెన్నుపాటి హరిబాబు,కోటా శ్రీనివాసరావు,రావిశ్రీధర్,జాగర్లమూడిజయకృష్ణ,మంద నాగేశ్వరరావులతో పాటు వెలుగు సిబ్బంది పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఎం ఆర్ కార్యాలయంలో సిఎం జన్మదిన వేడుకలు

కొరిసపాడు , ఎఫ్రియల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 76వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం నాడు మేదరమెట్ల లోని టిడిపి సీనియర్ నాయకుడు మన్నె రామారావు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మన్నెరామారావు మాట్లాడుతూ దార్శనికుడు అయినచంద్రబాబు గతంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును హైటెక్ సిటీ గా మార్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు అన్నారు. అలాగే ఇప్పుడు అమరావతిని కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతో శతవసంతాలు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కేకును కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. సీఎం జన్మదిన వేడుకలలో మన్నెరామారావుతో పాటు మన్నె ప్రసాదు,బోయపాటి వెంకటేష్,సాయిలతోపాటు పలువురు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

సిబిఎన్ జన్మదిన సందర్భంగా మేదరమెట్లలో రక్తదాన శిబిరం

కొరిసపాడు , ఎఫ్రియల్ 20,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ సందర్భంగా మేదరమెట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకుడు మేదరమెట్ల శ్రీనివాసరావు నివాస గృహం వద్ద సీఎం జన్మదిన సందర్భంగా ఒంగోలు రిమ్స్ వైద్య సిబ్బంది తో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదిక వద్ద జై తెలుగుదేశం పార్టీ, జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేస్తూ కేక్ ని కట్ చేశారు. జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు కర్నాటి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిసూ ప్రగతి సాధించి అభివృద్ధి సాధించిన దార్శనికుడు చంద్రబాబు అని కొనియాడారు. సీఎం జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 70 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదానశిబిరంలో నిమ్స్ వైద్యులు సందీప్ శ్రీనివాస్ సిబ్బంది సుధారాణి పావని మోహన్ కర్నాటి అర్జున్‌రావులతో పాటు టిడిపి నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు, రవ్వవరపు బ్రహ్మయ్య, చావా రాజేష్ ,రేగుల హనుమంతరావు, రేగుల సంజీవరావు, కర్నాటి పూర్ణచంద్రరావు సుబ్రమణ్యంతో పాటు వందలాదిగా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకిలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

అద్దంకి , ఎఫ్రియల్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలమేరకు అద్దంకి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమీపంలో నిర్వహించిన వేడుకలలో ముందుగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల కేక్‌ను కట్‌చేసి, పెద్ద ఎత్తున ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం చలివేంద్రంలో మజ్జిగను అందజేశారు.

అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడ భారీగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి సాంబశివరావుతో పాటు, స్థానిక టిడిపి ముఖ్యనేతలు, మాజీ ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీనేతలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.